Let's take moths. There is a gland at the tip of the female moth's abdomen from which it releases some acetate molecules. These are called pheromone or sex scent. This chemical emits some infrared radiations which spread through the air. The male moth, flying at some distance from the female, picks up these radiations and gets attracted to the female. Some moths get attracted to light under the impression that some female moth is there. Thus its search for the female moth leads it to the flame of light.

Candlelight emits sufficient amount of such radiations, thus attracting a lot of male insects. Insects are attracted to the street-lights for the same reason.

If a light source doesn't produce infrared radiations, insects will never be attracted to them.

# Janmabhoomi

T Srikumar
Lecturer in Physics

A multi-dimensional approach to integrated rural development, Janmabhoomi gets people involved in the process of planning and development. It is more a native concept than a foreign one. *Sramadan, gramasakthi,* and *gramaswaraj* were some of the ideals practised by Mahatma Gandhi during the Freedom Movement as well as in every aspect of his life. Self-help is the principle underlying all these ideals. Establishing weaving societies and ashrams and involving people in *salt satyagraha, sramadan,* etc. were some of their concrete manifestations. This idea of Gandhi has taken a Western form and come back to us through various non-governmental organisations. One of those forms is *Saemaul Undong,* a South Korean experiment. *Saemaul Undong* literally means a movement to make a new village or a new community or a movement for great betterment; it is also a movement for the daily practice of the *Saemaul* spirit. The three important time-tested pillars of *Saemual Undong* are diligence, self-help and co-operation. The Janmabhoomi programme, launched in Andhra Pradesh on the New Year's Day, is founded on these principles.

According to the Janmabhoomi concept, people begin to realise that poverty did not come about because of national conditions, but as a result of their negative mental attitude. One has to learn that no one can live better without voluntary effort accompanied by creativity and the initiative to make something. Without creativity, one cannot create history. Those who work diligently should save some money and not waste what they have earned. These savings lay the foundation for the national economy.

Janmabhoomi aims at sensitising people, particularly the youth, in realising their responsibilities for their own community. Since the Government welfare programmes are not reaching the target group properly, the Government has realised that to achieve all-round development, involvement at the grass roots level is needed though micro-

planning so that people design their own destiny. This is the first step ever taken by any government after 50 years of Independence. Putting aside the negative aspects of this. programme, we should welcome it with a big heart to serve our motherland for greater satisfaction and to place it well on the world-map. South Korea achieved it, thanks to *Saemaul Undong*.

The most important component of Janmabhoomi is micro-planning.

**MICRO-PLANNING**

At the Chief Minister's Conference of July 1996 the following objectives were adopted (to be attained by the year 2000 AD):

1. 100% coverage of provision of safe drinking water in rural and urban areas.
2. 100% coverage of primary health service facilities in rural and urban areas.
3. Universalisation of primary education.
4. Provision of public housing assistance to all shelterless poor families.
5. Extension of the mid-day meal programme in primary schools, to all rural blocks and urban slums and disadvantaged sections.
6. Provision of connectivity to all unconnected villages and habitations.
7. Streamlining the Public Distribution System with the focus upon the poor.

These seven basic minimum services, growth and growth-related infrastructure, employment and social security will form the focus of micro-level planning.

Various steps in micro-planning:

- Indentification of needs: community needs and household needs
- Goals and objectives
- Fixing priorities
- Considering alternatives
- Resource mobilisation
- Community participation

**And then Gandhi came. He was like a powerful current of fresh air that made us stretch ourselves and take deep breaths; like a beam of light that pierced the darkness and removed the scales from our eyes; like a whirlwind that upset many things, but most of all the working of people's minds. He did not descend from the top; he seemed to emerge from the millions of India, speaking their language ...**

**--Jawaharlal Nehru**

# National conference : post-harvest technology of fish and fisheries

G M Srirangam
Head
Dept of Fish & Fisheries

To better equip the teachers of Fisheries with the latest trends in the post-harvest technology of fisheries, a national-level conference, sponsored by the UGC and AIACHE, was organized at Andhra Loyola College from 13 to 15 December '96. 25 delegates from various institutes in Tamil Nadu, Orissa, Karnataka, West Bengal, Punjab and Andhra Pradesh participated in the Conference. The resource persons were senior scientists from Central Institute of Fishery Technology, Visakhapatnam Research Centre.

The Conference was inaugurated on 13 December at 10.30 a.m. Dr G Narayanappa, Officer - in - charge, CIFT, Vizag (RC), delivered the key-note address. He stressed the importance of the post-harvest technology of fish and fishery products and the requirements for betterment. The Conference was inaugurated by Dr K R Prasad, noted acqua industrialist, who, in his address, gave the present status of seafood industry. Fr V A Mathew, our Correspondent, gave his greetings. Fr C J John, our Principal, presided over the function.

On the same day, Dr S S Gupta gave his first lecture on fish and shell fish processing. He discussed the various processing activities like chilling, freezing and canning. It was followed by a discussion. After tea-break, Dr Imam Khasim spoke on the preservation of acqua products. He not only discussed the age-old practices of preservation but also gave a review of the recent trends followed in the preservation of fishery products.

On 14 December, Dr Imam Khasim started the seminar with a discussion on the various fishery by-products. He first described the importance of by-products from the fishery wastes. It was then followed by a description of various by-products like the by-products from fish, prawn wastes, surgical sutures and Ambergris. After this, Sri S S Gupta took up one of the most vital subjects– sanitation and quality control – which covered the various precautionary measures to be taken for producing an export-oriented product with 100% quality acceptance. After lunch break, Mrs G Sujani gave a lecture on the

utilization of seaweeds; she dealt with the various uses of seaweeds like their edible, pharmaceutical and industrial uses. Most of the afternoon session was spent on practicals conducted by Mr Srirangam and Mr V Anil. The participants were given hands-on training on how to evaluate the quality of fishery products. The different methods included sensory methods, analytical methods and microbiological methods. The practicals conducted were very much appreciated by the participants as they included methodologies which can be followed easily in all laboratories without much infrastructural utility and which could provide a very good evaluation of quality.

On 15 December, all the participants were taken on a field visit to a Processing Plant at Pamarru. All of them could get a chance to see the Individual Quick Frozen Shrimp 'on process'. The Plant Manager, Mr Joseph Kurian, discussed the total quality management followed in their Plant which is a 100% EOU. That evening there was a plenary session where the following recommendations were made after a thorough discussion :

1. There should be a national level symposium on the same topic with individual paper presentations.

2. The syllabus of the B.Sc., Fisheries Course (Practicals) should specifically include all the practicals of quality evaluation so as to expose the students to that area and equip them better for their employment in future.

3. A training programme can be conducted for the students of Fisheries which could be of immense help to them for employment. Reacting to this, the senior scientists from CIFT readily agreed to conduct training programmes for students. But the charges for training will be rather burdensome to the students. So the Coordinators of B.Sc. Vocational Science "Industrial Fish & Fisheries" decided to make a representation through the same forum to the UGC for using the recurring grants given to colleges for meeting the expenses on the training programme.

5. A list of processing industries in our country should be prepared so as to enable the students to approach them for employment. (Mr G M Srirangam, Co-ordinator, Industrial Fish & Fisheries, Andhra Loyola College, agreed to prepare the list and circulate it among all the colleges participating in the Conference to enable them to conduct campus interviews.

All the participants expressed their gratitude to ALC for hosting the Conference, thereby providing an opportunity to them to interact with scientists and industries and brush up their knowledge in the field.

# Jesuit education and alumni: their roles in promoting human values in the 21st century

Dr Buddhi Kota Subbarao

The Order of Jesuits is one of the extraordinary and admirable institutions of the world. With its birth in the sixteenth century, it has two great achievements to its credit. Firstly, it saved the Roman Catholic Church from being eclipsed and transformed it into the modern Catholic Church. Secondly, it became a role-model for the spread of education throughout the globe.

Having such a background and with a chequered history of 460 years, the Order of Jesuits will shortly step into the twenty-first century. What further things can be expected from it and what role can it play in promoting human values in the 21st century?

The answer to the above question, undoubtedly, will have many parts touching more than one aspect, religious, educational, social and political. A clue to one part of the answer comes from the recent developments at the Vatican in 1992 and 1996.

Firstly, in 1992, Rev Pope John Paul II declared and admitted that the Church had been mistaken in its condemnation of Galileo, the celebrated astronomer, on the charges of heresy. To recall briefly, in 1673, the Inquisition had forced Galileo to recant his beliefs under threat of torture. Galileo's argument that the earth was not the centre of the universe ran contrary to the Church doctrine.

Secondly, in 1996 Rev Pope John Paul II formally acknowledged the validity of the Darwinian Theory of Evolution, 137 years after the publication of Darwin's "On the Origin of Species by Means of Natural Selection". It marks the end of a prolonged and acrimonious debate between Christian orthodoxy and the proponents of scientific inquiry. Darwin's theory that humankind evolved from the apes is amply proved by the fossil record and by molecular biology. That theory is incompatible with the Book of

*Excerpts from the lecture delivered at the Southern Jesuit Alumni Congress held at ALC from 27 to 29 December '96. (Dr BK Subbarao was a student of ALC from 1957 to 1959. After a distinguished career in the Indian Navy for 25 years, he retired as Captain in 1987. He now spends his time offering technical consultancy and arguing public interest cases in High Courts and the Supreme Court.)*

Genesis which holds that God created man in His own image. Rev Pope's statement brings to fruition a movement that was initiated within the Roman Catholic Church in 1950 when Rev Pope Pius XII's encyclical, "Human Generis" (On the Origin of Humankind), indicated that Darwin's hypothesis deserved serious consideration. Rev Pope John Paul II's gesture finds significance in the larger context of the free enterprise of knowledge. He affirmed that institutions and individuals can only grow and renew themselves through constant self-criticism. His statement has once again demonstrated that humankind's ideas about itself are themselves subject to evolution. They change as the base of knowledge expands, as the discovery procedures are refined and self-awareness is honed.

Having welcomed Galileo and Darwin, the Church is in a way attempting to bring religion and science together. This welcome development points towards the possibilities in the twenty – first century. The Jesuits are best equipped to explore those possibilites. The Jesuit education system over the past four – and a half centuries and more can claim to have shaped many persons of outstanding achievements in various fields. Jesuits have even trained men of subtle and complicated intellect such as Descartes, Voltaire, Diderot and Tyrrel 'who have always been revolted by the insipid simplicity that is native to every true Jesuit'. Having created and sustained role models for the spread of education throughout the globe over the past five centuries, the Jesuits in the 21st century can create role models for basic and applied research in all fields. The contents, concepts and constructions in science and technology should be made easy so as to bring them into the intuitive domain of as many common peoples of the world. Then even a common man or woman with his or her thinking mind could easily become a potential research worker to improve and innovate on the methods to live in harmony with the natural as well as social environment. The role models of institutions of research will be those institutions which are easily accessible to all talented people irrespective of their social and financial status. The fruits of research will help in promoting human values.

The research pursuit compels cultivation of the spirit of inquiry which can bridge the gap between science and religion. The challenges in the pursuit of genuine research do create an atmosphere of humility and excitement which can smoothen the roughness generated from the divisions based on race, religion and developed and the less developed nations in the world of today. Human values are truly enriched by mitigating such roughness. Jesuits have a lot to contribute to the development of human values in the 21st century.

The alumni of Jesuit institutions of education throughout the world have to their credit many accomplishments and have attained note worthy positions in various walks of life. Many of the alumni are in a position to contribute substantially to the task of promoting human values. Their help and advice to the Jesuits to create research institutions for basic and applied research in the fields of science, technology, arts, humanities, sports, culture and religion will certainly be in the service of humanity.

ANDHRA LOYOLA COLLEGE LIBRARY, VIJAYAWADA

# ALC cultural week

N Ranga Babu
Lecturer in English

ALC Cultural Week was celebrated for three days under the dynamic leadership and visionary guidance of Rev Fr C J John, SJ, Principal. It was not a week-long celebration this year, owing to Janmabhoomi; nor could the events be held on successive days. The staff, the students and the participants from various colleges evinced a keen interest in the programmes. The 1 Computers, Vijayawada, sponsored cash prizes for the winner teams and runner-up teams besides best speakers and second best speakers in Telugu and English Debates.

An Inter-collegiate Quiz Competition was held on 29 November. This time there was a tremendous response from the participating colleges. Sixteen teams from different colleges affiliated to Nagarjuna University turned out to participate in the Quiz Contest. A screening test was conducted to reduce the number of teams to 10, which included the ALC team also, for the final contest. PB Siddhartha College of Arts and Science, Vijayawada, won the winners rolling trophy, and JKC College, Guntur, the runners-up trophy. Mr Sanjay Lulla, a veteran quizzer himself, did exceedingly well as Quiz Master. With the cheers and active participation from the audience and the teams, the programme turned out to be an interesting event.

On 2 December a stimulating debating contest was held in English. The topic for the debate was *Corruption in Public Life is Not Due to Politicians or Bureaucrats.* Twelve teams from different colleges took part in the event. Scintillating arguments were advanced for and against the proposition. Rev Br Joseph (Principal, NSM Public School), Mr Abraham and Mr Yogesh Bhatt were the judges. At the end of the contest, PB Siddhartha College of Arts and Science carried away the winner's trophy and the runners-up trophy went to St Theresa's College, Eluru. As for individual speakers, Vikram, Siddhartha College, Vijayawada, was adjudged the best speaker and the second best speaker was Rashmiraj of St Theresa's College, Eluru.

On 3 December an inter-collegiate debating contest in Telugu was conducted. The topic given was *Beauty Contests are Not Justifiable.* Mr Raghavachari of *Visalandra,* Mr D Seshagiri Rao of Andhra Jyothi and Ms. Y Sailaja, Director of 1 Computers, were the judges. Ten teams from different colleges took part in the contest. At the end of the lively debate, Sri Durgamalleswari Siddhartha Mahila Kalasala, Vijayawada, won the winner's trophy and SRR & CVR Government College carried away the runners-up trophy. KLD Sirisha was adjudged the best speaker and the second best speaker was K Satyanarayana.

Fr Vice-Principal (Degree), the staff and the students helped in the smooth conduct of the Cultural Week.

# Leander Paes : India's lone winner at Atlanta

P Kishore Chandra
AGH 17

The Centennial Olympics at Atlanta from July 19 to August 4, 1996 presented to the world a fascinating pageant of youth from different parts of the world who offered their best in terms of achievements of endurance, ability and excellence – achievements born out of meticulous planning and painstaking efforts, dogged will, dedication and preseverence of sports persons.

Atlanta offered its package of surprises for one and all, the countries and players alike, not excluding India. Like a sharp drizzle on an arid land ravaged by a long drought came the auspicious Saturday the August 3, 1996, when India's Leander Paes won a bronze in tennis in the individual event after a chronic medal drought spanning an agonizing 44 years. For a country like India that never confidently straddled the international tennis courts, young Paes has come as a whiff of fresh air and hope. The winner of the junior men's single title at Wimbledon 1990, Leander has made a kind of history in India's dismal Olympic record by becoming the only second Indian ever to win an individual event.

Leander's win against Brazilian Fernando Melizeni, 3-6, 6-2, 6-4, which got him the bronze has now put him in line for the world's big titles. Though bronze for some countries may be nothing to write home about, in India's perspective this is the only second bronze which a player has got in his or her individual capacity ever since Keshav Jadhav won a bronze in bantam weight freestyle wrestling in the 1952 Helsinki Olympics.

In fact, even in the game he lost to Andre Agassi, Leander showed that he was no pushover. In the semi-final, though Paes, at world ranking No. 127, knew that he was up against world No.7, Agassi, he did not lose his nerve. Instead, he played a gritty game and showed the ability to fight back and counter-Agassi the aggressive Agassi.

After the Olympic, Pae's position in the world rankings is likely to move up. Before the Olympics he had said, "I have moved up 623 places. I am not saying that is fantastic, but I am improving slowly. As long as my game progresses, the results will take care of themselves." But what is more important is the fact that he has gained a new confidence and is ready to take on the best in the world.



III B.Sc. (DZ and DZF)



III B.Sc. (DB)



III BSc. (DC)





Senior Intermediate (RM)





Senior Intermediate (RB)



Senior Intermediate (RCP)



Senior Intermediate (RH)





Senior Intermediate (RMC)



"ఏదేశమేగినా ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైన
పొగడరా నీతల్లి భూమి భారతిని
నిలుపరా నీజాతి నిండు గౌరవము
అవమానమేలరా! అనుమానమేల
భారతీయుడనంచు భక్తితోపాడ."

# తెలుగు
# సారస్వత
# భవన
# సోపానాలు

"దేశమును ప్రేమించుమన్నా!
మంచి యన్నది పెంచుమన్నా!
సొంత లాభము కొంత మానుకో
పొరుగువాడికి తోడుపడవోయ్
వ్యర్థ కలహము పెంచబోకోయ్
కత్తి వైరం కాల్చవోయ్."

# "ప్రస్తావన"

"నహిజ్ఞానేన సదృశం పవిత్రమిహవిద్యతే"

"శ్రద్ధావాన్లభతే జ్ఞానం తత్పరస్సంయతేన్ద్రియః" అని ఆర్యోక్తులు.

ఈ లోకంలో జ్ఞానకంటే పవిత్రమైనది. పావనమైనది మరొక వస్తువులేదు. గురువులపట్ల, దైవంపట్ల, శాస్త్రాలపట్ల శ్రద్ధాభక్తులున్నవారే జ్ఞానసరిహద్దులను దాటగలరు.

విద్యార్థుల హృదయ సాగరం నుండి వీచిన విజ్ఞాన వీచికామాలికలే కళాశాల వార్షిక సంచికలకు వన్నె తెచ్చే వస్తువులు. విద్యార్థుల భిన్న విభిన్న వ్యక్తిత్వ తత్వాల మనోభావ ప్రదర్శనలే విద్యాలయాల పరువు ప్రతిష్ఠల ఆసన సోపానాలు. వీరి బహిర్గత ఆవేశ ఆశయ ఆదర్శాలే భావి జీవిత సూచక నిదర్శనాలు. వీరు వ్యక్తీకరించిన బహుముఖ ప్రజ్ఞ ప్రశంసలే ప్రగతి భారతికి భావిపూజిత నీరాజనాలు.

త్రికరణ శుద్ధి శ్రద్ధతో కూర్చి పేర్చిన వివిధ విజ్ఞాన విపంచికారవలులే మా ఆంధ్ర లొయోలా కళాశాల 1997 వార్షిక సంచిక. (MAGAZINE) ఈ సంచికలో విద్యార్థినీ విద్యార్థుల మనోభావ ప్రదర్శనా వైఖరి అభినందించదగినదిగా ఉంటుందని భావన. అందిన సమాచారాన్ని అనుశీలించి అర్థవంతమైన ప్రక్రియలను మాత్రమే పరిచయం చేయడం జరిగింది. వివిధ స్థాయి. విద్యార్థుల నిష్పత్తి. దృష్ట్యా విషయం ఎంపిక చేయబడింది.

పరిపూర్ణత ప్రపంచంలో ఏ పదార్థానికి ఉండదన్న, వెలితి, కొరతలు ఎక్కడైనా సహజంగా ఉంటాయన్నది సామాన్యం. ప్రశంసల వర్షం కురిపించపోయినా పర్వాలేదుగానీ, సానుభూతితో మా విద్యార్థుల సాహసాన్ని అర్థం చేసుకుంటే అదే పదివేలు. సంచికలోని భావసంబంధ దోషాలు పరిణతి చెందుతున్న విద్యార్థుల భావ వికాసానికి నిదర్శనంగా నిలుస్తాయేకానీ వేలెత్తి చూపడానికి తగినవిగా ఉండవు. భాషా సంబంధ ముద్రారాక్షసాలు కళ్ళల్లో వత్తులు పెట్టుకొని చూడగా తప్పించుకున్నవే గానీ కావలసి వదిలినవి కావని మనవి.

ఇతోధికంగా పరిశ్రమించి తెలుగు విభాగపు అంశాలన్నీ తీర్చిదిద్దబడినవి. తెలుగు సంబంధ విషయ పరిశీలనలో చేతను, చేయూతనిచ్చిన సహృదయులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. విషయం కూర్పులో సూచనలిచ్చిన సంచికా ప్రధాన సంపాదకులు, ఆంగ్ల శాఖ అధ్యాపకులు పి. రామానుజంగారికి అభినందనలు. రసహృదయంతో ఆలోచిస్తే ప్రబంధంగాను, నీరస హృదయంతో విలోకిస్తే నీరసన కావ్యంగాను, పట్టు ఉందన్న వాడికి గట్టిపుస్తకంగాను, జ్ఞానికి వైజ్ఞానిక పద్ధతిలోనూ, సాధకుడికి శోధనా రుచులను ఈ కళాశాల వార్షిక దర్శనం ఇవ్వగలదని ఆశిస్తూ, ఆశ్రయిస్తూ.....

మీ

డా॥ వీరంరెడ్డి గోపాలరెడ్డి

# "ప్రస్తావన"

"నహి జ్ఞానేన సదృశం పవిత్రమిహవిద్యతే"

"శ్రద్ధావాన్లభతే జ్ఞానం తత్పరస్సంయతేన్ద్రియః" అని ఆర్యోక్తులు.

ఈ లోకంలో జ్ఞానకంటే పవిత్రమైనది. పావనమైనది మరొక వస్తువులేదు. గురువులపట్ల, దైవంపట్ల, శాస్త్రాలపట్ల శ్రద్ధాభక్తులున్నవారే జ్ఞానసరిహద్దులను దాటగలరు.

విద్యార్థుల హృదయ సాగరం నుండి వీచిన విజ్ఞాన వీచికామాలికలే కళాశాల వార్షిక సంచికలకు వన్నె తెచ్చే వస్తువులు. విద్యార్థుల భిన్న విభిన్న వ్యక్తిత్వ తత్త్వాల మనోభావ ప్రదర్శనలే విద్యాలయాల పరువు ప్రతిష్ఠల ఆసన సోపానాలు. వీరి బహిర్గత ఆవేశ ఆశయ ఆదర్శాలే భావి జీవిత సూచక నిదర్శనాలు. వీరు వ్యక్తీకరించిన బహుముఖ ప్రజ్ఞా ప్రశంసలే ప్రగతి భారతికి భావిపూజిత నీరాజనాలు.

త్రికరణ శుద్ధి శ్రద్ధతో వార్చికూర్చి పేర్చిన వివిధ విజ్ఞాన విపంచికారవములే మా ఆంధ్ర లొయోలా కళాశాల 1997 వార్షిక సంచిక. (MAGAZINE) ఈ సంచికలో విద్యార్థినీ విద్యార్థుల మనోభావ ప్రదర్శనా వైఖరి అభినందించదగినదిగా ఉంటుందని భావన. అందిన సమాచారాన్ని అనుశీలించి అర్థవంతమైన ప్రక్రియలను మాత్రమే పరిచయం చేయడం జరిగింది. వివిధ స్థాయి. విద్యార్థుల నిష్పత్తి దృష్ట్యా విషయం ఎంపిక చేయబడింది.

పరిపూర్ణత ప్రపంచంలో ఏ పదార్థానికి ఉండదనీ, వెలితి, కొరతలు ఎక్కడైనా సహజంగా ఉంటాయన్నది సామాన్యం. ప్రశంసల వర్షం కురిపించపోయినా పర్వాలేదుగానీ, సానుభూతితో మా విద్యార్థుల సాహసాన్ని అర్థం చేసుకుంటే అదే పదివేలు. సంచికలోని భావసంబంధ దోషాలు పరిణతి చెందుతున్న విద్యార్థుల భావ విప్లవానికి నిదర్శనంగా నిలుస్తాయేకానీ వ్రేలెత్తి చూపడానికి తగినవిగా ఉండవు. భాషా సంబంధ ముద్రారాక్షసాలు కళ్ళల్లో వత్తులు పెట్టుకొని చూడగా తప్పించుకున్నవే గానీ కావాలని వదిలినవి కావని మనవి.

ఇతోధికంగా పరిశ్రమించి తెలుగు విభాగపు అంశాలన్నీ తీర్చిదిద్దబడినవి. తెలుగు సంబంధ విషయ పరిశీలనలో చేతను, చేయూతనిచ్చిన సహృదయులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. విషయం కూర్పులో సూచనలిచ్చిన సంచికా ప్రధాన సంపాదకులు, ఆంగ్ల శాఖ అధ్యాపకులు పి. రామానుజంగారికి అభినందనలు. రసహృదయంతో ఆలోచిస్తే ప్రబంధంగాను, నీరస హృదయంతో విలోకిస్తే నిరసన కావ్యంగాను, పట్టు ఉందన్న వాడికి గట్టిపుస్తకంగాను, జ్ఞానికి వైజ్ఞానిక పద్ధతిలోనూ, సాధకుడికి శోధనా రుచులను ఈ కళాశాల వార్షిక దర్శనం ఇవ్వగలదని ఆశిస్తూ, ఆశ్రయిస్తూ.....

మీ

డా॥ వీరంరెడ్డి గోపాలరెడ్డి

# విషయసూచిక


| | | పుట |
|---|---|---|
| ఏమని వ్రాయను | -- జి. జోసఫ్, R MY-17 | 73 |
| లొయోల | -- యం. బాలరాజ్, TMY - 54 | 73 |
| చెలిమి | -- డి. కుమార్, RMY-17 | 73 |
| ఆశ - అంతం | -- ఆర్ ఇగ్నేషియస్ కిరణ్, T.B. | 74 |
| అమ్మా | -- టి. కరుణాకర్, AEH-3 | 74 |
| మూడుకాగితాల కథ | -- టి. అరవింద్, NO-77 | 75 |
| ఓ సవాల్ | -- బి. విజయశ్రీ MA (F)-14 | 75 |
| విద్యాలయాలు | -- బి. విజయశ్రీ MA (F)-14 | 75 |
| జీవితం | -- సి.హెచ్. గిరిధర్ D.B.-60 | 76 |
| స్నేహం | -- వై. సుధీర్ కుమార్ NZL - 45 | 76 |
| శరీరం - ఆత్మ | -- కె. రమణయ్య RH-77 | 76 |
| ఏమంటున్నాయి | -- సి.హెచ్. యల్. సర్వేస్వర్ M.Sc., (P)1 | 76 |
| ఓ భావి భారత పౌరుడా! | -- టి. కిరణ్ MCA (P) 29 | 77 |
| నీ నవ్వు | -- బి.వి. రమణారెడ్డి DC-28 | 77 |
| కవిత | -- యం. భాగ్యరాజ్ TH-59 | 77 |
| మరో స్వాతంత్రపోరాటం ఎప్పుడు? | -- జె. శ్రీరామ్ MCA (P) 24 | 78 |
| లవ్‌లెటర్ | -- యల్. బాబురావు, RMC-88 | 78 |
| ఏది సంస్కృతి | -- వి. సతీష్‌రెడ్డి, MCA (P) 25 | 79 |
| స్నేహం | -- వై. తిరుపతి రావు, RMC-77 | 79 |
| ఏమిటది | -- ఎ. శ్రీనివాసరెడ్డి, MCA (P) 33 | 80 |
| ఆరాటం -పోరాటం - | -- పి. సునీల్‌దత్, DGF-55 | 80 |
| ప్రకృతి-వికృతి | -- యం. నాగరాజు, RMY-46 | 80 |
| పూతరేకుల వ్యధ | -- యం. సుబ్బారావు, DML-48 | 81 |
| ఎవరైనాసరే-ఏమనుకున్నాసరే | -- యం. శ్రీనివాసరాజు, RH-95 | 81 |

| | | |
|---|---|---|
| అగిపోకు | -- టి. వెంకటేశ్వరావు, NML-11 | 81 |
| లొయోలావనం | -- జి.వి. నరసిహరావు, NZF-61 | 82 |
| మా(య)లోకం | -- యస్. జయరాజ్, TH-81 | 82 |
| ఎందుకో? | -- ఇ. జోసఫ్ RH-60 | 82 |
| అశ్రుతర్పణం | -- పి. పవన్ కుమార్, AGH-20 | 83 |
| కోరిక | -- అరుణ, NZ-3 | 83 |
| పరిక్ష క్రికెట్ | -- పి.ఆర్. పవన్‌కుమార్, TMC-50 | 84 |
| లొయోల ఆలయం | -- యస్.అరుణ, DB-19 | 85 |
| మాథామాటిక్స్ | -- జి. శ్రీనివాసరెడ్డి, DML-17 | 85 |
| ఆమే ఆధారం | -- కె. నాగభూషణం, RH-34 | 86 |
| వికారపు పోటి | -- కె. రాజేష్, TB-29 | 86 |
| నరమేధం | -- యస్. జయరాజ్, TH-81 | 87 |
| ఇదేనా న్యాయం? | -- కె. పాపయ్య, DZ-5 | 87 |
| మనిషీ ఓ మనిషీ | -- వై. భరత్, TA-109 | 87 |
| మానవుడే మహనీయుడు | -- డి. ప్రేమ భూషణ రావు, NZ-11 | 88 |
| ఆకలి | -- ఇ. జోసప్, RH-60 | 88 |
| దివ్వెల పండుగ | -- డా॥యన్. అప్పన్న. రీడర్, వృక్షశాస్త్ర విభాగం. | 89 |
| విద్యార్థి | -- జె. రాజేష్, DB-13 | 90 |
| డక్అవుట్ - గెట్ అవుట్ | -- జి.వి.యన్. సుధాకర్, NB-33 | 91 |
| మధుర స్మృతులు | -- యన్. లింగరాజు, DB-29 | 92 |
| నీ కోసం | -- సి.హెచ్.వి.సురేష్, DC-23 | 93 |
| శ్రవణానందం | -- డి. భాస్కర్, RH-50 | 94 |
| జోక్స్ | -- డి. భాస్కర్, RH-50 | 94 |
| యువవాణి | -- వి.భాస్కర్, DET-15 | 95 |
| భరతమాత | -- కె. జోషి. జయంత్, DZF-60 | 95 |

| | | |
|---|---|---|
| పరీక్షలు | -- బి. మాధవి, DZF-60 | 95 |
| హ్యూమన్ కల్చర్ Vs ఆక్వాకల్చర్ | -- వి. అనిల్, అధ్యాపకులు, మత్స్యశాఖ | 96 |
| అమృతవాక్కులు | -- ఐ.యస్.ఆర్.కృష్ణ, DB-52 | 97 |
| ఆణిముత్యాలు | -- బి.జోసెఫ్ కుమార్, NEP-46 | 98 |
| ఆ(ట)డబ్రతుకు | -- ఎస్. జయరాజ్, TH-81 | 98 |
| దృక్పథం | -- కె. రాజేష్ కుమార్, TB-29 | 98 |
| కారాలతో తమాషా | -- బి. మాధవి DZF-60 | 99 |
| సినీప్రేమ | -- యన్. ప్రభుదాస్, NEH-30 | 99 |
| అందాలపోటీలు | -- వై. సుధీర్ కుమార్, NZF-45 | 100 |
| భావప్రపంచం | -- బి. దుర్గాప్రసాద్, DCP-43 | 101 |
| ఎటువెళ్ళిపోతున్నాం మనం? | -- పి.మౌలాలిఖాన్, M.A., (F) 12 | 103 |
| తల్లిప్రేమ | -- యస్. జయరాజ్, TH-81 | 104 |
| ధ్యానము | -- సి.హెచ్.లక్ష్మీస్మిత, NB-39 | 105 |
| ప్రాణస్నేహితుడు | -- యస్.యస్. జయరాజ్, NZ-7 | 105 |
| నిరీక్షణ | -- ఆంటోని జార్జి, NEP-37 | 106 |
| ఆంధ్ర సాహితీ భారతికి దుష్టగ్రహణం | -- యం.రవిశంకర్, DET-14 | 107 |
| 33% రిజర్వేషన్ స్త్రీలకు అవసరమా? | -- ఎ. కామేశ్వరి, MA (Social work) (F)6 | 109 |
| జీవితం | -- వై. శివప్రసాద్ బాబు, TM-80 | 110 |
| నైతిక విలువలు-ధర్మాలు | -- వై. సౌజన్య, MSW | 111 |
| హోదా | -- యస్. నారాయణ్ అయ్యర్, RA-83 | 112 |
| వార్తల్లో లాయొలైట్ | -- యస్.మాధవ్. ముఖర్జి, DEC-41 | 113 |
| స్నేహం | -- జి.మనోజ్‌కుమార్, NZF-38 | 114 |
| ఋక్కులు | -- వై.యన్.వి.యస్. కిరణ్, NB-54 | 114 |
| వక్త-వ్యక్తీకరణ కళ | -- డా॥ వీరంరెడ్డి. గోపాలరెడ్డి, ఆంధ్రశాఖ | 115 |
| పెద్దిభొట్ల సుబ్బరామయ్య కథలు | -- డా॥ గుమ్మా. సాంబశివరావు, ఆంధ్రశాఖ | 119 |
| తుపాన్ సహాయ కార్యక్రమాల్లో N.S.S. | -- డా॥ చల్లా శ్రీరామచంద్రమూర్తి, ఆంధ్రశాఖ | 121 |

# ఏమని వ్రాయను

జి. జోసఫ్‌రెడ్డి ఆర్.ఎ - 24




## లొయోల

యం.బాలరాజ్, టి.యం.వై - 54

వింత కథ విననికథ లొయోల కథ.
బెజవాడనగర నడిబొడ్డున సుందరవనం.
చదువుల తల్లి జ్ఞానపాలవెల్లి.
బుద్ధిమంతులను పండితులను
దేశానికి ఇచ్చే దైవసేవకుల మందిరం.
పేదపెద్ద, కులమత భేదం తెలియనివ్వని
భారత భాగ్య విధాతల పాలిటపెన్నిధి.
లొయోల కళాశాల సన్నిధి.

## చెలిమి

డి. కుమార్, ఆర్.యం.వై - 17.

నేస్తమా!
నీప్రవర్తన నన్ను స్నేహితుణ్ణి చేసింది.
అజ్ఞానిని విజ్ఞానినిగా చేసింది.
కల్లోలితమనస్సుకు శాంతినిచ్చింది.
కులమత భేదాలకుళ్ళు నుండి కాపాడింది.
లోకంపోకడ లోతులను తెలిపింది.
వికసించిన మల్లెల సుగంధాలను పంచింది.
మనం విడిపోయినా మనసు విడిపోదునేస్తం.
అదినిత్యం, నూతనం, శాశ్వతం, సుమధురం సుందరం.


లేనినాడు ఉన్నట్టు గడపొద్దు ఉన్ననాడు లేనట్టు బ్రతకొద్దు

# ఆశ - అంతం

ఇగ్నేషియస్ కిరణ్, టి.బి.

"కోకిలలా పాడాలని అనుకున్నాను. కాని,
నా గొంతులో కోయిల ఆత్మాహుతి చేసుకుంది".

"నా హృదయ వీణలో మధురిమలు పలికిద్దామని
ఆరాటపడ్డాను, కాని
దాని తంత్రులు ఏనాడో మూగవోయాయి".

"నా నయనాలను ప్రకాశింపచేయాలని అనుకున్నాను
అందుకేనేమో; అవి కాంతి విహీనమయ్యాయి".

"మయూరిలా నర్తించాలని ఉబలాట పడ్డాను
విధి విపరీతమై బాధల శిలువలు భుజాన పడ్డాయి".

"నీ అధరాల మీద ధరహాస సుమాలు కురిపించాలనుకున్నాను
కాని అవి మౌనం వహించాయి".

"నా బ్రతుకు పుస్తకంలో ప్రేమ బంధాన్ని, అనురాగ స్నేహాన్ని
రచించాలని అనుకున్నాను, కాని
దాని పేజీలన్నీ గాయాల గేయాలతో నిండిపోయాయి".

"మానవునిది ఒడిదుడుకుల బ్రతుకని తెలుసుకోలేక
ఎప్పుడూ సుఖంగా ఉండాలని అనుకున్నాను.
అందుకేనేమో, నా జీవితంలో కారు చీకట్లు కమ్ముకున్నాయి".

"మేఘంలా తేలిపోవాలని ఆశించానుగాని .......
ఈ విధంగా మంచులా కరిగిపోతానని ఊహించలేదు"......

టి. కరుణాకర్, ఎ.ఐ.హెచ్ :3



# అమ్మా!

నా జీవితపు పునాదివై
నాఎదుగుదలకు చేయూతవై
నా ఉన్నతికి నిచ్చనవై
నా అభ్యున్నతిని ఆకాంక్షించే లొయోల
విద్య అనే క్షుద్బాధను తీర్చునిన్ను
అమ్మా! అని పిలవాలని ఉంది.

# మూడు కాగితల కథ

తెనాలి. అరవింద్, II. Bcom

మూడు వందల రోజుల చదువుని,
ముప్పై రోజుల ప్రిపరేషన్‌తో,
మూడ్ మార్చుకోకుండా,
మూడు గంటల సేపు రాస్తే,
మూడు రోజుల తర్వాత,
మూల ప్రాంతాలకు పంపి,
మూడు నిమిషాల్లో ఆ పేపరు దిద్ది,
మూడుసార్లు వెరిఫై చేసి,
మూడు ఘడియాల్లో కంప్యూటర్‌లో ఫీడ్ చేసి,
మూప్పై రోజుల తర్వాత,
మూడు సెకండ్లలో న్యూస్ పేపర్‌కి అందించి,
మూడు వారాల తర్వాత మాకందించి , మా
మూడు సంవత్సరాల కోర్సుకి, అగ్రీ చేస్తూ
మూడు కాగితాలు మాకందిస్తారు ...........



## ఓ సవాల్ !

న్యాయానికి పోయాయి కళ్లు

సత్యానికి పడ్డాయి సంకెళ్ళు

నీతి గుండె నిండా తుపాకీ గుళ్లు

రక్తంతో తడిసింది ధర్మదేవత ఒళ్లు

అడుగు ముందుకు వేస్తే అన్నీ ముళ్లు

ఆశయాలు నిలబెట్టటానికి అందుకో ఓ సవాల్!

బి.విజయశ్రీ, MA Litt - 14

## విద్యాలయాలు

విద్యాలయాలు పవిత్ర దేవాలయాలు

అవి వెలయించు కోటి విజ్ఞాన దీపాలు

అవి జగతికి నందన వనాలు

అందు వికసించు శతకోటి సుగంధ కుసుమాలు.

బి. విజయశ్రీ, M.A (Litt) final.

# జీవితం

సి.హెచ్.గిరిధర్, డి. బి - 60

ఓ జీవితమా!
బుడగలాంటి జీవితంలో ఎన్ని విషాద సంతోషాలో
ఆందోళన భయ సందేహాలతో నడుస్తావు.
అకస్మాత్తుగా ఆరిపోతావు.
సంతోషపు అంచులలో విహరిస్తావు.
త్రుళ్లి పడుతూ విషాదంలోకి జారిపోతావు.
ప్రేమ పరిచయంతో పరవశిస్తావు.
ఓడితే పిచ్చిదానివైపోతావు.
నీ బాల్యం బొమ్మలాటలు.
నీ యవ్వనం కోరికలీరికలు.
నీ కౌమార్యం బాధ్యతల కుంపట్లు.
నీ వృద్ధాప్యం బాధల వల్లరులు.
గడువుతీరితే ఎవరో పిలుస్తారు నిన్ను.
మమ్ము అనాథలను చేసి వెళతావు నువ్వు.

# స్నేహం

నేస్తం! ఓ నేస్తం
ఎల్లలు లేనట్టి సముద్రం స్నేహం
అలుపెరుగని సముద్ర ఘోషస్నేహం
క్షణభంగుర జీవితానికి అర్థం స్నేహం
అశ్రునయన హృదయాల సేద తీర్చేది స్నేహం
జాతిమత కులాతీతం పవిత్ర స్నేహం
నిస్తేజ జీవిత ఉత్తేజం స్నేహం
నేస్తం!
విరిగిన మనసును అతికావు
అకస్మాత్తుగా కనుమరుగయ్యావు
పుడమి మీద పాదముద్రలు పడినచోట
గుండె నెత్తురు నీకు తర్పణ చేస్తాను

వై. సుధీర్ కుమార్. యన్.జెడ్.యల్-45

# శరీరం – ఆత్మ

మనసా! నీకూ నాకు చాలా దూరం
నాలో అంతర్భాగం నువ్వు
అయినా నా మాట వినడంలేదు.
కనుక నీకు నాకు కుదరదు.
నువ్వేమో ప్రేమ .... ప్రేమ ..... అంటూ లోకమంతా గాలిస్తావు
నన్నేమో జీవశ్చవంలా ఉండమంటావు.
ఓ మనసా! నీకు నాకు ఓ అగ్రిమెంట్
నువ్వు నాలోనైనా ఉండు లేదా
నన్ను నీలోనైనా ఉండనివ్వు.
ఎవరు ఎవరిలో ఉండాలో
నీకే ఛాన్సు ఇస్తున్నా ..... నిర్ణయించుకో -

కె. రమణయ్య, ఆర్.హెచ్ - 77

# ఏమంటున్నాయి

నేనొక మూగ ప్రాణిని పువ్వుపువ్వు పై వ్రాలెదను
కమ్మని తేనెను దాచెదను దాచిన తేనెను ఇచ్చెదను
ప్రజలకు మేలు చేసెదను అన్నది తేనెటీగ
నేనొక జీవశ్చవాన్ని పూలుపూస్తాను
నీడనిస్తాను. పండ్లనిస్తాను
పాడెకు కట్టెలిస్తాను అన్నది వృక్షరాజము
మేమంతా మంచి విద్యార్థులం
తల్లి, దండ్రి, గురువుల మాట వింటాము.
చదువులలో బృహస్పతి పుత్రులం
సంస్కారంలో లొయోలా వారసులం

సి.హెచ్.యల్. సర్వేస్వర్, యం.యస్.సి;

## ఓ భావిభారత పౌరుడా ఈ ప్రశ్నకు బదులేది?

టి. కిరణ్, యం.సి.ఏ.

ఆకలి చావులు తీరేదెప్పుడు
ధనవంతుల ధనదాహం తీరేదెప్పుడు
పేదవాని కడుపు నిండేదెప్పుడు
ఈ ఆకలి రాజ్యం పోయేదెప్పుడు

నిరుద్యోగుల కలలు తీరేదెప్పుడు
అబలల ఆక్రందన ఆగేదెప్పుడు
కట్నాల దాహం తీరేదెప్పుడు
పరస్త్రీని మాతృమూర్తిగా ఆరాధించేదెప్పుడు

రాజకీయ నాయకుల మాటలు నిజమయ్యేదెప్పుడు
విద్యాలయాలు దేవాలయాలుగా మారేదెప్పుడు
డొనేషన్ చదువులు పొయ్యేదెప్పుడు
ప్రతి మనిషి మనిషిగా జీవించేదెప్పుడు

మతాల రాజ్యం పొయ్యేదెప్పుడు
మసీదులు రాముని కొలిచేదెప్పుడు
గుడులు ప్రభువుని ప్రార్థించేదెప్పుడు
చర్చిలు అల్లాని ఆరాధించేదెప్పుడు

గాంధీ కలలు కన్న రాజ్యం వచ్చేదెప్పుడు
మరో గాంధీ పుట్టేదెప్పుడు
మరో నెహ్రూ ఏలేదెప్పుడు
భరతభూమి హాయిగా నిద్రపొయ్యేదెప్పుడు

## నీ నవ్వు

బి.వి. రమణారెడ్డి, డి.సి - 28

ప్రియతమా.....
సముద్రంలో అలలా ఉండే నీనవ్వు
పుట్టించింది నీ మీద లవ్వు
నా వెనుకటి విషాదానికి విముక్తి
నేటి నా ఆనందానికి అర్థం
రేపటి నా విజయానికి సోపానం .... ఆ నవ్వే....
ఆ నవ్వే....
నేనెవ్వరో ఏమిటో చెప్పింది
నా చీకటి జీవితంలో వెన్నల కురిపించింది
చంద్రుని కోసం ఆకాశంలా
వసంతం కోసం చకోర పక్షిలా
నేను నీ కోసం వేచాను.
ఆటాడినా, మాటాడినా ఆలోచనలంతా నీవే.
నా హృదయానికి అనువాదం నీవే.....
నా చిరునవ్వుకు చిరునామా నీవే.....
ఆ నవ్వు చాలు....
మోడు బారిన నా హృదయం చిగురించటానికి
ముక్కలైన నా మనసులో మల్లెలు వికసించటానికి,
ప్రియా .....
చిరునువ్వులు చిందిస్తావు
మురిపాలు కురిపిస్తావు
ఈ నాడు స్పందిస్తావో......
రేపటికి కరుణిస్తావో .......

## కవిత

చదువు అనే సముద్రాన్ని
పట్టుదల అనే పడవలో
శ్రద్ధ అనే తెడ్డుతో పయనిస్తే
ఫలితం అనే గమ్యాన్ని చేరుతాము

యమ్. భాగ్యరాజ్

# మరో స్వాతంత్ర్య పోరాటం ఎప్పుడు?

జె. శ్రీరామ్. యం.సి.ఎ.24

నాడు నెహ్రూగాంధీల అవిశ్రాంత పోరాటం మనకు స్వాతంత్ర్యము.
నాటి గాంధీ నెహ్రూల నిరాహారదీక్షలే మన జీవితాలకు ఊపిరి.
బోసు, భగత్‌సింగ్‌ల జీవితాలే మహనీయుల త్యాగాలకి నిదర్శనాలు.
నీతి నిజాయితీలే నాటి రాజకీయ నాయకుల ఆదర్శాలు.

నేడు గాడ్సే గూండాల విశృంఖల పోరాటలే మనకి కనబడుతుంటే
నేటి కుటిల రాజకీయ నాయకుల సమ్మెలు మన బ్రతుకుల చరమాంకాలు
సుఖ సౌభాగ్యానికి నిదర్శానాలే నేటి రాజకీయనాయకుల జీవితాలు
ధన భుజ బలాలే నేటి నాయకుల ఆదర్శాలు

చట్టానికి లంచాలు చుట్టాలు అయితే
ధర్మానికి గూండాలే రాజులైతే
న్యాయాన్ని నాయకులే పాలిస్తుంటే

చట్టానికి కళ్ళు వచ్చేదెప్పుడు
ధర్మము నాలుగు పాదాలు నడిచేదెప్పుడు
న్యాయానికి విలువనిచ్చేదెప్పుడు

మనిషి ప్రాణానికి విలువ కడుతుంటే
అబల మానానికి విలువ లేకుండాపోతుంటే
లంచాల రెకమెండేషన్లే దేశాన్ని పాలిస్తుంటే
సగటు మనిషి మనిషిగా జీవించేదెప్పుడు
మరో స్వాతంత్ర్య పోరాటంఎప్పుడు



## లవ్‌లెటర్

గుండెల్లో పొంగే ప్రేమ భావం

అక్షర ప్రవాహమైతే ప్రేమలేఖ

అది ప్రేయసి హృదయాన్ని

ప్రియుని వరకు చేర్చే ప్రేమ నౌక.

యల్. బాబురావు, ఆర్.యం.సి - 88.

LIBRARY, VIJAYAWADA

# ఏది సంస్కృతి?

వి.సతీష్ రెడ్డి యం.సి.ఎ.25

ఏటు చూసిన అశ్లీలం, అహింస, అసత్యాలే
ఎక్కడ చూసిన అవినీతి అరాచక ఆర్తనాదాలే
ఏమైంది మన సంస్కృతి ఎటు పోతుంది మన సంస్కృతి

నాటి చీరలే స్త్రీ సౌభాగ్యానికి నిదర్శనాలైతే
అవి నేడు మినీలకు దిగజారి పోతుంటే
పాశ్చాత్య జీవితాలకు అలవాటుపడుతున్న యువత
ఫ్యాషన్ పెరేడ్‌ల పేరుతో అర్ధనగ్న ప్రదర్శనలను ఆదరిస్తున్న యువత

కాలేజి గోడలే అశ్లీలానికి నిలయాలైతే
బూతు సినిమాలనే నేటి యువత ఆదరిస్తుంటే
ఏలా నిలుస్తుంది మన సంస్కృతి

మన పూర్వికులు అందించిన సంస్కృతి మన ఆస్తి అయితే
అది మన ఆనందాన్ని కాల రాస్తుంటే
మన భావి తరానికి అందించేదెప్పుడు
వారికి ఆదర్శాంగా నిలిచేదెప్పుడు
మనకు మన సంస్కృతి విలువ తెలిసేదెప్పుడు.

# స్నేహం

వై. తిరుపతిరావు, ఆర్.యం.సి - 77.

స్నేహం విస్కిమత్తుకాదు.
తాత్కాలికంగా దిగిపోవడానికి
స్నేహం కలిమితో ఏర్పడేది కాదు
లేమిలో మరచి పోవడానికి
స్నేహం చిరునవ్వుల పూలపాన్పుకాదు
కన్నీళ్ళ ముళ్ళపొద
స్నేహం గుండెల్లో పొంగే అనురాగమే కాదు
నిండు మనసుతో చేసే త్యాగము కూడా.



# ఏమిటది

**ఎ. శ్రీనివాసరెడ్డి యం.సి.ఎ.33**

మొడగానే పుట్టేది
పుట్టగానే పరిమళించేది
పరిమళించగానే సువాసనలను వెదజల్లేది
వెదజల్లిన నాడే హృదిలో స్థానం కల్పించేది ఒకటున్నది
ఏమిటది
నింగికన్నా ఎత్తైనది
సాగరానికన్నా లోతైనది
విశ్వానికన్నా విశాలమైనది
చూద్దామన్నా కానరానిది ఒకటున్నది
ఏమిటది
కారులున్న కన్నెనైనా గూడేలేని గుంటడినైనా
మిద్దెల్లో ఉన్నవాడినైనా గుడిసెల్లో ఉన్నవాడినైనా
విద్యావంతుడైనా మిథ్యావంతుడైనా
మనస్ఫూర్తిగా వరించేది ఒకటున్నది
ఏమిటది
ఏ అగ్నికి మండిపోనిది
ఏ వరదకి కొట్టుకుపోనిది
ఏ పెనుతుపానుకు తడిచిపోనిది
అన్నిట ఉండేది అందరికి కానరానిదొకటున్నది
ఏమిటది
ఎప్పటికీ తప్పనిది
ఎన్నటికీ అంతం కానిది
అందరికి అందనిది
అందరి మధ్య ఉండేది కొందరికే దక్కేది ఒకటున్నది
ఏమిటది
అదే అదే "ప్రేమ"

# ఆరాటం - పోరాటం

**పి. సునీల్‌దత్, డి.జి.యఫ్. 55**

మనిషి మనిషికీ ఆరాటం
ప్రతిమనిషికీ ఈ జీవితం ఒక పోరాటం.
పుట్టిన శిశువుకు పెరగాలని ఆరాటం
పెరిగిన వానికి జీవితమే ఒక పోరాటం
విద్యార్థికి విద్యపై ఆరాటం
విద్యనేర్చిన వానికి ఉద్యోగం ఒక పోరాటం
ధనవంతుడికి ధనముపై ఆరాటం
పేదవానికి బ్రతుకు ఒక పోరాటం
కర్షకుడి పంటపై ఆరాటం
రాజకీయంలో పదవులపై పోరాటం
ఈ పోరాటం ఆగేదెప్పుడు?
మనిషికి ఈ ఆరాటం తీరేదెప్పుడు?

# ప్రకృతి - వికృతి

**ఎమ్. నాగరాజు, ఆర్.యం.వై.46**

పరవశించే ప్రకృతి
చూపెదాని వికృతి
హోరుగాలిలో వరదనీటితో నిండిపోయె పొలాలు,
పంట అందక కంటి నీటితో నిండిపోయె జీవితాలు,
పచ్చపచ్చగా పల్లె ప్రజలు కళకళ లాడెను నాడు,
చెట్టుకొక్కరై పుట్టకొక్కరై విలవిలలాడెను నేడు.
పరవశించే ప్రకృతి
చూపెదాని వికృతి
కొట్టుకుపోయిన పిల్లలు తల్లడిల్లిన తల్లులు.
తల్లిపోయో తండ్రిపోయో తోడులేని పిల్లలు.
కొట్టుకొచ్చిన శరీరాలను పీక్కుతినే కుక్కలు.
పేద ప్రజల కడుపు కొట్టి బ్రతుకున్న గుంట నక్కలు.
పరవశించే ప్రకృతి
చూపెదాని వికృతి.

## పూతరేకుల వ్యధ

యం. సుబ్బారావు, డి.యం.యల్. 48

నీ కమ్మని నెయ్యంతో
నా దేహాన్ని పునీతం చేశావు
నీపంచదార పలుకులతో
నా హృదయంలో
మాధుర్యం చిలికావు
నీ మృదు హస్తాలతో
నా బ్రతుకును
ముచ్చటగా తీర్చి దిద్దావు
ఇలా ముద్దులొలికే
నా జీవన సౌందర్యాన్ని
నువ్వే సంపూర్ణంగా
స్వాహా చేశావు
అప్పుడు తెలిసింది
నీ స్వార్థం కోసం
నన్ను చేరదీశావని

## ఎవరైనా సరే - ఏమను కున్నా సరే

ఎమ్. శ్రీనివాసరాజు, ఆర్.హెచ్.95

ఎవరైనా సరే - ఏమనుకున్నా సరే
నవ్వమంటే పువ్వుకూడ
ఉన్నపళంగా నవ్వి తీరాలి
లేకపోతే పువ్వు రేకుల మీద
నిప్పు కొండలు మండి పడతాయి
అమావాస్యనాడైన సరే
చందమామ రావే, జాబిల్లి రావే
అంటే దిగి వచ్చి తీరాలి
లేకపోతే ఏమనుకున్నారో ఏమో
ఇప్పటికైనా చెప్పండి?
మీ వీర మగతనానికి కావలసినది
మనస్సు చచ్చిన ఉత్త శరీరము కదా
అయినా నాకు తెలియక అడుగుతాను
తన కిష్టం లేకపోతే
గొంతు కొసినా సరే కోయిల
ఎలా పాడుతుంది.

## ఆగిపోకు

టి.వెంకటేశ్వరరావు, యన్.యం.ఎల్ - 11



కాలమా ఆగిపోకు
జారిపోకు మేఘమా జల్లు కురిసేవరకూ
వాడిపోకు పుష్పమా వసంతం వచ్చేవరకూ
అలసిపోకు నేస్తమా గమ్యంచేరేవరకూ
మరచిపోకు ప్రియతమా! మనసు ఉన్నంతవరకు
రాలిపోకు హృదయమా ప్రేమ పొందువరకు
ఆగిపోకు కాలమా! విజయమందేవరకూ

# లొయోలావనం

జి.వి. నరసింహారావు, యస్.జెడ్.యఫ్: 61



నేటి లొయోలా విద్యార్థులం
రేపటి కాబోయే దేశపౌరులం
భావితరానికి బంగారు బాటలం
ప్రగతి పథానికి ప్రజానాయకులం
క్రమశిక్షణ ధ్యేయమనుకున్న బుద్ధిమంతులం
శ్రమంటే రుచి తెలిసిన కష్ట జీవులం
దేశాభివృద్ధికి దోహదపడే భరతమాత బిడ్డలం
అనురాగం - ఆప్యాయత కలిగిన మనసున్న ప్రేమమూర్తులం
విద్యను బోధించే గురువులను గౌరవించే శిష్యులం
ఈ సృష్టినే సృష్టించిన భగవంతుని పూజించే భక్తులం
అన్యాయం, అధర్మాలను అరికట్టి ధర్మమార్గమును చూపే భారతవీరులం
ఈ లొయోలా విద్యావనంలో వికసిస్తున్న పరిమళ పువ్వులం.

## మా(య)లోకం

యస్.జయరాజ్. బ్రిట్టోహాల్, టి.హెచ్ - 81

పైకిపోయేవాడిని చూస్తే ఓర్చుకోలేదు.
క్రింద ఉన్నవాడిని తిట్టకుండా ఉండలేదు.
చదివే వాడిని చెదపురుగు అంటుంది.
చదవని వాడిని గాలిపటం అంటుంది.
స్వార్థసేవను రాజకీయమంటుంది.
నిస్వార్థ సేవను బూటకం అంటుంది.
తిరిగే ఆడవాళ్ళను తిరుగుబోతు అంటుంది.
తిరగని ఆడివాళ్ళను వంటింటి కుందేలు అంటుంది.
తలెత్తితే పొగరు తలదించితే సిగ్గు అంటుంది.
తాగితే త్రాగుబోతు కూడబెడితే పిసినారి అంటుంది.
ఈ పాడులోకం, పాపిష్టిలోకం, పవిత్రలోకం.

## ఎందుకో

ఇ.జోసఫ్ , ఆర్.హెచ్. 60

చింతాకంత కన్నులలోన
కడలి అంతకన్నీరు ఎందుకో
గుప్పెడంత గుండెలోన
విశ్వమంత దుఃఖమెందుకో
జానడంత పొట్టలోన
గంపెడంత ఆకలెందుకో
పట్టెడంత మెదడులోన
దట్టమైన యోచనలెందుకో
సంధ్యవాలు జీవితానికి
సాంగరమంత ఆశలెందుకో
తరలిపోయే జీవితానికి
తనువుమీద మోహమెందుకో
మమతానుబంధాలెందుకో

# అశ్రుతర్పణం

పి.పవన్ కుమార్, ఎ.జి.హెచ్ - 20

ఓ సుప్రభాత సమయంలో
పండుగ కబుర్ల కాలక్షేపాలు ......
ప్రళయం గర్జించింది ప్రకృతి కరాళనృత్యం చేసింది
కోనసీమ అందాలను అరక్షణంలో కాటికి చేర్చింది
ఏర్లు ఊర్లను మ్రింగాయి గాలులు గోలచేశాయి.
కుటుంబ పెద్ద, కూలిపోయిన చెట్టు రెండు ఒకటాయె
రోదనలు, వేదనలు, బాధలు పాటలాయో పల్లవులాయె
అన్నపూర్ణ అందాల కోనసీమ అయింది మరో దివిసీమ
శవాలకు నివాళి అర్పించారు
చేతనైనంత సాయం చేశారు
కాకపోతే కన్నీళ్ళే మిగిలాయి
కూలిన ఇల్లు పాడైన పొలాలు
రాలిన పసిమొగ్గలు ప్రొద్దువాలిన జీవితాలు
ముందు లేవు ఇక ముందు రావు
ఓ ప్రళయమా! పసిడి రెక్కలు విసిరిన కాలానివినీవు
పండించకు మరో తుపానుని-



## కోరిక

**అరుణ, యస్.జెడ్ - 3**

గాలినై ఒక్కసారి తాకాలని ఉంది
గానమై నీ గొంతులో పాడాలని ఉంది
పూలమాలనై నీ జడలో అల్లుకోవాలని ఉంది
హారమై నీ మెడలో నిలవాలని ఉంది
నీ పెదవికి చిరునవ్వునై నీ ఒడిలో ఒదిగి పోవాలని ఉంది
నీ కాలికి మువ్వనై
నీ చేతికి గాజునై
నీ బుగ్గకు సిగ్గునై
నీ నుదుటికి తిలకమునై
అలా ఉండిపోవాలని ఉంది.

## పరీక్ష క్రికెట్

**పి.ఆర్.పవన్ కుమార్, టి.యం.సి.50**

(అనువాద కవిత)

పరీక్ష హాల్ ఒక 'పిచ్' అయితే
రాయబోయే విద్యార్థి 'బ్యాట్స్‌మెన్'
పరీక్ష పేపర్ 'బౌలర్' అయితే
పరీక్షలో ఇన్విజిలేటర్ 'కీపర్'
హాల్‌లోని మిగతా విద్యార్థులంతా 'ప్లేయర్స్'
పేపర్ సులభంగా ఉంటే 'క్లీన్ బౌల్డ్'
టఫ్‌గా ఉంటే 'ఫాస్ట్‌బౌలింగ్'
మధ్యరకంగా ఉంటే 'ఫేస్ బౌలింగ్
బాగా రాయగలిగితే 'సిక్సర్'
కాపీ దొరికతే 'క్యాచ్ అవుట్'
అనుకోకుండా 'ఫెయిల్ అయితే యల్.బి.డబ్ల్యు
అన్నీ తప్పితే 'క్లీన్‌బౌల్డ్'
అనుకోని విధంగా ప్రశ్నలు వస్తే 'వైడ్‌బాల్స్'
మార్కులు స్కోరు చేస్తే సెంచరీ
ఓ పరీక్ష రాస్తే అవుతుంది ఓ మ్యాచ్

## లొయోల ఆలయం

**యస్. అరుణ. డి.బి.-19**

ఇది మా విద్యాలయం
దీనికి సాటి రాదు ఏ ఆలయం
మనో ధైర్యాన్ని ప్రసాదించి
మమ్ము ముందకు నడిపించేది.
అజ్ఞాన తిమిరాన్ని పారద్రోలి.
జ్ఞాన సముపార్జనను అందించేది.
ఇదే ఒక దేవాలయం పవిత్ర ఆలయం
దేవుడు ఎక్కడో లేడు.
ఎదుటి వ్యక్తిలో కొలువుంటాడు.
విద్యాదానం చేసి అందరిని తీర్చిదిద్దడమే
ఇక్కడ వారి ధ్యేయం.
ఇది ఒక ఉద్యానవనం
ప్రతిపూల మొక్క ఇక్కడి విద్యార్థులకు ప్రతీక
ఈ మొక్కలను నాటినది ఉపాధ్యాయులే.
వాటిని మహావృక్షాలుగా తీర్చిదిద్దే
దైవాంశ సంభూతులు వారే.
ఈ వనంలో అందమైన గోపురం.
అదే మా గ్రంథాలయం.
మరి అందులో ఉన్న గ్రంథాలు.
మరింకో చోట దోరకబోవు.
విజ్ఞానాన్ని పొంది ప్రతి వత్సరం.
వేలాది మంది వెళ్ళుచుండగా.
జ్ఞానాన్ని పొందడానికి వచ్చేవారు ఎందరో.
ఇక్కడ ఉండదు అందరికి స్థానం.
అది పొందిన వారి జన్మే ధన్యం.

# MATHEMAT(G)ICS

జి. శ్రీనివాస రెడ్డి డి.యం.యల్.17

## 1. TRICK WITH MULTIPLES OF '7'

$15873 \times 7 = 111111$

$15873 \times 14 = 222222$

$15873 \times 21 = 333333$

$15873 \times 28 = 444444$

$15873 \times 35 = 555555$

$15873 \times 42 = 666666$

$15873 \times 49 = 777777$

$15873 \times 56 = 888888$

$15873 \times 63 = 999999$



## 2. 45 – 45 = 45 IS IT POSSIBLE?

**ANS.** YES

$$9 + 8 + 7 + 6 + 5 + 4 + 3 + 2 + 1 = 45$$

$$(-)\ 1 + 2 + 3 + 4 + 5 + 6 + 7 + 8 + 9 = (-)\ 45$$

---

$$8 + 6 + 4 + 1 + 9 + 7 + 5 + 3 + 2 = 45$$

---

LIBRARY VIJAYAWADA

# ఆమె ఆధారం

కె. నాగభూషణం, ఆర్.హెచ్ -34



ప్రేమించేది ప్రేమను పంచేది ఆమె.
అన్నకు చెల్లి, తమ్ముడికి అక్క, మరిదికి ఒదిన
భర్తకు భార్య, బాధ్యతలకు దాసి.
కష్టసుఖాల తోడునీడ.
కన్నీటి కారాగారంలో ఖైది.
అమ్మ అనురాగవల్లి, అప్యాయతల తల్లి
మోడు వారిన జీవితం - భూదేవంత సహనం.
నవజీవన మార్గదర్శి
నవశకానికి నాందిసూచి.
ఆమె! ఆమె! ఆమె!
అన్నిటికీ ఆధారం, అవసరం.

# వికారపు పోటీ

కె. రాజేష్, టి.బి - 29

పేదరికపు ఒడిలో ఒదగలేక, క్షుద్బాధకు తాళలేక
ఆమె తన శరీరానికి విలువ కట్టిన దాని పేరు వ్యభిచారమా!
మూలిగే డబ్బుకు మరింత తోడుకోసం
ఆరుబయట అర్ధనగ్నకు భంగిమలిస్తే దానిపేరు అందాలపోటీనా!
అన్నదాతకు ఆప్తురాలిగా మట్టిపిసికే స్త్రీలో
లేమితో నలగ లేక రెక్కలు ముక్కలు చేసుకొనే శ్రామికురాలిలో
నవమాసాలు కని, పెంచి పెద్దజేసిన మాతృమూర్తిలో
సంసార సాగరాన అడుగడుగున ఎదురు దెబ్బలతో ఈదే గృహిణిలో
ఇమిడిన అందానికి పట్టం కట్టేదెవడు?
పోటీపేరిట జరుగుతున్న అంగాంగ ప్రదర్శన, నడివీధిన దేశ సంస్కృతికి జరుగుతున్న అత్యాచారమే!
అమ్మ అవయవాలు కొలతల్లో ఒదగడం, దేశ కీర్తిని తునకలు చేయడమే
స్త్రీ జాతిని విభజించడమే దేశమాతను నిలువున చీల్చడమే
ఈనాడు జరిగే పోటీ అందానికి కాదు, వారిలో దాగిన విశృంఖల వికార వికృతతత్వాలకు.

## నరమేధం

యన్.జయరాజ్ - బ్రిట్టోహాల్., టి.హెచ్.81

ప్రకృతి వాకిట్లో ఎవరు చల్లారో
ఈనెత్తుటి కళ్లాపు
భరతమాత ఒంటిమీద రాచపుండు ఈమతం
భయంగుప్పెట్లో బిగుసుకు పోయిన జీవనం.
అనాథల అభాగ్యుల ఆర్తనాదాలెన్నో.
మల్లీకల్లోలం నట్ట నడిరోడ్డున నరమేధం.
కత్తులతళతళల కరాళనృత్యం.
భయంతో ఉరుకులు పరుగులు పెడబొబ్బలు గావుకేకలు
ఆకాశాన్నంటే ఆ ఆర్తనాదం ఏ తల్లిదో, ఏ చెల్లిదో
లేత చెక్కిలిపై రక్త చారికలగుర్తు
గుక్కపట్టి ఏడ్చే ఏ తల్లి పసిబిడ్డదో
గుర్తించేవాళ్లుంటే రండి.

## మనిషీ ఓ మనిషీ

వై. భరత్, టి.ఏ - 109

మనిషీ ఓ మనిషీ.
ఎక్కడికి నీ పయనం, పరుగు.
ఏమిటీ నీ ఆరాటం పోరాటం.
శాంతి కోసం బ్రతుకు సుఖం కోసం కాదు.
నీతికోసం బ్రతుకు డబ్బుకోసం కాదు.
కీర్తికోసం బ్రతుకు అపఖ్యాతికోసం కాదు.
ధనవంతుడిగా నటించకు దరిద్రులతో పోల్చుకో.
ఉన్నదంతా సొంతమనుకోకు సొమ్ము నీ సృష్టికాదు.
విలాసంజీవితంకాదు జీవితం విషాదాలమయం.
స్వార్థం జీవితంలో భాగం. జీవితమే స్వార్థం కారాదు.

## ఇదేనా న్యాయం?

కె. పాపయ్య. డి.జెడ్.5

అందరూ లోనికి రండి
అమ్మాయిని ముస్తాబు చేస్తున్నారు
పెళ్ళి చూపుల కొచ్చిన పెద్దమనుషులూ
ముందుకు వచ్చి కూర్చోండి
అమ్మాయిని తీసుకొస్తున్నారు
పిల్ల లక్షణంగా ఉంటుంది
పట్టులాంటి పొడవైన కురులు
ఆడ పడుచులు జుట్టుపట్టుకుని
ఎలా తన్నాలనుకుంటే అలా తన్నొచ్చు
వెన్నెల ముద్దలాంటి ముఖం పువ్వులాంటి కోమలత్వం
మొగుడు సిగరెట్లతో బుగ్గల్ని కాల్చేయవచ్చు
కొలతల్లో ఇమిడే సౌష్ఠవం
బావలో మరుదులో అసభ్యంగా చూసి చూసి
ఒంటరిగా వంటగదిలో ఉన్నపుడు కొంగుపట్టి లాగొచ్చు
బంగారం రంగులో నాజూకు నడుము
జల్సాలకు డబ్బు కావాల్సి వచ్చినపుడల్లా వాతలు పెట్టొచ్చు
అందమైన శరీరం
అత్తామామలు కిరోసిన్ పోసి నిప్పంటించవచ్చు
బాగా పాడుతుంది కమ్మని గొంతు
ఇంటిల్లి పాది కలసి సీలింగు ఫ్యానుకి ఉరితీయవచ్చు
ఇంకా బాగా పరీక్షించుకోండి
గుడ్డిది కాదు మూగది కాదు
అయినా మీరే కుట్రలు పన్నినా చూడదు
మీరెన్ని తిట్టినా మాట్లాడదు
పిల్లల్ని కనగలదు.

# మానవుడే మహనీయుడు

డి. ప్రేమ భూషణరావు. యస్.జెడ్-11

మంచితనం కలిగుంటే ప్రతిమనసు పైన మందిరమే
మానవత్వానికి గుడికడితే మానవుడూ మహనీయుడే
గ్రహాంతాల నధిగమించి నవతారల పథము ఎంచినవాడై
సాంకేతిక, వైజ్ఞానిక నైపుణ్యంతో ఇతిహాసాలను
పూర్వ చరిత్రల సృష్టికి ప్రతిసృష్టిచేయు మానవుడూ మహనీయుడే
కులమని బేధం లేక మానవునిలో దేవుని చూస్తూ
సోదర భావంతో సేవ చేస్తూ జీవితాలను
అంకితము చేయుచున్న మానవుడు మహనీయుడే
ప్రేరణదైనాని నైనమా సాధించుచున్నవాడు,
తనమేధతో ఆకాశానికి ఎగురుతున్న
మానవుడూ మహనీయుడే......
మనకులం, మనమతం అన్నది నిన్న
మొన్నటి ఆచారం.
మనమంతా ఒకటని నేడు నలుమూలల చాటు
మనిషి గుండెలోతుల్లో మంచితనపు
మణులున్న ఆ మణులు పైకి తీసి
మనము మనుషులుగా బ్రతుకుదాం
మనమెవరమో తెలుసుకొని మన తప్పులు
తెలుసుకొని మన బాధ్యతను నెరవేర్చి
మనమూ మహనీయులమని నిరూపిద్దాం......



# ఆకలి

ఇ. జోసఫ్ ఆర్.హెచ్ - 60

ప్రపంచాన్ని శాసించే
అరచేతి వెడల్పు తుపాకీకన్నా
రక్త సంబంధాన్ని సైతం
రాక్షసంగ నరికే రాజకీయంకన్నా
ప్రపంచాన్ని సైతం
గడగడలాడించే 'ఎయిడ్స్' - వ్యాధికన్నా
ప్రతిమనిషిని కృంగదీసి
లొంగదీసి శాసించేది ఆకలి.

# దివ్వెల పండుగ

డా॥ యన్. అప్పన్న యం.యస్.సి., పిహెచ్.డి. రీడర్, వృక్ష శాస్త్ర విభాగం

అణగారిన దళితప్రజావళి.

చైతన్య స్రవంతిలోకి రావాలి.

కులగోత్రాల కుళ్లు లేని సమాజం

మనకందరికీ కావాలి.

అసమానతలు, అస్పృశ్యతలు అదృశ్యం కావాలి.

చరిత్రపుటల్లో క్రొత్త అధ్యయనానికి నాంది పలకాలి.

అణువు అణువున అశ్లీలత, అతిహింస పెరిగిపోయే.

స్వంత సంస్కృతి వికారమాయె పరసంస్కృతే ఆకారమాయే.

అవమానాలు, అనాదరణలు, దోపిడి, దౌర్జన్యాలు.

భయంగుప్పెట్లో ప్రజ. బాధ్యత మరచిన అధికారులు.

మిషన్ గన్‌ల మధ్య పాలకులు. సామాన్యుల చావులు.

నీతికి తిలో దకాలు అన్యాయానికి అతిథి పూజలు.

రాజ్యంవీర భోజ్యమంటున్న భూబకాసురులు.

నరకాసురులై స్వైరవిహారం చేస్తున్నారు.

గుండుకు ఎదురుగా గుండెనిలిపే ధైర్యవంతుడేడి?

'అన్నమో రామచంద్రా' అనే వారు

ఏఏటి కాయేడు ఎక్కువౌతున్నారు

మమతా అనురాగాలను మరచి

మహాంధకారంలో సంచరిస్తున్నారు.

చిరుదివ్వె వెలిగించు జ్ఞాన జ్యోతినిపంచు

చిన్నారుల హృదిలో ప్రేమభావం మొలిపించు.

ఆ రోజే 'నిజదీపావళి'. నిత్యదీపావళి.

# విద్యార్థి

జె. రాజేష్ డి.బి.13



విద్యార్థి ఓ విద్యార్థి! జాగ్రత్తగా చదువుకో
నీ బ్రతుకు చక్కగా మలుచుకో
నీవే భావిభారత పౌరుడివి
దేశాన్ని ప్రగతి పథాన నడిపించేవాడివి.
అరికట్టు అన్యాయాలను అక్రమాలను
నడువవోయి నీతిపథాన.
ఇదేరా టీనేజీ పడకురా సప్తవ్యసనాలబారి
వాటిబారిన పడ్డావో నీగతి అధోగతే
ఇదేరా నీ జీవితంలో ముఖ్య ఘట్టం
దీనిని వ్యర్థపరచుకురా! విద్యార్థి ఓ విద్యార్థి.
జీవితమే ఒడుదుడుకులమయం
భయపడకురా వాటిని చూసి
జడవకురా! ధైర్యంగా నిలబడు.
ఎందరో పిరికివాళ్ళు జీవితాన్ని చూసి భయపడతారు
కానీ నువ్వలా భయపడకూడదు
నువ్వు చదువుకున్నవాడివి
జీవితాన్ని నువ్వు శాసించగలగాలి.
ఓ విద్యార్థి శ్రమించి చదువు
నీ జీవితం పూలబాటగా మారుతుంది
క్షణకాలం ఏమరుపాటుగా ఉన్నావా
నీ బ్రతుకు ముళ్ళబాటకు గురి అవుతుంది
జీవితంలో నువ్వు నిత్యకాంతిలాగా ఉండాలని కాని
కొండెక్కే దీపంలాగా ఉండకూడదు నీవు
నీవు నీ జీవితానికి చైతన్యాన్నిచ్చి ఆదర్శం కావాలి
వీరుడువై, శూరుడువై వెలుగొందాలి.

# డక్ అవుట్ - గెట్ అవుట్

జి.వి.ఎన్.సుధాకర్, యన్.బి.33

అది ఒక విద్యాలయం,

విద్యార్థులకది క్రికెట్టాలయం

అందుబోధన కోసం ఉపాధ్యాయుల పరివేదన

పిల్లలమనసుకు క్రికెట్‌కోసం మనో వేదనం,

ఉపాధ్యాయుడు బోధించేది బోటనీ

విద్యార్థి మనసులో అది క్రికెట్ కహానీ.

మాష్టారు చెప్పేవి వృక్షాల నామాలు

విద్యార్థి మనసుకు అవి కపిల్ బౌలింగులు

క్లాసు టీచర్ టీచింగు

విద్యార్థి పగటి కలలో అజహర్ బ్యాటింగు

మార్చిలో పెట్టే ప్రభుత్వపు టెస్టులు,

టి.వీలో విద్యార్థి చూసే క్రికెట్ టేస్టులు.

Botony పరీక్ష మందు క్లీన్ బౌల్డు.

Zoology పరీక్ష మందు కాటండ్ బౌల్డు.

Chemistry పరీక్ష మందు క్యాచవుటు.

తెలుగు, ఇంగ్లీషులందు రన్నవుటు.

ఆల్ సబ్జక్టులలో డక్అవుట్,

మనవాడు ఇంటి నుండి గెట్ అవుట్.



# మధురస్మృతులు

యన్. లింగరాజు, డి.బి. 29



మిత్రమా! నేను
తొలి అడుగు పెట్టిన మరుక్షణం
'లొయోల' ప్రాంగణ మేనా! అని నాలో ఓ సందేహం!
కాని కొద్ది సేపట్లో చేరబోతున్నాననే చిరుగర్వం.
అమూల్యాలమైన ప్రశ్నలతో ఇంటర్వ్యూ ముగింపు
ఆనందోత్సాహంతో సీటు వచ్చిందన్న అనుభూతి
క్లాసులో స్నేహితుల పరిచయం
మైమరపించే ఉపాధ్యాయుల బోధన
విద్యావృత్తికే అంకితమైన వారి అనితరశ్రమ
ఫాదర్స్ యొక్క కరుణ, ఆప్యాయతా భావం
సంభ్రమాశ్చర్యాలతో నిండిన ఉద్వేగం
మధ్యలో నా పరీక్షల్లో విజయం,
కలిగింది నాలో అడ్డంకులను అధిగమించి
దేనినైనా సాధించగలననే ఆత్మ విశ్వాసం
కనుల ముందే మూడు సంవత్సరాలు
మూడు క్షణాల్లా గడచిన కాలం
మరల రాని మరుపురాని జ్ఞాపకాలు
కాని చివరి క్షణాలు యుగాలు మల్లే
నెమ్మదిగా గడవాలని మరింత ఆశ,
బాధతో బరువెక్కిన హృదయం,
ష్ఫ్! కన్నీటిని అదిమి పెట్టి వ్రాస్తున్నా,
జీవితంలో మరచిపోనంత అనుభవహృదయంతో
నింపుకున్న నిన్ను మరలా ఎప్పటికైనా
కలుసుకోలేకపోతానా అనే ఆత్మస్థైర్యంతో!

# నీ కోసం

సి.హెచ్.వి. సురేష్, డి.సి : 23.

చెలి .....

నీ కోసం .......

కలం పట్టాను కాని కవిని కాలేదు.

కుంచె పట్టాను కాని కళాకారుణ్ణి కాలేదు.

నటించాను కాని నటుణ్ని కాలేదు.

గొంతెత్తి పాడాను కాని కోకిలను కాలేదు.

నా ఆశలన్నీ అడిఆశలయ్యాయి.

కలం పట్టిన ప్రతివాడు కవి అయితే కాళిదాసు ఏల

గళం విప్పిన ప్రతివాడు కోకిల అయితే బాల మురళీకృష్ణ ఏల

కుంచె పట్టిన ప్రతివాడు కళాకారుడైతే రవివర్మ ఏల

నటించిన ప్రతివాడు నటుడైతే చిరంజీవి ఏల

అని తెలిసి కూడా .....

కాని నిన్ను ప్రేమిస్తున్నాను.

తప్పక ప్రేమికుడ్నీ అవుతాను.

చెలీ.....

నా ఆశల్ని అడియాశలు

చేయవని ఆశిస్తూ ......



# శ్రవణానందం

భాస్కర్ ఆర్.హెచ్.50

డూర్‌ర్‌ర్ ......... ఢ్ఢఢ్ఢఢ్ఢ ......... పాం ......... పాం......... పీ.........పీ.........

కుంమ్‌కూ ............ కుంమ్ .........కూ కిర్‌ర్‌ర్ ...........కిచ్‌క్..........జంయ్ ...........

కూ ........... చూక్ .......... చూక్......... చూక్ ..............

ధాన్ ........... టప్ ........... టన్‌స్ ...................... ఢంఢం ............

టున్‌స్ ............ ఇంకా అర్థం కాలేదండి?

"ఇది మన నగరంలోని శబ్ద కాలుష్యమండి బాబు"

# జోక్స్

భాస్కర్, ఆర్.హెచ్.50

హిరోయిన్ షాక్ అయ్యేదెప్పుడు

ప్రతి సినిమాలో మీకు పెళ్ళి, శోభనం తప్పవా అని హిరో అడిగినప్పుడు.

బోరు కొడితే ఏం చెయ్యాలి

నీళ్లోసుకోవాలి

ప్రేమించడానికి అర్హతలు

పర్సు, పర్సనాలిటీ.

జోతిష్కుడు షాక్ అయ్యేదెప్పుడు.

అమ్మాయిని మీదేం రాశి అని ప్రశిస్తే

"అందాల రాశి" అనే సమాధానం వచ్చినప్పుడు

నిజం తెలియాలంటే

అబద్ధమాడాలి

కష్టాలెందుకు వస్తాయి.

దేవుణ్ణి గుర్తుచేసుకొవడానికి.

అమ్మాయికి కోపం వచ్చేదెప్పుడు.

కుర్రోడు ' ఒక ముద్దు అప్పీయావు రేపిచ్చేస్తానుగా' అన్నప్పుడు.



# యువవాణి

వి. భాస్కర్, డి.ఇటి.15

వద్దురా తమ్ముడు ! వద్దురా!
వద్దురా తమ్ముడు ! వద్దురా!
రాజకీయ హస్తాలను చేరవద్దురా!
దోపిడీదొరలను చేరవద్దురా!
దగా కోరుల మాటలు నమ్మవద్దురా!
వద్దురాతమ్ముడు! వద్దురా!
వద్దురా తమ్ముడు! వద్దురా!
గుట్ఖాలను మింగవద్దురా!
గుండెలను కోసుకోవద్దురా!
మత్తులను జీర్ణించుకోవద్దురా!
ధూమాలను పీల్చవద్దురా!
ప్రకృతిని కబళించవద్దురా!
వద్దురా తమ్ముడు! వద్దురా!
వద్దురా తమ్ముడు! వద్దురా!
కపట ప్రేమలను నమ్మవద్దురా
కాంత దాసులు కావద్దురా
చెలిమిని చెరుపుకోవద్దురా!
వేశ్యల సాంగాత్యాలు వద్దురా!
ఎయిడ్స్ భూతంను చేరవద్దురా!

# భరతమాత

కె. జోషి జయంత్, ఆర్.ఎ.109

రగులుతోంది రగులుతోంది
భరతావని రగులుతోంది.
సెగలు పొగలుగా చల్లని
ఈ పుడమితల్లి రగులుతోంది
కుల కలహపు కారుచిచ్చుల్లో
మత మారణహోమపు మంటల్లో
కాలుతోంది కాలుతోంది కాష్ఠమై కాలుతోంది
భరతావని భవ్య కిరీటం కాశ్మీరం,
పంచ నదుల సిరుల పంట పంజాబు
జ్వలిస్తోన్నవి ఉగ్రవాదపు మహోగ్రజ్వాలల్లో
పెల్లుబిగె లంచగొండి తనపు లావాలు, కుంభకోణాలు
పెటిల్లుమనే అక్రమాల అగ్ని గోళాలు, అన్యాయాలు
దావానలమై దహిస్తోంది దారిద్ర్యం, ఈ దేశాన్ని
రత్న గర్భ గర్భంలో రగులుతున్న రావణ కాష్ఠాలు
ఆరేదెప్పుడు చల్లారేదెప్పుడు.
మానవత్వపు చిరుజల్లులు కురిసినపుడు
మంచి తనపు మరుమల్లెలు విరిసినపుడు
నువ్వు నేను ఒక్కటై అందరం మనమందరమై
ఒక్క త్రాటిపై నడిచినపుడు
మతం మరచి, కులం విడిచి, వందేమాతరం
అని నినదించినపుడు.

# పరీక్షలు

పది పదుల మార్కుల యుద్ధంలో వివిధ
రీతుల నేర్చిన విజ్ఞానమనే కవచం ధరిస్తే, నిర్దేశిత
క్షణాలలో నీపై సంధించే ప్రశ్నలనే శరపరంపరలు
నీలో అర్జునుడిని చూస్తాయి, కవచం లేకుంటే
పరీక్షలలో నిన్ను మరో కర్ణుడిగా మారుస్తాయి.



బి. మాధవి. డి.జెడ్.యఫ్-60

# హ్యూమన్ కల్చర్ Vs ఆక్వా కల్చర్.

వి. అనిల్, అధ్యాపకులు. మత్స్యశాఖ

మనిషి
"కట్ల" లా బలంగా ఉండాలి.
'మ్రిగాల్'లా
ఏదైనా తినేయాలి.
'రోహు'లా
సిగ్గుపడకూడదు
అసలు సిప్రినస్ కార్పియోలా
అందరితో కలిసిపోవాలి.
అంటే
మరీ 'గ్రాస్‌కార్ప్' లా
కక్కుర్తిపడమని కాదు.
మనిషి
అల్లర్లు జరిగే 'ఈరోషన్' జోన్‌లో కాకుండా
ప్రశాంతంగా "షాడోజోన్'లో జీవించాలి
సమాజం 'అల్కలినిటీ'ని
ఎప్పటికప్పుడు టెస్ట్ చేస్తూ
అవసరమైతే లైమ్ టెక్నిక్
అప్లై చేస్తే
'పి.హెచ్' అరాచకశక్తులు
'7' పోలీసులు
అదుపులో ఉంటాయి.
'ఫ్రెష్ వాటర్' అమ్మాయి
'సీవాటర్' అబ్బాయి
లవ్‌లో పడితే
లోటైడ్, హైటైడ్
గొడవలు పడకుండా
లామినార్ అభ్యుదయంతో
అర్థం చేసుకుని
ప్రోత్సాహం ఇన్‌జక్షన్స్ ఇస్తే
టర్బులెన్స్ సమస్యలు
ఏర్పడవు.
కాబట్టి 'ఎడ్డి' విద్వేషాలు పెరగవు
'ఎచ్చురీస్' వాటర్‌లా
భార్యాభర్తలు కలిసిపోయి
'హాచరీ' సంసారాల్లో
'హాపా' కాపురాలుచేసి
ముద్దొచ్చే 'ఫింగర్‌లింగ్స్'ని కని
'నర్సరీ' క్రమశిక్షణలో పెంచి
దేశానికి పనికి వచ్చే
'ఈల్డ్' అందించాలి.
అలా అని
మరీ
'తిలాపియా' కుటుంబం
కమ్మని కాదు.
'వీడ్' ఆలోచనల్లో ఉంటే
'ప్రిడేటరీ' కష్టాలు
తప్పవు.
'వైల్‌లింగ్' తిరుగుళ్ళు తిరిగితే
'డిప్లిషన్' రోగాలు వచ్చి
'గాస్పింగ్' అరుపులు ఎన్ని అరిచినా
'ఫర్టిలైజర్' దేవుళ్ళని ఎందర్ని మ్రొక్కినా
'మొర్టాలిటీ' తప్పదు.
'ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దాన్ క్యూర్'
అని ఊరకే అన్నారా పెద్దలు.
అందుకే
'ప్రొఫైలాక్సిస్'
ముందు చూపు ఉంటే
'హైజిన్' ఆనందం నిండి
'థెరపీ' అవసరం ఉండదు.

# అమృతవాక్కులు

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY, VIJAYAWADA

1. అనుభవమే గురువు.
2. దయగల హృదయమే దైవమందిరం.
3. ప్రతి ప్రాణిలోనూ పరమాత్మను దర్శించుము.
4. చిత్తశుద్ధిని సాధించడమే అన్ని మతాల సారాంశం.
5. భక్తి మార్గము సహజము, సంతోషదాయకము.
6. దానము చేయు అవకాశము కల్గుట మన భాగ్యము.
7. లోపములను బట్టి మానవులను నిర్ణయించకుము.
8. ఈ ప్రపంచ మంతయూ భగవంతుని ప్రసాదమే
9. మహోన్నతమైన ఆదర్శమునెన్నుకొని ఆ ప్రకారము జీవితము మలుచుకొనుము.
10. మాటలతో నీ శక్తిని వృధా చేయక నిశ్శబ్దముగా ధ్యానమొనర్చుము.
11. నీ సంపద దేవునికి చెందినది. కావున దానిని సంరక్షకునివలె కాపాడుము.
12. ఆత్మ విశ్వాసము కోల్పోనిచో నీకీలోకమున అసాధ్యమేమీ లేదు.
13. ప్రాచీన మూఢవిశ్వాసములనంటి పెట్టుకొనక నవ్యసవ్యముల కొరకు సిద్ధపడుము.
14. జీవితము క్షణభంగురము, భౌతిక సందపదలు నశ్వరములు.
15. ఎల్లవేళలా భగవంతుని తలంచుము. అది నిన్ను పరిశుద్ధుని చేయును.
16. అసత్యమైన ప్రతిదానిని చూచి జాగ్రత్తపడుము.
17. పరులకై పాటు పడినవారే నిజముగా జీవించినవారు. మిగిలినవారు బ్రతికియున్నా చచ్చినవారితో సమానమే.
18. వెయ్యిసార్లు పడిపోయిననూ శీలనిర్మాణమునుగావించుకొనవలెను.
19. లోకములో సత్సాంగత్యము కంటే పవిత్రమైనది వేరొకటి లేదు.
20. మన ప్రార్థనలలో భగవంతుడు మనకి తండ్రియని చెప్పుచూ మన నిత్య జీవితములో ఇతరులను మన సోదరునివలే చూడనిచో ఆ ప్రార్థనల వల్ల ప్రయోజనమేమున్నది?
21. స్వార్థ చింతన లేనప్పుడు మనము ఘన కార్యములు సాధింతుము. మన ప్రభావము ఇతరులపై పడును.

**సేకరణ**

**ఐ. శివరామకృష్ణ,** DB - 52 III B.Sc BZC
**B. శ్రీధరబాబు,** DB - 35
**J. ప్రతాప్,** DB - 31.

## ఆణిముత్యాలు

- "జీవితంలో ఏదీ వ్యసనంగా పరిణమించకూడదు". అదే జీవిత సూత్రం.
- నీ మీద వేసిన నింద నిజమైతే తప్పు సరిదిద్దుకో, అబద్ధమైతే నవ్వేసి ఊరుకో.
- భయం ఎప్పుడూ అజ్ఞానం నుండే పుట్టును.
- పిరికివాడవై నీవు సాధించేదేమీ లేదు. వెనుకంజ వేసి ఏ ప్రమాదాన్నీ తప్పించుకోలేవు.
- అసాధ్యమనేది మూర్ఖుల నిఘంటువులో మాత్రమే కానవచ్చే పదం - నెపోలియన్.
- బావిలో నీరు ఎండిపోయినప్పుడు దాని విలువ తెలుస్తుంది.
- కనీసం ఒక్క చెడ్డగుణం లేనిదే మనిషి మంచివాడు కాలేడు - లింకన్
- విద్య అనే మహావృక్షం మొక్క వేళ్ల చేదుగాను, అది అందించే ఫలితం మధురంగానూ ఉంటుంది. - ఆరిస్టాటిల్
- మానవుని రోగాలలో లొంగని రోగం అహంభావం.
- సూర్యకాంతి మీద పడుతున్నంత సేపూ మురికి గుంట కూడా మెరుస్తుంది - గేదే
- పొగడటానికి నాలుక చల్లదనం ఒక్కటే చాలదు, హృదయ చల్లదనం కూడా కావాలి.
- ఈ లోకానికి వింత వారముగా వస్తాము, అతిథుల్లా ఉంటాము, స్నేహితుల్లా వెళ్లిపోతాము. - ఠాగూరు
- స్త్రీ ప్రేమ, అనంత సముద్రం వలె దాని తీరాలు కంటికి కానపడవు. - గెలుపు, ఓటములు సమంగా స్వీకరించినవాడు జీవితంలో గొప్పవాడుగా గుర్తించబడుతాడు.

సేకరణ

**బి. జోసెఫ్ కుమార్. ఎన్.ఇ.పి. 46.**

## ఆ(ట)డబ్రతుకు

**జయరాజ్. టి.హెచ్. 81.**

ఆడదాని జీవితమే ఓ గేమ్
పెళ్ళి చూపులే ఓ క్వాలిఫైయింగ్ టెస్ట్
ఇదివరకెన్నడు ఆడని సరికొత్త గ్రౌండ్‌లో
ఇకనుంచి ఆమె ఆడే ఆట సరికొత్త కాపురం
అత్తగారి అరళ్ళకి మామగారి విసర్లకి
భారంగా ఆమె ఆడాలి డిఫెన్స్
ఎవరేమన్నా మౌనంగా పెనాల్టీకార్నర్‌లో
కూర్చొని ఏడవాలి.
మొగుడు అంపైర్
ఇష్టముంటే జీవితాంతం ఆడనిస్తాడు
కాకుంటే మధ్యలోనే ఔటు చేసి
ప్లేగ్రౌండ్ అనే మెట్టినింటి నుండి
పంపిస్తాడు పుట్టినింటికి

## దృక్పథం

**కె. రాజేష్ కుమార్, టి.బి - 29.**

భగ్గున మండింది భరతమాత
అన్నార్తుల ఆకలి మంటలలో
కూరుకుంది దేశ భవిత
అవినీతి అక్రమాల అడుసులో
దుమ్ము కొట్టుకుపోయింది దేశ సమగ్రత
కులమతాల రక్కసి గాలిలో
చిక్కుకుంది నేటి యువత
అసాంఘీక ఉచ్చులో
మట్టి కరిచెను మానవత్వం
విద్రోహుల విషదాడులలో
భరత ఖండాన అవినతినీ, అనైఖ్యత అశాంతులకు
చరమగీతమెప్పుడో!

# కారాలతో తమాషా

బి. మాధవి. డి.జెడ్.ఎఫ్.60

చదువుకున్నవాళ్ళకుండేకారం - సంస్కారం

గొప్పవారికుండేది ఏకారం? - అహంకారం

ఆడువారు ఇష్టపడే ఏకారం? - అలంకారం

వ్యంగ్యంగా చేసేకారం - వెటకారం

మన తెలుగు సినిమాలలో ఎక్కువగా ఉండేది ఏకారం?

- ప్రతీకారం.

కళ్ళులేనివాడి కారం - అంధకారం

అధికారులకు నచ్చేది ఏకారం - అధికారం

నేటి పెళ్ళి కొడుకులు కోరేకారం - లకారం

తల్లి పంచేది ఏకారం? - మమకారం

సజ్జనులు పాటించేది ఏకారం? - పరోపకారం

పండితులు పొందేకారం - పురస్కారం

మంత్రులు పదవిలోకి వచ్చిన తరువాత చేసేది

ఏకారం - ప్రమాణస్వీకారం

ఇరువురి మధ్య ఉండవలసిన కారం - సహకారం

తప్పుచేసినవాడు పొందేకారం - ఛీత్కారం

మిత్రుడు చేసేది ఏకారం? - ఉపకారం

శత్రువు చేసేది ఏకారం? - అపకారం

మనసుకులేనిది ఏకారం? - ఆకారం

ఎల్లప్పుడు పెద్దలకు చేయవలసినది ఏకారం? - నమస్కారం

# ప్రేమ శీర్షికలు

ఎన్. ప్రభుదాసు, ఎస్.ఐ.హెచ్.30



ప్రియా! నేనొక ప్రేమికుడిని

నీ ప్రేమ కోసం

ప్రేమ పుస్తకంలోని పేజిని చించి ప్రేమలేఖ వ్రాసి

ప్రేమపావురాలద్వారా

ప్రమనగర్‌లోని

నీ ప్రేమాలయానికి పంపాను

నీవే నా ప్రేమ దేవతవు

నీకోసం ప్రేమయుద్ధం చేస్తా ప్రేమఖైదిగానైనా మారతాను

ప్రేమే నాప్రాణం అంటూ

నా ప్రేమకోరికను నీ ముందుంచుతున్నాను

మనం ప్రేమించి పెళ్ళాడి

ప్రేమా జిందాబాద్ అంటూ

ప్రేమదేశాన్ని స్థాపిద్దాం

# అందాల పోటీలు.

వై. సుధీర్ కుమార్. యన్.జెడ్.యఫ్.45

ఈ సమస్త సృష్టిలో అందానికి ప్రతీతక 'స్త్రీ'. అటువంటి స్త్రీలో అందాల పోటీలేమిటి? మన దేశవనితలు విశ్వసుందరులు, ప్రపంచ సుందరులు అయ్యారని గొప్పలు చెప్పుకొంటున్నాం గాని...... మన దేశవనితలు తమ అందాలను బహిరంగా ప్రదర్శించి ఈ కిరీటాల్ని పొందారని ఆలోచించటంలేదు. ఎందుకు ఈ విషయంలో మనం గర్వపడాలి? మన వాళ్లేమయినా 'రామర్ పిళ్లై' లా పెట్రోలు కనిపెట్టారా? లేదా డార్విన్‌లా ప్రకృతి వరణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారా? ఏ విషయంలో మనం ఇతరదేశాలకు సవాల్ విసరగలుగుతున్నాం. మన దేశం వనితల ద్వారా భారతమాత అందాలను బహిరంగం చేసి సభ్య సమాజం తలెత్తుకోకుండా చేస్తున్నాం. ఈ విధంగా చేస్తుంటే తల్లి భారతి కన్నీళ్ళు రాల్చటం తప్పమరేమీ చేయలేకపోతుంది.

అందానికి మరో పేరు అయిన 'స్త్రీ'తో అందాల పోటీల పేరుతో అత్యాచారమేమిటి? నలుగురి ముందు స్త్రీని నిలబెట్టి వారి సౌందర్యపు కొలతలకు బహుమతు లివ్వడమేమిటి? అనేక పురాణాలు, వేదాలు, ప్రబంధాలు ఘోషించే ఈ నేలపై ......... నలుగురిలో నారాయణ అన్న విధంగా అందాల పోటీల నిర్వహణ ఏమిటి? ఏ రాజ్యాంగంలో రాయబడి ఉంది స్త్రీతో వ్యాపారం చేయమని? ఏ ప్రజా నాయకుడు చెప్పాడు స్త్రీతో వ్యాపారం చేయమని? ధన వ్యామోహంలో పడి స్త్రీలు కూడా తమ జీవితాన్ని అత్యద్భుతంగా ....... పాడు చేసుకొంటున్నారు.

ఏ స్త్రీ కూడా తన అందానికి బహుమతి లీయమని అడగడం లేదు. కానీ పురుషుడు ఈ విధంగా కూడా స్త్రీ పై తనకు గల ఆధిపత్యాన్ని చాటుకొంటున్నాడు. ఇది అనాదినుండి వస్తున్న క్రమం. ఈ విశాల భారతదేశంలో స్త్రీ 'శీలానికి' ఎంతో ప్రాముఖ్యం ఉంది. అటువంటి స్త్రీ 'శీలాన్ని' కొంతమంది తమ స్వార్థం కోసం అమ్మకానికి పెడుతున్నారు. ఈ విధంగా చేయడం ద్వారా మన తల్లి భారతిని దేశనడిబొడ్డున ఉరితీసి తమ స్వార్థాన్ని చాటుకొంటున్నారు. శీలం పోయిన స్త్రీ బ్రతుకు చిరిగిన విస్తిరి లాంటిది అన్న నిజాన్ని మరచి ఈ విధంగా చేస్తున్నారు.

పురుషులతో పాటు మాకు అన్ని రంగాలలో సమానత కావాలని అనేక విప్లవాలు ఉద్యమాలు చేపట్టి విజయ పథంలో నడుస్తూన్న స్త్రీలు ......... ఇటువంటి పోటీలకు ఎందుకు తమ ఆసక్తిని వెల్లడిస్తున్నారో, అర్థం కావడం లేదు. కోరికల అశ్వాల మీద స్వారీ చేసే స్త్రీ కూడా ఈ అందాల పోటీలకు సహకరించబట్టే అవి నిర్విఘ్నంగా సాగిపోతున్నాయి. స్త్రీ తన నైతిక విలువలను, తనకు ఉన్న గతచరిత్రను మరచి డబ్బుకోసం, పేరు కోసం తన అందాన్ని బయట పెడుతున్నది. అయితే ఇలా బయట అందాలు ప్రదర్శించే 'స్త్రీ' ఉన్నంతకాలం ఈ అందాల పోటీలు ఎటువంటి ఆటంకాలు లేకుండా సాగిపోతాయి.

తల్లి కడుపు నుండి భూమిపై పడినప్పుడు నుండి ........ అనేక రూపాలలో సేవలందించే 'స్త్రీ' గూర్చి........ విశ్వసౌందర్యాన్ని సవాల్ చేసే పాలపుంతనైనా ఎదిరించే సత్తాగల 'స్త్రీ' గూర్చి ......... సిందూరాంబరం నుంచి రసాతలం వరకూ విస్తరించిన ప్రకృతినైనా శాసించగల స్త్రీ గూర్చి ఏనాడైతే పూర్తిగా అవగాహన చేసుకొంటామో ....... ఆనాడే ఈ అందాల పోటీలు ఆపడం జరుగుతుంది.

# భావ ప్రపంచం

ప్రియనేస్తమా!!

బండి. దుర్గాప్రసాద్,
III B.Sc., (Computer)DCP - 43.

నాలోని భావకుడు నిద్రలేస్తే ఈ ప్రపంచాన్నే మరచిపోయేవాణ్ని, బయటి ప్రపంచానికి పిరికివాడ్ని కావచ్చు, కానీ నా ప్రపంచంలో నేనే మహారాజును.

కానీ ....... ఈ ప్రపంచంలోని స్వార్థం నా చిన్ని ప్రపంచాన్ని నాశనంచేసి, నాలోని భావకుడిని గాయరచి, నావైపు హేళనగా చూస్తుంది. అపుడే నేను నా ప్రపంచం నుండి మెటీరియలిస్టిక్ ప్రపంచంలోకి ఊడిపడ్డాను.

ఈ ప్రపంచంలోకి తొంగి చూస్తే ఏముంది...... ఎక్కడ చూసినా స్వార్థం, రాజకీయం.

ఈ ప్రపంచం ఎంత స్వార్థమయమో తెలుసా? ప్రతివాడూ ఎదుటివాణ్ణ దోచుకోవాలన్న ఆలోచన.

మనిద్దరం కలసి తిరిగిననాడు ఈ ప్రపంచం ఎంతో పచ్చగా ఆహ్లాదకరంగా కన్పించింది...... కానీ ఇపుడు ఎక్కడ చూసినా అశాంతి, అలజడి, స్వార్థం, రాజకీయం...... ఇవన్నీ అపుడూ ఉన్నాయి, కానీ తేడా ఏమిటంటే మనం ఒకరి సమక్షంలో మరొకరం ప్రపంచంలోని బాధలన్నింటిని ఒకవైపుకు నెట్టి సుఖాల్ని కామించాం! ఎవడూ తన చెలికి స్వార్థం, రాజకీయం అంటూ లేఖ వ్రాయడేమో కదూ? కానీ నేనిలా వ్రాసినా నవ్వుకోవని తెలుసు.

ఇక్కడ ఎవడిపనివాడు చేసుకుంటున్నాడు. ఎవడి కుటుంబం వాడిది. ఎవడి పిల్లల కోసం వాడు కష్టపడుతుంటాడు.

కుటుంబం, భార్య, బిడ్డలు, బంధుత్వం ....... ఇన్ని బంధాలు మనిషిని కదలకుండా చేస్తాయేమో! అందుకే వాళ్ళు ఆలోచనలను కోల్పోతున్నారు. యంత్రాల్లా పనిచేస్తున్నారు. మరి ఇక్కడ నా ఘోష పట్టించుకొనేదెవరు? చివరికి ఆలోచిస్తే, నా బాధ అర్థం చేసుకోగల పరిజ్ఞానం నీ ఒక్కదానికే ఉందని వ్రాస్తున్నాను! నా గురించంటావా! నా గురించి నాకంటే నీకే ఎక్కువ తెలుసు! నా ఆలోచనలను, మనసును చదివిన దానివి. నాకు ఈ ప్రపంచాన్ని బాగుచెయ్యాలనే, స్వార్థం దుమ్ముదులపాలనే ఆలోచన లేదు.

ఈ వేగమయ జీవితంలో ఏ ఒక్కడైనా రోజుకు, కనీసం సంవత్సరానికి ఒక్కసారైనా ఆత్మవిమర్శ చేసుకుంటున్నాడా?

ఎందుకు వారి జీవితం ఇలా యాంత్రికంగా మారిపోతుంది? దేనికోసం వారి తాపత్రయం? ...... మనిషి తయారు చేసిన నోట్లకట్టలకు వాడే బానిస అయిపోతున్నాడేమో ....... ఏమో...... వారి ఆశకు ఆకాశమే హద్దా? ........ రేపు చనిపోతానని తెలిసినవాడికి సైతం ఇంకా బ్రతకాలని ఆశ ......... పరీక్షలో 90 మార్కులు సాధించినా నూరు శాతం సాధించాలనే ఆశ ....... ఆశ, అది మనిషిని ముందుకు నడిపిస్తుంది. సమాజాన్ని నడిపిస్తుంది. కానీ కోట్లకు పడగలెత్తిన హర్షద్ అన్ని బ్యాంకుల్ని ఎందుకోదోచాడు? అతనిదీ ఆశేనేమో ....... ఆశే ....... కానీ అత్యాశ .......... దురాశ ......... అదే అతన్ని కుప్పకూల్చింది.

మనదేశంలో పదివేలమందికిపైగా బాలకార్మికులు తమ బాల్యాన్ని కోల్పోతున్నారని సర్వేలు చూసి మనం సానుభూతి చూపుతున్నాం. కానీ మన మధ్య, ప్రతి కుటుంబంలోనూ సానుభూతికి కూడా నోచుకోకుండా తమ బాల్యాన్ని ఎంతమంది కోల్పోతున్నారో తెలుసా!

ఇంగ్లీషు చదువుల పేరుతో, బండెడు పుస్తకాల్ని భుజాన వేసి ఎంతమంది తల్లిదండ్రులు చిన్నారుల బాల్యాన్ని నరకప్రాయం చేస్తున్నారో తెలుసా!

వాళ్ళకు కంప్యూటర్‌లు, టి.వి.లు తప్ప, పిట్టకథలు, జోలపాటలు తెలియవు.

లెక్కలు, ఎక్కాలు తప్ప, దాగుడుమూతలు, ఆటలుపాటలు తెలియవు. పుస్తకాలు తప్ప కథలు, కవిత్వాలు తెలియవు.

విజ్ఞానం మనజీవితాల్లోకే కాదు, వాళ్ళ జీవితాల్లోకే ప్రవేశించి జీవితాల్ని యాంత్రికంగా మార్చింది.

మనం సంక్రాంతుల్ని, ఉగాదుల్నీ మరచిపోతున్నాం......

వాల్మీకీల్ని, జాషువాల్నీ మర్చిపోతున్నాం......మహాకవులని మరచిపోతున్నాం....... మనం కేవలం 'బ్రతుకుతున్నాం' అంటే, బ్రతకడానికి, జీవించడానికీ చాలా తేడా ఉంది.

మనిషి అట్టడుగు పొరల్లో నిద్రించాల్సిన రాక్షసత్వం ఎందుకు మానవత్వాన్ని చంపివేస్తుంది?

మనిషి నిర్మించుకొన్న కుల, మతాలు వాడికే ఎందుకు ప్రతిబంధకాలుగా మారాయి?

ప్రపంచాన్నంతా గుప్పిటలో చూపించగలగిన విజ్ఞానం సాధించినా.....

ఎందుకు ఇంకా ఈనాటికి ఇపుడు చుండూరులాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఏమిటీ గోల అనుకుంటున్నావా? ఈ ప్రపంచాన్నంతా ఒకే కోణంలో చూసిన నాకు Realise అయితే, అన్యాయం, త్యాగం, స్వార్థం ......... అన్నీ కన్పిస్తున్నాయి.

ప్రతివాడి ఆలోచనలు అంతరిక్షంలోకి దూసుకుపోతుంటాయి, కానీ తమ ప్రక్కనే ఆకలితో మలమలలాడి శోషతో పడిన దీనుడు గుర్తుకురాడు. ఈ పిరికివాడికి ఇన్నీ ఆలోచనలా! అని ఆశ్చర్యపోతున్నారా! నేను పిరికివాణ్ణి కాదు, నా భావాలు చెప్పలేని మూగవాణ్ణి మరి నీ ప్రేమలో ఎందుకు ఓడానంటావా?

నీ సుదూర ప్రయాణపు జీవన నౌకలో ఈ చిరుదీపాన్నుంచి, చివరిదాకా ప్రయాణిపంచేయలేవు..... మధ్యలోనే ఒంటరిగా చీకటిలో మిగిలిపోతావు. అందుకే, నీ జీవితం సుఖంగా ఉండాలని ఇలా చేశాను. నీతో అపుడే చెబితే త్యాగమనేదానివేమో! ......... కానీ ఇది త్యాగం కాదు........ నా ధర్మం, నా స్నేహితురాలికి నేను చేయవలసిన న్యాయం. నా రోగానికి ఈ డాక్టర్లు ఏ పేరు పెట్టారో నాకు గుర్తు లేదు, అదేమైతేనేంగాని, ఈచుట్టూ ఉన్న జనాలు మాత్రం రాబందుల్లా నాకేసి చూస్తున్నారు! రేపు చావబోయే వీడికి ఈ ప్రపంచం గోల ఎందుకో అంటూ విచిత్రంగా చూస్తున్నారు. నా మీద సానుభూతి చూపిస్తున్నారు! ఎందుకు నా మీద సానుభూతి చూపడం ........ నేను చనిపోతానని నాకే బాధ లేదు, నా బాధల్లా ఈ జనాల మీదే ........ వెర్రిజనం ......తాము ఓట్లేసి గెలిపించిన నాయకులు కోట్లకు కోట్లు నొక్కుతున్నా అడగలేనివాళ్ళు, పన్నుల పేరుతో వీళ్ళను పీక్కుతింటున్నా నోరు మెదపలేని వీళ్ళు నా మీద సానుభూతి చూపటానికి అర్హులా.....? తమ మీద తామే సానుభూతి చూపుకోవాలి.

వాళ్ళు బ్రతికనన్నాళ్ళు భయంతో అడుగడుగునా అధైర్యంతో చచ్చినశవాల్లా బ్రతుకుతున్నారు....... నేనే నయం...... బ్రతికనంత కాలం ఈ ప్రపంచంలో ఏ బాధకూ భయపడలేదు. నా ఊహా ప్రపంచంలో ఉన్నపుడు నాలోని భావుకత్వం అనుక్షణం నాకు ప్రేరణనిస్తూ నన్ను సంతోష పరిచేది.

కానీ ఈ మెటీరియలిస్టిక్ ప్రపంచంలోని అన్యాయం నన్ను ప్రతిక్షణం బాధపెడుతుంది.

అయినా నేను ఊహాలోకంలో విహరించే "కృష్ణశాస్త్రి"లా కాకుండా, అన్యాయాన్ని దుమ్మెత్తిపోసే 'శ్రీశ్రీ'లా ఇప్పటినుంచి పోరాడుతాను. నీ సమాధానం కోసం ఎదురుచూస్తూ,

నీ స్నేహరూపం,

మహర్షి.

# ఎటు వెళ్ళిపోతున్నాం, మనం?

మౌలాలీఖాన్ (ఎమ్.ఎ) ఫైనల్

ఇటీవల కోనసీమలో జరిగిన ఘోరం మనం ఏనాటికి మరువలేము. ఎంతమంది ప్రాణాలు బలిగొన్నది పెనుతుపాన్. ఎంతమంది పిల్లలు అనాథలు అయ్యారు. ఎన్ని శవాలు కుళ్ళిపోయి దీనాతి దీనంగా ఎదురుచూశాయి. ఇవి అన్నియు చూస్తుంటే మానవ జీవితం అంటే విసుగు, భయం కలుగుతున్నాయి. అసలు జీవితం అంటే ఏమిటి? అంతా బంధాల మయం. ఈ బంధాలు అనుబంధాలు శాశ్వతమైనవా! లేక అశాశ్వతమైనవా! దీనికి సమాధానం జీవితం అంతు తెలియని ఆకాశం వంటిది. మనకు కనిపించేది అంతా అభూత కల్పన. ఈ ప్రపంచములో ఏది శాశ్వతమైనది? "Nothing is Certain in this world". ఉదాహరణకు ఒక కుటుంబం యొక్క పరిస్థితులు గమనిస్తే తెలుస్తుంది. అశాశ్వతమైన వాటికోసం మన మధ్య జరిగే జాతి సంఘర్షణ. నైతికంగా మానవుడు ఎంత దిగజారినాడు. తల్లి తండ్రి ఎవరు? ఎంత కాలం మనతో ఉంటారు. మన బాధలలో, సుఖాలలో సమభాగం పంచుకుంటారా? అలాగే బిడ్డలు ప్రవర్తిస్తారా! ఎవరూ అలా ప్రవర్తించరు. ఎందుకంటే మన ప్రపంచ పరిస్థితులు అలా ఉన్నాయి. ఐహిక సుఖాలకు అలవాటు పడిన వాళ్ళు అవకాశం ఉన్నంత వరకు మంచిగా ప్రవర్తిస్తారు. ఆ తరువాత ఎవరి దారి వారిది.

క్షణ క్షణం నైతిక విలువలు దిగజారుతున్న ఈ రోజులలో ఒకరికొకరు తోడు - నీడగా ఉండటం అనేది అసాధ్యమైన విషయం. పరిస్థితులు మారుతున్నాయి. వాటితో బాటుగా మనిషి పెరుగుదల అయోమయంగా ఉంది. కాని మానసికంగా ఎంతో క్రిందికి దిగజారి నీరశించి పోతున్నారు. అలాంటి వాళ్ళకు మానసిక ధైర్యాన్ని ఇచ్చి వారి కష్టసుఖాలలో పాలు పంచుకున్ననాడే సమాజం యొక్క పరిస్థితులు సరియైన కొలిక్కిరావు. ప్రస్తుతం ఏది ముఖ్యం అనటం కన్నా నవ సమాజానికి ఏది అవసరం అనేది అత్యావశ్యకం. దేనిని తేలికగా తీసిపారేయరాదు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి అభిప్రాయాలకు విలువ ఇస్తూ ఉన్ననాడే నిజమైన మార్పు అందరిలో వస్తుంది.

తాత్కాలికమైన ఈ మున్నాళ్ళ జీవితం కోసం ఎందరో ఎన్నో దారులు వెతుకుతున్నారు. చివరకు సాధించేది ఏమిటి? అంటే ఏమి లేదు. ఈర్ష్య, అసూయ, ద్వేషాలు పెరిగి పోయి ఒకరి జీవితాన్ని మరొకరు మధ్యలోనే ముగించుకుంటున్నారు. ఒకే తల్లి కడుపున పుట్టిన ఇద్దరు అన్నదమ్ముల మధ్య వ్యత్యాసం ఎంతో ఉంది. దీనిని బట్టి ఎవరు నిస్వార్థంగా ఉండరు అనేది తెలిసిపోతుంది. ప్రేమ అనురాగాలు కరువైనపుడు జీవితానికి అర్థం ఉండదు. ప్రతిచిన్న విషయంలో సరియైన గుణం ఉన్ననాడే మానవుడు పరిపూర్ణంగా జీవించగలడు.

మన నిజ జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొంటు ఉంటాము. ఎవరు ఏ విషయాన్ని ధైర్యంగా ఎదుర్కొనే స్థితిలో లేరు. ప్రతి విషయంలోను సంకుచితమైన అభిప్రాయాలు కలిగి, ఎదుటి మనిషి యొక్క మనోధైర్యాన్ని కించపరచే విధంగా మన సమాజంలో జీవిస్తున్న ప్రజలు. మారుతున్న పరిస్థితులలో జీవితానికి పరిపూర్ణ అర్థం ఏనాడో సమసిపోయింది. వ్యక్తిగత విషయాలకు తావులేదు. తాను జీవిస్తున్న జీవిత ప్రపంచము అందరు బ్రతకటానికి అవకాశం కల్పించలేక పోతున్నది మన నవ నాగరికత. జీవితాన్ని జీవితంగా చూడలేని వాళ్ళు సహృదయం లేనివాళ్ళు. ఎలా అంటే సాహిత్యాన్ని - సాహిత్యంగానే చూడాలి గాని, సాహిత్యంలోని బూతు పదాలకు విపరీత అర్థాలతో రాచి రంపనా పెట్టుకూడదు. మన సమాజంలోని విభిన్న పరిస్థితులు మనిషిలోని స్వార్థ పూరిత భావాలను పెల్లుబికేటట్లు చేస్తున్నాయి. ప్రస్తుత కాలంలో మానవ జీవితానికి అసలు అర్థం లేకుండాపోతుంది. గతకాలం సరిగ్గా ఆలోచిస్తే అనాటి మధుర స్మృతులు మనలను నిద్ర పోనివ్వవు. అంటే మనం ప్రస్తుతం జీవిస్తున్న పరిస్థితులు కన్నా ఆనాటి పరిస్థితులు ఎంతో మేలు అనిపిస్తుంది. సమాజంలో జరుగుతున్న విపరీత మార్పుల వలన సాధారణ మానవుడు జీవించలేకపోతున్నాడు. సాంఘీకంగా, ఆర్థికంగా వస్తున్న మార్పులు దేశ ప్రగతిని మార్చివేస్తున్నాయి. ఒక వైపు విజ్ఞానం పెరిగి మనిషి ఎదుగుతున్నాడు అనుకుంటే, అదే సమయంలో మానవుని అంతులేని కోర్కెల కారణంగా అంతకన్న వేగంగా తన నాశనానికి తానే కారణం అవుతున్నాడు. మనిషి జీవన మనుగడ కొసం పోరాటంలో ఎన్నో అవాంతరాలు ఏర్పడి, మానవుని స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కరువై దిక్కు తెలియని పరిస్థితిలో అలమటిస్తున్నాడు.

చివరకు ఈ భేదాలన్నీ సమసిపోయి అందరూ సమానమనే స్థాయిలో ఎవరికి, ఎటువంటి అసౌకర్య పరిస్థితులు కలగకుండా మానవ జీవితానికి మానసికంగా, శారీరకంగా స్వేచ్ఛ కలిగేది ఎప్పుడు? మానవ జీవితానికి పరిపూర్ణమైన స్వాతంత్ర్యం వచ్చి నిజమైన అర్థం వచ్చేది ఎప్పుడు? అంతవరకు మానవ జీవితం అనే మాటకు విలువ లేక అంధకార బంధురమై కొట్టుమిట్టాడుతుంది. పై విషయాలన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఆలోచిస్తే 'ఎటు వెళ్ళిపోతున్నాం, మనం' అనిపిస్తుంది.

# తల్లి ప్రేమ

అహోరాత్రులు కష్టపడి శ్రమతో నవమాసాలు మోసి ప్రసవ వేదనను భరిస్తుంది తల్లి! అంతేకాక అంతటితో ఆ తల్లి భారం అయిపోలేదు! ఆ బిడ్డ కోసం, తపన, ఆరాటం, అంతా, ఇంతా కాదు.

దానిని ఏ మాటలో వర్ణించాలి? ......

ఆమె పడే వేదనా భారాన్ని చూస్తే కన్నీరు కార్చనివారెవరు?......

తల్లి తన ప్రేమను అంతటితో సరిపెట్టదు! పుట్టిన బిడ్డను,

ఎంతో ఉదారమైన మనస్సుతో ప్రేమించి, ఆదరించి, పెంచి

పెద్దవాడిని చేస్తుంది తల్లి! బాల్యం నుండి తాను బ్రతికినంతకాలం

ఆమె తన కనురెప్పలా తన ప్రాణంతో సమానంగా "చెట్టుకు వేరు" లా

చూసుకుంటుంది అమ్మ! అందుకే కాబోలు పుట్టిన ప్రతి బిడ్డ

తాను మొదట నేర్చుకొనే మాట "అమ్మా! అమ్మా!" .....

అనే మాటే! ...... అంతేకాదు

ఎంత చిన్న దెబ్బ తగిలినా ముందుగా అనేది "అమ్మా' ' అనే కదా!

అంటే ప్రతి దానికి "అమ్మా" అను దినమే ముందు మాట!

తన బిడ్డకు బాల్యంలో ఎంతో ప్రేమతో

గోరు ముద్దలు తినిపిస్తూ, ఆకాశంలో చంద్రుని చూపిస్తుంటే తల్లి

ప్రేమ ఎంతో కన్పిస్తుంది! ఏ తల్లయినా తన కుమారుడు

చెడుగా మారుతుంటే సహించలేక పైపైకి తిడుతుందే కాని,

అంతరంగంలో చాలా బాధపడుతుంది!....

అయ్యో అనవసరంగా తిట్టానే అని చాలా బాధపడుతూ ఉంటుంది!

తన బిడ్డల తప్పులను తన ప్రేమ చేత కప్పిపుచ్చుతుంది!......

తన బిడ్డను గొప్ప ప్రయోజకుడిని చేయాలని తహతహలాడుతుంది.

కారణం ఆ బిడ్డ మీద ఉన్న అనురాగమేకదా!

"అందుకే ఇలా అంటాను"

ఎవరు రాయగలరు "అమ్మా' అను మాటకన్నా తీయని వాక్యం! కావ్యం!

ఎవరు పాడగలరు "అమ్మ" అమ్మ అనురాగం కన్నా తీయని రాగం!

"అమ్మాగా ఆదిస్వరం పలుకుచున్న మాటకి"

అంతేకాకుండా తన ప్రేగు తెంచుకొని పుట్టిన బిడ్డకోసం తాను తినడం మాని ఆ బిడ్డకు పెడుతుంది! అటు తరువాత తాను అనుకొంటుంది

బిడ్డ ఏడ్పును వినగానే ఎంతో ఆప్యాయతతో వచ్చి "జోలపాట"

పాడి, బుజ్జగించి, నిద్రబుచ్చుతుంది! అందుకే అంటారు

"అమ్మ ప్రత్యక్షదైవం" అని

ఇలా, ఎన్నెన్నో విధాలుగా తన ప్రేమను ఆ బిడ్డ మీద కురిపిస్తుంది అందుకే "తల్లిని మించిన దైవం లేదంటారు.

ప్రియసోదరులారా! అమ్మను గౌరవించి అమ్మమాట, అమ్మకనే కలలు పండించి అమ్మకు విధేయులుగా జీవిస్తారని నా ఆకాంక్ష, ఆశ.

ఇట్లు,

మీ సహోదరుడు,

**యస్. జయరాజ్** టి.హెచ్.81

(బ్రిట్టో - హాల్).

# ధ్యానము

సి.హెచ్. లక్ష్మీస్మిత, యన్.బి:39.

అనంత ఆనందాన్ని మనకు ప్రసాదించే మార్గము ధ్యానము

ధ్యానము అంటే ఏమిటి?

ప్రకృతికి బానిసలుగా ఉండు తత్త్వమును ప్రతిఘటించుటకు దోహదం చేయు శక్తియే ధ్యానము. ధ్యానమును పొందుటకు మనసును స్వాధీనంలో ఉంచుకోవాలి. మనస్సు ఒక సరస్సు వంటిది. దానిలో వేసే ప్రతి రాయీ తరంగాలను రేపుతుంది. ఈ తరంగాలు మనమేమిటో మనల్ని చూడనివ్వవు. పూర్ణ చంద్రబింబం సరస్సులోని నీళ్ళలో ప్రతిబింబింపబడుతుంది. కాని నీటిపై పొర సరిగ్గా లేనందున ఆ ప్రతిబింబం స్పష్టంగా అగుపించదు. ప్రకృతి ఆ తరంగాలను లేవనీయకుండా ప్రశాంతంగా ఉంచినట్లయితే కొంతకాలానికి మనమేమిటో మనకు తెలుస్తుంది. భగవంతుడు ఇంతకు ముందే అచట ఉన్నాడు. కాని మనస్సు అల్లకల్లోలంగా ఉండి ఎల్లప్పుడు ఇంద్రియముల వెంట పరిగెడుతున్నది. ఈ క్షణంలో నేను బాగానే ఉన్నాననుకొని దైవంపై ధ్యానం చేస్తాను. హఠాత్తుగా నా మనస్సు అమెరికా వెళుతుంది. అచ్చట నుంచి దాన్ని లాగితే మరొక నిమిషంలో లండను వెళుతుంది. ఈ అలలను ధ్యానశక్తి ద్వారా నిరోధించాలి.

ప్రార్థనలు, కర్మకలాపములు ఇతర విధములైన పూజలు యివన్నీ ధ్యానము యొక్క ప్రాథమిక స్థితులు మాత్రమే. ప్రార్థన చేస్తూ ఏదో ఒకటి నివేదన చేస్తాం. ఒక సిద్ధాంతం ప్రకారము ప్రతి ఒక్కటి ఆధ్యాత్మిక శక్తిని జాగృతం చేస్తుంది. కొన్ని పుష్పములు, ప్రతిమలు దేవాలయములు. హారతి ఇచ్చుటకు ఉపయోగించే దీపారాధనలు ఇత్యాదులు అధ్యాత్మిక దృక్పథమునకు మనస్సును చేరుస్తాయి. కానీ ఆ దృక్పథము మరెచ్చట లేదు, మానవుని ఆత్మలోనే ఉన్నది. మనుష్యులంతా ఇది చేస్తూనే ఉన్నారు. కానీ వారు తెలియకుండా దేనిని చేస్తున్నారో, అదే ధ్యానము యొక్క శక్తి.

నెమ్మదిగా క్రమక్రమంగా మనకిమనం తర్ఫీదు ఇచ్చుకోవాలి. ఇది ఒక రోజుతో అయ్యే పనికాదు. కొన్ని సంవత్సరాలు పట్టవచ్చు. పర్వాలేదు. కొద్ది కొద్దిగా మనం గ్రహించగలుగుతాము. మనం అనుభూతి చెందటం ప్రారంభించి నిజమైన వస్తువులన్ని పొందగలుగుతాము. వాటిని మన నుంచి ఎవరూ తీసుకుని వెళ్ళలేరు. నాశనం చేయలేరు. అంతేకాదు ఆ ఆనందాన్ని ఏ విషాదమూ ఎన్నడూ కప్పివేయలేదు.

# ప్రాణస్నేహితుడు

యస్.యస్. విజయమోహన్, యన్.జెడ్ - 7.

ప్రాణస్నేహితుడు అంటె, ఎవరివద్ద అయితే నువ్వునువ్వుగా ఉండటానికి ధైర్యంచేస్తావో అతడే ప్రాణస్నేహితుడు. నీవు నీవుగా అతడితో ఉండడం వలన అతడు నీ ఆత్మను సైతం క్షుణ్ణంగా చదువగలడు. నీవు ఎల్లప్పుడు మంచిగా, సదా పై స్థాయిలో ఉండాలని మాత్రమే కాంక్షిస్తాడు కాని నీకు చెడు జరగాలని మాత్రం కలలోనయినా కాంక్షించడు.

నీవు నీ ప్రాణ స్నేహితుడి వద్ద ఉన్నపుడు నువ్వ అనుభవించే ఆనందం. అన్యాయంగా జైలుశిక్ష అనుభవించే వ్యక్తి నిర్దోషిగా గుర్తించి విడుదల చేసినపుడు అతడికి కలిగే ఆనందం కంటే ఎక్కువ ఉంటుంది. నువ్వు అతడితో మాట్లాడేటప్పుడు తప్పు మాట్లాడుతానేమో అని భయపడనవసరం లేదు. నీకు తోచింది, నీకు నచ్చినది నీవు చెప్పవచ్చు. అతడు నిన్ను తప్పుగా అర్థం చేసుకోకపోవడం కాకుండా ఇతరులు నిన్ను తప్పుగా అర్థం చేసుకోకుండా కాపాడుతాడు. నీవు అతడితో ఏ రహస్యాలయినా చర్చించవచ్చు. నీ బాధల సంతోషాలు పంచుకోవచ్చు. ఈ విషయాలు ఇతరులకు చెపుతాడేమో అని నువ్వు జాగ్రత్తపడవలసిన అవసరం లేదు. అతడిని పట్టించుకొనవలసిన అవసరం లేదు ఎందుకంటే అతడి నుంచి మనకు మంచేగాని చెడు జరిగే అవకాశం లేదు.

అతడు నిన్ను నిన్నుగా చూస్తాడు కనుక, నిన్ను అర్థం చేసుకుంటాడు, నిన్ను తెలుసుకుంటాడు మరియు ప్రేమిస్తాడు.

అందుకే అతడు ప్రాణస్నేహితుడు.

# నిరీక్షణ

ఆంటోని జార్జి, యన్.ఇ.పి.37

సమయం పన్నెండు కావస్తోంది. ఆరుబయట వెన్నెల కాస్తోంది. ఎంతో ప్రశాంతముగా, నిశబ్దము కూడా నిశబ్దముగా ఉన్నది. పగలంతా కష్టపడి అలసిపోయిన పక్షులన్నీ తమ గూట్లో హాయిగా నిదురిస్తున్నాయి. చిరు చల్లని గాలుల స్వైరవిహారం చేస్తున్నాయి. కీటకాలు ధ్వనులు ఆ నిశబ్దతకు భంగం కలుగజేస్తున్నట్లుగా ఉన్నది. చాలా మంచుగా ఉన్నందువలననే కాబోలు కనీసం ప్రయాణికులు కూడా కానరావడం లేదు. ఆ చిరుగాలికి చెట్లన్నీ కదలాడుతున్నాయి. ఎంతో కష్టాలను బాధలను అనుభవించే వారికి ఓదార్పును ఇచ్చే ఆచల్లని రేయి ఒడిలో అందరూ గాఢ నిద్రలో ఉన్నారు.

కాని దూరంగా ఉన్న ఒక ఇంట్లో మాత్రం దీపం వెలుగుతూనే ఉన్నది. గాలికి ఆ ఇంటి కిటికీల చప్పుడు వినిపిస్తున్నాయి. ఆ ఇంట్లోని ఒక చిన్న గదిలో మౌనముగా మోకాళ్ళపై తలవాల్చి కన్నీరుమున్నీరుగా విలపిస్తూ కూర్చొనిఉన్న ఒక నిర్భాగ్యురాలిని మాత్రం ఆ చల్లని రేయి నిదురబుచ్చలేకపోయింది. ఆ రేయి నిశబ్దతకు ఆమె మౌనం కూడా తోడై ఒక విషాద గాథను వ్యక్తపరుస్తూ ఉన్నది. ఆమె ముఖములోని ఆతురత ఎవరికోసమో నిరీక్షిస్తున్నట్లుగా ఉన్నది. హృదయమంతా ఆ వ్యక్తినే నింపుకొని, తన్ను తానే మరచిపోయి, తన గురించి తాను ఎంతగా పట్టించు కొంటున్నదో, అందవిహీనమై విరబోసియున్న ఆమె శిరోజాలే చెబుతున్నాయి. పాలిపోయిన ఆమె ముఖములోని సౌందర్యం, యవ్వనం మూగబోయిన తన ప్రేమను ప్రతిబింబిస్తూ, ఎన్నటికైనా, తన బావ తిరిగి వస్తాడు అనే ఆమె ప్రగాఢ నమ్మకానికి సాక్ష్యం పలుకుతున్నాయి. కలువ - రేకుల వలె ఉండెడి ఆమె కన్నులు, ఎన్నో రోజులుగా నిద్రాహారాలకు దూరమై ఉన్న ఆమె నిరీక్షణకు బలై అందవిహీనమయ్యాయి. హృదయాలనే దోచే విధంగా ఉండెడి ఆమె అమాయకత్వపు చూపులు, ఇపుడు జాలికలిగించే విషాదపు చూపులుగా మారాయి. ఏదో ఒక శబ్దము విని బావ వచ్చాడని భ్రమతో ఎన్నో మారులు తలుపు తెరచి నిరాశకు గురైనా, ఆమె తన నమ్మకాన్ని మాత్రం కోల్పోలేదు. ''ఒసే! యుద్ధంలో చచ్చిపోయిన నీ బావ ఎలా తిరిగి వస్తాడే? అది నీ పిచ్చిగానీ!' ' అనే ఇరుగుపొరుగు వారి బాకులవంటి మాటలు జ్ఞప్తికి వచ్చి ఆమె హృదయాన్ని పొడుస్తూ మరింత దుఃఖపెడుతున్నా యదార్థమును మరపించే విధంగా ఆమె నిరీక్షణ మాత్రం ఆగలేదు. "ఈ రోజు కాకపోయినా రేపైనా వస్తాడు, నన్ను చేసుకొంటాడు", అనే ఆమె పిచ్చి నమ్మకాన్ని చూసి జాలిపడని హృదయం ఒకటైనా ఉంటుందా? నీ గుండెభారం తగ్గితే చాలంటూ ఆమె కంటి నుండి రాలిపోతూ ఉన్న కన్నీటి చుక్కలే, తోడెవరూ లేని ఆమెకు తోడై ఓదార్చసాగాయి. విషాదపు ఛాయలచే కప్పబడిన ఆమె హృదయం, మమతానురాగాలను ఎందుకు సృష్టించావని భగవంతుణ్ణే నిలదీసి అడగసాగింది.

చల్లని వెన్నలను కురిపిస్తూ ఉన్న ఆ చంద్రునిలో బావరూపాన్ని చూస్తూ అతనితో గడిపిన మధుర క్షణాలను గుర్తుకు తెస్తూ మళ్ళీ దుఃఖసాగరంలో మునిగిపోయింది. ఏడ్చి ఏడ్చి చివరికి కళ్ళలో కన్నీళ్ళే కరువయ్యాయి. అంతలో ఎవరో తలుపు తట్టారు. వెంటనే ఆమె తలపైకెత్తి చూసి అది కూడా తన భ్రమే అనుకొని నిరాశతో తలవాల్చింది. మళ్ళీ ఆ శబ్దం వినబడేసరికి ఆమె ఎంతో ఆతృతతో తలుపు వైపు పరుగుతీసి అక్కడే ఆగిపోయింది. "ఆ వ్యక్తి కూడా నా బావ కాకపోతే"? అనే ప్రశ్న మనసులో మెదిలింది. కాని చివరికి మిగిలిన తన ధైర్యాన్నంతా కూడగట్టుకొని మెల్లగా తలుపు తెరచింది. అంతే. ఇన్నాళ్ళుగా ఎవరికోసమైతే తాను నిరీక్షించిందో, ఎవరికోసమైతే తన అణువణువునూ అర్పించుకొన్నదో, ఎవరికోసమైతే నిద్రాహారాలు మాని వేచిఉన్నదో, ఎవరినైతే తన హృదయములో నింపుకొన్నదో, ఎవరికోసమై తాను మనోవ్యధను అనుభవించిందో, అతనే, తన బావే ...... ఇది కలయో నిజమో తెల్చుకోలేక నిశ్చలముగా ఉండి పోయింది. "స్నేహ!" అనే బావ పిలుపుకు ఉలిక్కిపడి అంతటితో ఆగకుండా అతన్ని గట్టిగా కౌగిలించుకొని విలవిలా ఏడ్చింది. ఇన్ని రోజులుగా తాను పడిన పాట్లను పీడకలలా భావించి వాటిని ఆ క్షణములోనే మరచిపోయింది. "ఏయ్! నిన్ను చాలా బాధపెట్టాను కదూ ? నన్ను క్షమించు. నేను మరణించినట్లుగా వినికూడా నా కొరకు వేచిఉన్న నిన్ను ఈ స్థితిలో చూస్తుంటే ఓదార్చి ఓదార్చాలని ఉంది. ఇకనుండి నీకు ఎలాంటి కష్టాలు ఉండబోవు. రా......మన ఇంటికి వెళ్దాం", అనే బావ మాటలను విని ఆమె ఆనందానికి ఇక హద్దులే లేవు. తన బావ శత్రుసైనికులను ఎలా హతమార్చాడో ఆ గాథను వింటూ, తియ్యని అనుభూతులను తిరిగి తెచ్చిన ఆ వెన్నెల రాత్రిలో అతని భుజాలపై వాలి ఇంటివైపు నడక సాగించింది.

# ఆంధ్రసాహితీ భారతికి దుష్టగ్రహణం

యం. రవిశంకర్, డి.ఇ.టి - 14.

సాహితీ విద్య ఒక వరము. దాన్ని అనుభవించి అనుభవింపచేసేవాడే గొప్పకవి. విద్య, ధనం ఒకే చోట స్థిరంగా ఉండవు అని ఒక నానుడి ఉన్నది. కాని ఈనాడు సాహితీవేత్తలు దీనిని ఖండించి విద్యాలక్ష్మిని, ధనలక్ష్మిని తమ తమ గుప్పిట్లో నిలుప గలుగుతున్నారు. అటువంటి వారి గమ్యం గమనార్హం.

తెనాలి రామలింగడు ఆ రెండు కోరబట్టే "వికటకవి' ' అయిన రీతి మనకు తెలుసు. తెలుగు భాష ఒక ప్రక్క ఆంగ్ల ధోరణులతో విలపిస్తుంటే మరొక ప్రక్క ఈ వికట కవీశ్వరులతో శుష్కిస్తున్నది. ఈ 'వికటకవీశ్వరుల' బూతు ధోరణులు సమాజంపై, సమాజంలో వ్యక్తులపై ఎంతైనా ఉంది.

"దేశభాషలందు తెలుగు లెస్స" అని ఆనాటి శ్రీకృష్ణదేవరాయలు గర్విస్తే తమ బూతు రచనలతో తెలుగు సాహితీ భారతిని తప్పుదోవ పట్టించి అంగడిలో 'వెల' కోసం కాచుకూర్చుంటున్నారు లక్ష్మీ దాసులు నేడు.

ఈనాడు సాహిత్యరచన అలవోకగా జరుగుచున్నది. ఆ సాహిత్యంలో అశ్లీలభావాలు, వికృతపద ప్రయోగాలు భాషను పెడదారి పట్టిస్తున్నాయి. ముఖ్యంగా మనకు ఈ దుష్ట సాహిత్యం 'చలన - చిత్రరంగ,సాహితీ కారులలోను' , 'నవీన నవలా, కవితా' మొదలైన రచనల్లో తఱచు గోచరిస్తూ ఉంటుంది.

పూర్వం సినీ సాహిత్యం పదిమంది ముందు పాడడానికి ఆనందముగా ఉండేది. వినే వాని మనస్సులో కొన్ని ఏళ్ళతరబడి ఆ సాహితీరచన మారుమ్రోగుతుండేది. కాని నేడు తెరపై గానపరంగా, సంగీతపరంగా నటీనటులు హావభావముల పరంగా తప్పితే ఆ సాహిత్యం నోటితో పది్మంది ఆనందంగా ఆలపించటానికి నేడు మనం నోచుకోవటం లేదు. అసలకు ఆ సాహితీ రచన మనస్సుకు చేరితే కదా! ఇంకొకరికి రుచి చూపించేది. "మనస్సు బూతు, ఆలోచన బూతు, రచన బూతు దానితో సర్వసాహితీ సృష్టి బూతుమయం".

ఆనాడు కొన్ని 'సినీగీతాల' సాహిత్యాన్ని మచ్చునకు చూస్తే అలనాటి గీతరచనా వైభవం ఇంకా నేటి ప్రజల నాలుకలపై జీవించిఉంది అని చెప్పవచ్చు.

"భారతమాతకు జేజేలు బంగరు భూమికి జేజేలు' ' .........

"దేశంబు మారిందోయ్, కాలంబు మారిందోయ్" .......

"శాంతి దూతగా వెలసిన బాపు

జాతి రత్నమై వెలిగిన నెహ్రూ

విప్లవ వీరుల వీరమాతలు

ముద్దుబిడ్డలై మురిసిన భూమి" ..........

"జననీ జన్మ భూమిచ్ఛ, స్వర్గ దపి గరీయసి".........

"లేచింది, నిద్రలేచింది మహిళాలోకం"........

"మనిషి బ్రతుకింతే, మనసు గతి అంతే

మనసున్న మనిషికి సుఖములేదంతే" .......

"చేతిలో చెయ్యేసి చెప్పు బావ

చెప్పు కొన్న ఊసులు, వ్రాసుకొన్న బాసలు చెరిగిపోవని"......

మొదలైన గీతముల రచనలు, నాటి రచయితలు ప్రజల మనస్సులలో స్థిరరూపాలు, ఈ సాహితీరచనలో కరుణ, ప్రేమ, దేశభక్తి మొదలైన అంశాలు అపారంగా ఉండి శ్రావ్యంగా సాగుతాయి.

"నేటి" సినీ గీతాలను పరిశీలిస్తే ఈ విలువలు తీవ్ర స్థాయికి పెరిగాయి. కాని అందు "సాహిత్య విలువలు" శూన్యం. ఈనాటి గీత రచనలను పరిశీలిస్తే ఈ విలువలు అర్థం అవుతాయి.

"కొండగాలి తగిలింది".

నా కొంగు నిల్వనంటుంది బాబోయ్".....



అదుగో పాముంటే తోకే తొంభైఅమడ అన్నాడంటా!

"మామ కొడుకు రాతిరికివస్తే

వదలకు రేచుక్కో

మంచం చెప్పే సంగతులన్నీ మరువకు ఎంచక్కో"

.....

"సూదికి దారం ఎక్కించేస్తే"......

"సెంటర్ స్టైడ్ చూసా"........

"బాలయ్యో, బాలయ్యో గుండెల్లో గుబులయ్యో"

"సన్న జాజి పక్క మీద సంకురాత్రి

మొగుడు పెళ్ళాలుగా మొదటి రాత్రి".....

వీటిలో సాహిత్యాంశాలు ఏ కోణం (జానపద, శృంగార మొ॥) నుండి వెదకినా మనకు తోచవు. వీటిలో సినిమా కథకు, సాహిత్యానికి 'జోడి' ఎక్కడా కుదరదు. అంతే కాదు రససాహిత్యం శూన్యం. 'దుష్టసాహిత్యం' ఎక్కువ.

ఒక్కొక్కసారి రచయిత ఈ రచనలను పదాల కొరవడితో ఇట్లు రచిస్తున్నాడా! లేదా! మతి చలించి ప్రజల ఆనందానికి విలాసానికి గురియై రచిస్తున్నాడో మనకు కానరాదు. దీనికి ఈ క్రింది రచనను మనము ఉదాహరణము స్వీకరించవచ్చు.

"జిమెరే, జిమెరే, జిబజిబ, జోరే, జబ,జబ

పాపోచి పాపయమ్మ, పాపో చిపాపయమ్మ పాప"

(మిస్టర్‌మాయగాడు) చిత్రం

ఇలా సాగుతుంది వారి దుష్టరచనా వైభవం.

ఇందు చక్కటి లయలేదు,పదాలకు అర్థం లేదు, సాహిత్యం లేదు, పదాల బాణిలేదు,

ఈ "దుష్టగ్రహణం" ఒక్క గీతా రచనలపై కాకుండా నేడు సమాజమును పునరుద్ధరణకు పూనుకొంటున్న కొన్ని 'రచనలు', 'గ్రంథాలలో' కూడా ఇది తాండవిస్తుంది. ఇక్కడ కవితా వస్తువు శూన్యం. ప్రతి ఆలోచనా తీవ్ర స్థాయిని అందుకోవాలనే ప్రయత్నమే.

"అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లు" వారికి అందని పదజాలం, సుఖవైభవాలను ఈ బూతు సాహిత్యం ద్వారా వెలువరించటం ఎంతవరకు న్యాయం. ఆధునిక కాలంలో వెలువడుతున్న రచనలు కులాల నిర్మూలనకో, సెక్యూలరిజం కోసమో, ఫ్యూడల్ నాశనానికో, సోషలిస్టు స్థాపనకో ఆలవాలమయ్యాయి. వారి ఆశయాలు, ఆదర్శాలు, మంచివే అయినప్పటికి, ఈ రచనలను పరిశీలిస్తే ఇందువారు అందజేసే వస్తువుల వర్ణనలో మేలు పదాల కూర్పుకన్నా, బూతు,దుష్ట పదాల కూర్పే ఎక్కువగా కనబడుతుంది. దీనివలన వారు రచించిన రచనలు ప్రజలకు తొందరగా చేరువు అవుతాయి అని వారి ఉద్దేశ్యం!

ఇది ఎంతవరకు సమంజసం?

ఈ పద్ధతులనే నాడు మన ఆర్యులు (నన్నయ, తిక్కన, ఎఱ్ఱన) వంటి మహానుభావులు ఉపయోగిస్తే నేడు మనకు ఇంత "శ్రేయస్సు" కరమైన సాహితీభారతి" లభ్యమయ్యేదా? నాడు కూడా పామరుల మెప్పు కొరకు ప్రయోగాలు సాగాయి. నన్నయ తన భారతావతరికలో ఇలా తెలియజేశారు కదా.

**"ఇతరుల అక్షర రమ్యతననాదరింప"** ఇలా నన్నయ, పండిత, పామర జనుల ప్రశంసలు పొందారు కదా. 'శ్రీనాథుడు' అద్భుత శృంగార ఘట్టాలతో ప్రేయసీ, ప్రేమికుల గుండెల్లో నిద్రించుట లేదా; ఆధునికులైన కందుకూరి, గురజాడ, మొ॥ 'సాంఘిక కవుల' "నవ సమాజ స్థాపనకు" చేపట్టిన సాహితీ విలువలు అభివృద్ధి పథంలో పయనించుట లేదా!

సమస్యల పరిష్కారం, నవ సమసమాజ నిర్మాణం కోసం ఈ బూతు సాహిత్య ప్రయోగం ఎంతైనా సమాజానికి, సాహితీ విలువలకు అనర్థం.

మన ఆర్యులు అనుసరించిన పద్ధతుల్ని అనుసరించి **"ఆంధ్రసాహితీ భారతి"**కి పట్టిన దుష్ట సాహిత్య గ్రహణం వదిలించి, దాని నీడను రూపుమాపి **"ఆంధ్ర సాహితీ భారతి"**కి వెలుగును కలిగింపజేయడం నేటి కవీశ్వరులకు ఎంతో **శుభదాయకం**, వారి రచనలకు శ్రేయస్కరం.

ఎందరో మహాకవీశ్వరులు వారందరికి

'నా' వందనములు.

# 33% రిజర్వేషన్ స్త్రీలకు అవసరమా?

ఏ. కామేశ్వరి, యం.యస్.డబ్ల్యు (పి)

అనాది నుండి స్త్రీని దేవతగా కొలుస్తున్న మన భారతదేశంలో ఈనాడు స్త్రీ అనేక విధాలుగా హింసలకు గురికావడం, బలికావడం శోచనీయం! ఒకనాటి స్త్రీని పూజించారు, గౌరవించారు. ఈనాడు వరకట్న వంకలతో, హింసలకు గురిచేస్తున్నారు. కుటుంబంలో భర్తతో, సమాజంలో మనుషులతో మనుగడ అనేది నేటి స్త్రీకి కత్తిమీద సాములాగా ఉంది. ఈ క్షణంలో అన్ని విధాలుగా అణగదొక్కబడుతూ, అనుక్షణం పురుషహంకారానికి బలి అవుతున్న స్త్రీ ఈ 33% రిజర్వేషన్ కోరుకోవడం అసమంజసం ఏమీ కాదు.

అయితే 'హక్కుల' విషయంలో మన రాజ్యాంగం ఏమంటోంది? రాజ్యాంగంలో ఆర్టికల్ 14,15 - "ప్రతి భారత పౌరుడు సమానంగా చూడబడాలని, ఏ విధమైన వివక్ష జాతి చేతగాని, లింగబేధము చేతగాని, మరి ఏ కులము చేతగాని చూడబడరాదు' అని పేర్కొంటోంది. కానీ అన్ని చట్టాలు, న్యాయాలు మాదిరిగానే అవీ కాగితాలకే పరిమితమైయ్యాయి. ప్రజల ఆదరాభిమానాలను కాని నమ్మకాన్ని గానీ పొందలేకపోతున్నాయి.

వివక్ష అనేది స్త్రీల విషయంలో ఒక్క ప్రాంతానికే పరిమితం కాలేదు. అది దేశదేశాలలోనూ ఉంది. ప్రపంచ సభలలోనే, పార్లమెంటులలో స్త్రీల శాతం చాలా తక్కువ ఉందని ప్రముఖ బీజింగ్ మహిళా మహాసభ పేర్కొంది. ప్రపంచంలో 70% పేదవారు మహిళలే అని కూడా ఈ సభ పేర్కొంది. ఇటువంటి స్థితిలో మరి చేపట్టిన కార్యక్రమాలు, రూపొందించిన చట్టాలు సవరించి, ఇంకా వాటిని పటిష్ఠపరచాల్సిన అవసరం ఉంది. అన్నింటికీ మించి ప్రతి మహిళా తనకు తానుగా కొన్ని అవసరంలేని బంధాలను, అర్థం లేని కట్టుబాట్లు ఛేదించుకుని ధైర్యంగా ముందుకు రాగలిగిననాడు, కొంతవరకు స్త్రీల పై వివక్ష తొలగుతుందనే ఆశ ఉంది అంతేకాదు పురుషులు కూడా కొంత ఆలోచించాలి. తమలో ఏ లోపం వల్లన, ఏ అవాంఛనీయ ప్రవర్తన వలన స్త్రీ లేదా తమ భాగస్వామి బాధకు లోనౌతూన్నరో గుర్తించి తామను తాము సరిదిద్దుకుంటే ఏసమస్యా ఉండదు. లేకుంటే ఈ విధంగా స్త్రీలు రిజర్వేషన్ల కోసం ఉద్యమాలు చేపట్టారంటే ఆశ్చర్యపోనక్కరలేదు.

దాహం వేసిన మనిషి మంచి నీరు కోరుకోవటం ఎంత సహజమో, అనేక విధాలుగా వివక్షకు గురి అవుతున్న స్త్రీలు 33% రిజర్వేషన్ కోరుకోవడం కూడా అంతే సహజం. అయితే గమనించాల్సిన విషయాన్ని వారే విస్మరిస్తున్నారు. రాజ్యాంగం అన్ని విధాలుగా సమానత్వం ఉండాలన్నపుడు, స్త్రీలు నిజంగా సమానత్వం కోరుకునే వారైతే ఈ విధంగా రిజర్వేషన్ కోరడం - రిజర్వేషన్ పేరుతో వారికి వారే అసమానత్వాన్ని ప్రోత్సాహిస్తున్నారు. ఈ విషయం రిజర్వేషన్ కోరుకునే ప్రతి స్త్రీ గమనిస్తే ఎవరూ ఈ పద్ధతిని ప్రోత్సాహించరు.

అలా గాకుండా, అట్టడుగు స్థాయి నుండి ప్రణాళికబద్ధమైన కొన్ని లక్ష్యాలతో కూడిన కార్యక్రమాలు రూపొందించి గ్రామస్థాయి నుంచి, పట్టణస్థాయి వరకు వీధి నాటకాలను, స్లోగన్స్, సెమినార్స్, సభలు వాటి వాటి అవసరం బట్టి అనుకూలతను బట్టి ఏర్పాటు చేస్తూ ఆ కార్యక్రమాలకు కుటుంబాలు, భార్యాభర్తలు కలిసి వచ్చేటట్లు వారిని ఆహ్వానించి వారిని అందుల్లో భాగస్వాములను చేస్తే చాలావరకు ప్రయోజనం ఉంటుందనే విషయాన్ని బొంచేలో ఉన్న కొన్ని స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు నిరూపిస్తున్నారు. ఇందులో ఎక్కువగా పురుషులు పాల్గొని స్త్రీలు ఎదుర్కొంటున్న వివక్షలను చర్చిస్తూ వాటిని పరిష్కరిస్తున్నారనేది గమనించదగిన విషయం!

అయితే ఎవరు చేయాలి ఈ కార్యక్రమాలను ? విద్యార్థులేఅంటే వాళ్లెందుకా అనే సందేహం కలగవచ్చు కాని ప్రారంభ దశలో వారే తలచుకుంటే ఏ పనినైనా ఉత్సాహంతో, కొత్త స్ఫూర్తితో పూర్తి చేయగలరు. విద్యార్థులు స్పందించి తమతమ కళాశాలలోనే కాక, కమ్యూనిటి

సెంటర్స్‌ని సంప్రదించి, అనుకున్న ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలను నిర్వహించి, ఇంకా వీటిని ఫ్యాక్టరీలకు గ్రామాలకు సైతం విస్తరింపజేయాలి.

ఇక స్వచ్ఛంద సేవాసంస్థల విషయానికొస్తే ఈనాడు గ్రామీణ, ఆర్థిక, సాంఘిక విషయాలలో అవి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, వాటి సేవ నిజంగా గర్వించదగిన విషయమే అయినప్పటికీ స్త్రీల విషయంలో కొంత వెనుకబడి ఉన్నాయి. కాబట్టి ఈ సంస్థలు కూడా స్త్రీల సమస్యలపై సమానత్వం అనే అంశాల అసలైన అర్థాన్ని లక్ష్యాన్ని వివరించాలి.

అన్నింటికీ మించి అందరూ గుర్తుంచుకోవలసిన విషయం ఈనాడు స్త్రీలు రిజర్వేషన్ కోరుతున్నారూ అంటే దాని వెనుక పురుషుని ధోరణ ఉంది. అతని ప్రవర్తన ఉంది. ఆ ప్రభావమే నేడు స్త్రీలు ఇలా అడగటానికి ఆస్కారం ఏర్పడింది. ఒకనాడు భర్త భోజనం చేస్తేనే భార్య భోజనానికి కూర్చునేది. అంటే ఆనాడు పురుషుని పట్ల ఆమెకు గల గౌరవం భక్తిని మనం గమనించవచ్చు. మరి ఈనాటి పరిస్థితి అందుకు పూర్తి విరుద్ధం. ఎందుకంటే పురుషుని ప్రవర్తన స్త్రీని మార్చివేసింది. ఈనాడు భక్తికి బదులు ఒప్పందమే మిగిలింది. పురాణ పురుషులు అంత గొప్ప లక్షణాలు లేకపోయినా, స్త్రీపట్ల కనీస స్నేహపూరిత ధోరణి ఉంటే ఈనాడు ఇలా సమస్యలు వచ్చేవికావు.

కుటుంబ వ్యవస్థలో ఉంటే భార్య, భర్త ఇద్దరూ ముఖ్యమైన భాగాలు! వేటి ప్రాధాన్యతా తీసేయలేము. ఇద్దరి మధ్య ప్రేమ, నమ్మకం, గౌరవం, చేసే పనిలో సమన్వయం, సహకారం ఉంటే ఏ స్త్రీ రిజర్వేషన్స్ పట్ల ఆసక్తి చూపదు. పైగా వాటి వలన నష్టపోయేది స్త్రీలే! పురుషుల ఆర్థిక స్వాలంబన దెబ్బతీసే ఈ పద్ధతి ఏమాత్రం ఆమోద యోగ్యం కానిది. విద్యా ప్రధానంగా, ప్రాథమికాంశాలలో గనుక పైన చెప్పబడిన సంస్థలు చర్యలు చేపడితే వ్యక్తి సంస్కరణతో పాటుగా సమాజశ్రేయస్సు కూడా లభిస్తుంది.

# జీవితం

**వై. శివప్రసాద్ బాబు, టి.యం - 80.**

అటమీద ధ్యాసతో

చదవాలని లేక

చదువురాక

తప్పించుకొనుటకు

ఎత్తుకుపై ఎత్తులు వేస్తూ

ఏమి పట్టనట్లు తిరుగుతుంటే

అమ్మపోరు పడలేక

నాన్న గోడు వినలేక

ఏదో పోనిలే అనుకుంటూ

గురువగారి చెంతజేరి

బుద్ధిగా చదువకుంటూ

పై క్లాసులకెగబ్రాకి

పరీక్షలన్నీ పాసయ్యి

ఉద్యోగపర్వంలో

నిరుద్యోగ సమరంలో

దరఖాస్తులురాసిరాసి

చేతులు పడిపోతే

ఆఫీసుల చుట్టూ తిరిగితిరిగి

కాళ్ళరిగిపోతే

కానరాని యౌవ్వనం

కదిలిపోయింది.

# నైతిక విలువలు - ధర్మాలు "ధర్మక్షేత్రే కురుక్షేత్రే"

ధర్మసంస్థాపన కోసం పాండవుల కౌరవుల మధ్య జరిగిన కురుక్షేత్ర మహాసమర ప్రారంభంలో ఇరుపక్షాల్లోని అతిరథమహారథులు, యోధాను యోధులు కలిసి యుద్ధ నియమాలను చర్చించుకున్నారు. సూర్యోదయాన్నుండి అస్తమయం వరకూ యుద్ధం చేయాలి. సూర్యాస్తమయం తర్వాత ఇరుపక్షాలు స్నేహంగా మసలుకోవాలి సరిసమానుల తోనే ద్వంద్వయుద్ధం చేయాలి. అశ్వయోధునితో అశ్వయోధుడూ - అలాగే ఏనుగుమీది యోధులూ, కాల్బలము కూడా సము ఉజ్జీలతోనే యుద్ధంచేయాలి యుద్ధరంగం నుండి పారిపోయిన వారితోనూ నిరాయుధులతోనూ శరుణువేడిన వారితోనూ యుద్ధం చేయకూడదు. యుద్ధం చేయని సహాయకులను వార్తాహరులనూ శంఖధ్వానం చేసేవారిని కూడా యుద్ధ పరిధినుండి మినహాయించాలి. ఇలా విధించుకున్న యుద్ధ నియమాలను ఇరుపక్షాల వారు తప్పక పాటించాలి. ఇటువంటి ఉన్నతమైన నైతిక విలువలలో ఉత్కృష్టమైన మానవతాధర్మంతో యుద్ధం జరగబట్టే విజయమో వీరస్వర్గమో తేల్చేమహాసంగ్రామ రణరంగ క్షేత్రమైన కురుక్షేత్రాన్ని ధర్మక్షేత్రం అన్నారు.

నైతిక విలువలు, ధర్మాలే చక్కటి సమాజానికి, సంస్కృతికి మూలధారాలు. భారతదేశ సంస్కృతి ప్రపంచ దేశాలలో ప్రఖ్యాతి గాంచటానికి ముఖ్యకారణం ఈసంస్కృతిలోని నైతిక కట్టుబాట్లే. భారతదేశపు పవిత్ర గ్రంథాలు బోధించిన నైతిక విలువలను ధర్మాలనూ, ప్రాణంపోయే స్థితిలో కూడా కట్టుదిట్టంగా పాటించిన మహనీయుల వలన భారతదేశ సమాజం, సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శం అయ్యాయి. ఇటువంటి మహోన్నతమైన విలువలను ప్రపంచ దేశాలకు, చాటిచెప్పిన భారతదేశంలోనే నేడు ఈ నైతిక విలువలకు ధర్మాలకు బీటలు పడుతున్నాయి. ఎందరో ప్రాణప్రదంగా పాటించిన ఈ నైతిక విలువలు ధర్మాలు నేడు మనదేశంలోనే పాతాళంలోకి నెట్టి వేయబడుతున్నాయి.

వై. సౌజన్య, యం.యస్.డబ్ల్యు

"స్త్రీ" అనే ఒక్క అక్షరంతోనే పరిపూర్ణతను ప్రతిబింబిస్తూ మానవసృష్టికి మూలాధారమైన స్త్రీ జాతిని గౌరవించాలని మన పవిత్రగ్రంథాలు చెప్పిన నైతిక ధర్మాలు, విలువలు, నేడు మంట గలసిపోతున్నాయి. స్త్రీ జాతిని పరిపరివిధాలా వేదిస్తూ, హింసిస్తూ, వాళ్ళ కంట కన్నీరొలికిస్తున్న మానవమృగాలు పెరిగిపోతూ ఇటువంటి విలువలను, ధర్మాలను భ్రష్టుపట్టిస్తున్నారు.

"గురుబ్రహ్మ, గురుర్విష్ణు, గురుదేవో మహేశ్వర:" అని పలకాల్సిన నోటితోనే విద్యార్థులు గురువులను దూషిస్తున్నారు, కులం, మతం, ధనం, జాతి అనే భేదభావాలను మరచి తమ దగ్గరికి వచ్చిన విద్యార్థులకు విద్యాదానం చేయాలనే నైతిక ధర్మాన్ని విసర్జించి డబ్బున్న వారికి ఒక విధంగానూ, డబ్బులేని వారికి మరొక విధంగానూ చదువు చెప్పే ఉపాధ్యాయుల వలన మొత్తం ఉపాధ్యాయులనే దూషించే స్థాయి కొస్తున్నారు - నేటి విద్యార్థులు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత విధాతలు ! అటువంటి వారికి అనుసరణీయమైన నైతిక విలువలను ధర్మాలను బోధించవలసిన ఉపాధ్యాయులనే దూషించడం అంత వాంఛనీయం కాదు. ఇది ప్రతి ఒక్కరూ గుర్తెరిగి మసలు కోవాలి. అధ్యాపకులకు ఎదురు తిరగడం, వారిని కించపరచడం వంటి అనైతిక ధోరణులను నేటి విద్యార్థులు గొప్పగా భావించడం దారుణ గర్హనీయం.

ప్రజలే ప్రభుత్వ రథసారథులై నడిపిస్తున్న ప్రజాస్వామ్య భారతదేశం ఇది. కాని నేటి ప్రజాస్వామ్య రాజకియాల్లో నైతిక విలువలు, ధర్మాలు కాగాడాపట్టి వెతికినా కన్పించవు. అత్యున్నతమైన చట్ట సభలు అధికార ప్రతిపక్షాల మధ్య ముష్టియుద్ధాలకు, చెడ్డమాటలకు వేదికలవుతున్నాయి. రాజకీయనాయకులు ప్రజా సేవకులుగా కాక, ప్రజానాయకులు స్వార్థంతో విలువలకు ధర్మాలకు

వలువలూడదీసి పదవుల నధిష్ఠించడానికి సిగ్గులేకుండా ముందుకు సాగిపోతున్నారు. విచారించవలసిన విషయం ఏమిటంటే ఇటువంటి రాజకీయ నాయకుల్లో అత్యధికం చదువుకున్నవారే. ప్రతితల్లి, తండ్రీ. తమ బిడ్డ ఇంజనీరో, డాక్టరో, లాయరో కావాలనుకుంటారు. కానీ రాజకీయ నాయకుడు కావాలని కోరుకోవడమే దిగిజారి పోయిన నేటి రాజకీయాలకు పరాకాష్ఠ.

దేశభవితను నిర్ణయించే యువతను, పవిత్ర బంధాలను కూడా ఊహింపశక్యంకాని, రోతకలిగించే విధంగా చలన చిత్రాలలో చిత్రిస్తూ మితిమీరిన హింస, అశ్లీలతల్ని చూపిస్తూ నైతిక విలువలు ధర్మాలు పతనం కావడానికి రాచబాట వేస్తున్నారు. తమ కష్టార్జితాన్ని తమకోసం ఖర్చుపెట్టి అనుక్షణం తమ ఉన్నతిని కాక్షించిన తల్లిదండ్రుల్ని కడగండ్లకు గురిచేసేవారిని మనుషులు అనగలమా? ఇది ఘోరమైన నైతిక విరుద్ధం. మరికొంత మంది మూర్ఖులు మాతృభూమిని, మాతృభాషనే అవమానిస్తున్నారు. ఇది ఎంతో విచారించవల్సిన విషయం.

పటిష్టమైన సమాజానికి నైతిక విలువలు ధర్మాలు పునాదులు వంటివి. పునాదులు లేని భవనం పతనం కావడం ఎంత తథ్యమో నైతిక విలువలు, ధర్మాలు దిగజారిన సమాజం పతనం కావటం అంతే తథ్యం. జీవితంలో ఉన్నత స్థితికి వెళ్ళాలనుకునే ప్రతి వ్యక్తి నైతిక విలువలను ధర్మాలను పాటిస్తే పదిమందికి ఆదర్శప్రాయుడుగా చరిత్రలో నిలిచిపోతాడు. పాశ్చాత్య సంస్కృతి మోజులో నూతనత్వం పేరుతో మన సంస్కృతిని మనమే నాశనం చేసుకోవటం నైతికంగా ఎంత దిగుజారుడుతనం? మన సంస్కృతి సాంప్రదాయాలకు భగ్నం కలిగించమని, నూతనత్వమే మనకు కావాలని నేటి యువతరం తెలుసుకొని, విదేశీ సంస్కృతి అనే సాలెగూడు నుంచి బయటపడడం మంచిది.

నైతిక సమర్థనీయం కాని చర్యలను వదిలి, నైతిక విలువలు, ధర్మాలు పాటిస్తూ సమాజ శ్రేయస్సుకి తద్వారా దేశ ఉన్నతికి యువతరం తోడ్పాడాలి. నేటి యువతే రేపటి భావి భారత భవితలు. ఇది గుర్తుంచుకొని జాతి జాగృతిలో సమిధలై వెలగడానికి యువత అనుక్షణం ముందుకుపోవాలి.

---

## హోదా

**యస్. నారాయణ్ అయ్యర్, ఆర్.ఎ. 83.**

మంత్రి రాజారావు భార్య కంగారుకంగారుగా రాజారావు దగ్గరకు వచ్చి చెప్పింది. 'ఏవండీ' డ్రెసింగ్ టేబుల్ మీద పెట్టిన నా బంగారు గొలుసు కనిపించటం లేదు. మంత్రి వెంటనే పోలీసు కమీషనరుకు ఫోను చేసాడు. "మా ఇంట్లో బంగారు గొలుసు పోయింది. మూడు తులాలు ఉంటుంది. వెంటనే మీరు రావాలి"

ఆఘమేఘాల మీద మంత్రిగారి ఇంటికి వచ్చిన కమీషనరు ఎంక్వైరి! మొదలు పెట్టాడు. పనిమనిషి, వంటమనిషి, డ్రైవరు, తోటమాలి, మరిద్దరు పనివాళ్ళను అందరిని పిలిచి ప్రశ్నించాడు.

"కమీషనరుగారూ! నేను ఇవ్వాళ టూరు వెళ్తున్నాను. రేపు నేను తిరిగి వచ్చేలోపల దొంగను పట్టుకుని తీరాలి". ఆర్డరు వేస్తున్నట్లుగానే మంత్రి అన్నాడు. "రేపటికల్లా మీ గొలుసు మీ దగ్గరుంటుంది సార్" పోలీసు కమీషనర్ చాలా భయభక్తులతో అన్నాడు.

మర్నాడు ప్రొద్దున, మంత్రిగారు భార్య బీరువా తెరిచి చూస్తే లోపలి అరలో ఎదురుగా తళతళ మెరుస్తూ గొలుసు కనిపించింది. పోయిందనుకున్న ఆ గొలుసు. "దానిని అక్కడ పెట్టిన విషయం మర్చిపోయి ఇల్లాంతా వెతికానేంటి'అని తనను తాను తిట్టుకుంటూ ఆ విషయం చెప్పాలని, వెంటనే పోలీసు కమీషనుకు ఫోను చేసింది. ఆవిడ కంఠం గుర్తుపట్టిన కమీషనరు సంతోషంగా "నమస్కారం అమ్మా! ఇప్పటికీ నలుగురిని అరెస్టు చేసాను. గట్టిగా అడిగిన మీదట మీ పనిమనిషి, డ్రైవరు, మేమే తీశామని ఒప్పేసుకున్నారు". అని అన్నాడు. మంత్రిగారి భార్యకు ఏం చేయాలో తెలియక ఫోను పట్టుకుని బొమ్మలా నిల్చుండిపోయింది.

LIBRARY, VIJAYAWADA

"వార్తలో లొయొలైట్"

# మరమనిషి కాదు, ఇది పనిమనిషి



మోడల్ రాబోట్ తయారీతో 'ప్రకాశించిన' మాధవ్

పాడయిన యంత్ర పరికరాల నుంచి కొన్ని విడిభాగాలు తీసి వాటితో' లొయొలా కళాశాలకు చెందిన ఒక విద్యార్థి 'మోడల్ రోబోట్'ను తయారుచేసి తన ప్రతిభను చాటుకున్నాడు. మనిషి ప్రతిభకు అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానానికి ఈ రోబోట్ ఒక మచ్చుతునకగా చెప్పవచ్చు. గతంలో వాటిని ప్రమాదకర పరిస్థితులలో సరైన చర్య తీసుకోవడానికి ఉపయోగిస్తే, ఇప్పుడు ఇల్లు ఊడ్చే పని నుంచి చంటి పిల్లలను సాకే పనివరకు దాదాపుగా మనిషి చేసే అన్ని రకాల పనులని ఈ రోబోట్‌లు చేస్తున్నాయి. స్థానిక లొయొలా కళాశాలలో ఎలక్ట్రానిక్స్ మూడవ సంవత్సరం చదువుతున్న ఎస్. మాధవ్ ముఖర్జీ ఈ రోబోట్‌ను తయారుచేశాడు. ప్రకాశం జిల్లా గిద్దలూరు గ్రామానికి చెందిన ఎస్. రాఘవరావు, శ్రీమతి శోభల కుమారుడైన మాధవ్, పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం ద్వారా, ఒక నూతన పరికరాన్ని కనుగోనాలనే ఆసక్తికి మరో రూపమే ఈ రోబోట్. సుమారు మూడు నెలల కాలం అవిశ్రాంతంగా పరిశ్రమించి తన ఆలోచనలకు రూపం ఇచ్చి రోబోట్‌ను తయారుచేశాడు.

రిమోట్ కంట్రోల్‌ను ఉపయోగించి ఒక చోటు నుంచి మరో చోటుకు కదల్చవచ్చు. 'మోడల్ రోబోట్'కు ఉన్న చేతుల సాహాయంతో చిన్నపాటి వస్తువులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేర్చవచ్చు. మన అవసరాలకు అనుగుణంగా రోబోట్‌చే పని చేయించుకోవడానికి వీలుగా తయారుచేశారు. ఈ 'మోడల్ రోబోట్'లో ప్రత్యేకించి ఏర్పాటు చేసిన రిమోట్ డికోడింగ్ సిస్టమ్, స్విచ్చింగ్ సిస్టమ్, సెలక్టింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ సెన్సార్ సిస్టమ్‌లు కరెంటు సహాయంతో నిర్విరామంగా పనిచేస్తాయి. రేడియోలు, టేప్ రికార్డర్స్‌లలో ఉపయోగించే మోటార్లు, రిలేలుగాక బేరింగ్‌లు చక్రాల సహాయంతో ముఖ్యమైన భాగాలను పని చేయించడం జరిగింది. రోబోట్‌కున్న 'స్టీరింగ్' కంట్రోలు చేయడానికి వీలుగా ఒక మోటార్‌ను ఉపయోగించారు. దీనివల్ల రోబోట్ ప్రయాణించే సమాయంలో పలు దిశలలోకి మారడానికి ఉపయోగ పడుతుంది. రోబోట్‌కున్న చేతులు కదపడానికి, వస్తువులను ఒకచోట నుంచి మరో చోటుకు కదల్చడానికి వీలుగా ఒక మోటార్‌ను ఉపయోగించారు. చేతివేళ్ళు కదల్చడానికి వీలుగా, మరి ఇతర పార్టులు పనిచేయడానికి వీలుగా మొత్తం నాలుగు మోటార్లను ఉపయోగించడం జరిగింది.

రిమోట్ అదేశాలను అమలుచేయడానికి మైక్రోప్రాసెసర్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. దీని వల్ల ఒక పార్టు నుంచి రెండవ పార్టుకు ఆదేశాలు అందజేయాలంటే రోబోట్‌లో ఉన్న 'బేస్ యూనిట్'తో సంబంధం లేకుండా 'సిగ్నల్'ను అందజేయవచ్చు. ఈ ప్రక్రియలో 'ఇన్‌ఫ్రారెడ్ లెడ్'రిలేగా ఉపయోగపడుతుంది. రోబోట్‌కు అమర్చిన 'మోటార్ల' సాయంతో నిర్విరామంగా పని చేయడంతో పాటు రిమోట్ ఆదేశాల ద్వారా, మోటార్ సెలక్షన్ కూడా స్వయంగా చేసుకుంటుంది. మొత్తం ఆరు దిశలలో తిరిగి, ప్రయాణించే ఈ రోబోట్‌కు 'ఎలక్ట్రానిక్' ఐ '(కన్ను)'ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా రోబోట్ తాను ప్రయాణించే మార్గంలో ఏవయినా అడ్డంకులు వస్తే, తనంతట తానుగా

దిశను మార్చుకుని ప్రయాణం చేస్తుంది. సునిశిత బుద్ధితో తయారుచేసిన ఈ రోబోట్‌కు 'మనిషి' ఆకారంలోగల కవచాన్ని తగిలిస్తే, ఒక అందమైన పనిమనిషి మన ఇంట్లోనే ఉన్నట్లు లెక్క. రేడియోలు, టేప్‌రికార్డర్స్‌లలో ఉపయోగించే చక్రాలు (వీల్స్) ద్వారా రోబోట్ కదలడానికి చక్రాలు ఏర్పాటు చేశారు. ఎల్.ఇ.డి మూడు రంగులలో ఉపయోగించి, రిమోట్ ద్వారా వచ్చే ఆదేశాలు ఏ మేరకు స్వీకరిస్తుందో కూడా తెలుసుకోవచ్చును. ఈ రోబోట్ అంతటికీ మూలాధారంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా విద్యుత్తును ఉపయోగించి ప్రస్తుత మోడల్‌లోని రోబోట్‌చే పనులు చేయించుకోవచ్చు. ఈ రోబోట్ బ్యాటరీలో అమర్చినా కూడా చక్కగా పని చేస్తుందని ఈ రోబోట్ సృష్టికర్త మాధవ్ తెలిపాడు. సుమారు మూడు వేల రూపాయిల వ్యయంతో తయారుచేసిన ఈ రోబోట్ గంటలకు 5 కిలోమీటర్ల స్పీడుతో ప్రయాణించగలదు. శక్తివంతమైన నూతన మోటార్లు, ఇతర పరికరాలు ఉపయోగించి రోబోట్‌ను చేయగలిగితే మరింత దృఢంగా రోబోట్ పని చేస్తుందని 'మాధవ్' స్పాట్‌న్యూస్‌కు వివరించాడు. ఈ రోబోట్ తయారీలో మరింత అభివృద్ధి సాధించడానికి వీలుగా, కంప్యూటర్ సిస్టమ్‌కు అనుసంధానం చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు మాధవ్ తెలిపాడు. దీనివల్ల రోబోట్ ప్రయాణాన్ని, పనితనాన్ని ఎంతో దూరం నుంచి కూడా కంప్యూటర్‌లో గమనించవచ్చని తెలిపాడు. తన ప్రయత్నానికి ఎనిమిదవ తరగతిలోనే నాంది పలికానని, అయితే అప్పట్లో తనకు సరైన ఆలోచన రాకపోవడంతో పట్టుదలతో కృషి చేసి ఇన్నాళ్ళకు దీనిని సాధించగలిగానని మాధవ్ తెలిపాడు.

తాను ఈ విజయం సాధించడానికి తన అధ్యాపకులు శాయిరామ్, సహాయభాస్కర్‌లతో పాటుగా తనకు పరికరాలిచ్చి భానోదయా ఎలక్ట్రానిక్స్ ప్రిన్సిపల్ 'బాబ్', తోటి విద్యార్థులు సహాయపడ్డారని తెలిపాడు.

మన దేశంలో రోబోట్ విడిభాగాలను ఒక రూపుకు చేర్చి విదేశాలకు పంపే కేంద్రాలు బెంగుళూరు, కలకత్తాలలో మాత్రమే ఉన్నాయన్నారు. సరైన ఎడ్వైజర్లు ఉన్నప్పటికీ తయారీదారులు లేకపోవడం, ఈ రోబోట్‌లపై ఆసక్తి కనబరిచేవారు లేకపోవడం దురదృష్టకరమని అన్నాడు. దీని పర్యవసానంగా రోబోట్‌లపై ప్రచారం, దానిపై నమ్మకం ఎక్కువమంది ప్రజలకు లేదని అన్నారు. త్వరలో నూతన ప్రక్రియలు అవలంభించి తయారుచేసిన 'రోబోట్'కు కృత్రిమ జ్ఞానేంద్రియాలు అమర్చి, కంప్యూటర్‌కు అనుసంధానం చేయడం ద్వారా 'వికలాంగుల'కు ఉపయోగపడే రీతిలో పని చేస్తుందని మాధవ్ తెలిపాడు. మనుష్యులు వెళ్ళలేని ప్రమాదకర ప్రాంతాలలో కూడా ఈ రోబోట్‌ను పంపి కావలసిన విధంగా పనులు చేయించుకోవచ్చని తెలిపాడు.

అతడి ఆశలు నిజమై, నూతన ప్రక్రియల ద్వారా మరో కొత్త రూపంలో 'రోబోట్' తయారై ప్రజావసరాలకు అనుగుణంగా ఉపయోగపడుతుందని ఆశిద్దాం.

ఆంధ్రజ్యోతి (దినపత్రిక 26-2-97) వారి సౌజన్యంతో

**యస్. మాధవ్ ముఖర్జి డి.ఇ.సి.41**

# స్నేహం

**జి. మనోజ్ కుమార్, యన్.జెడ్.యఫ్.38**

చాలామందికి ఉంటుంది ఎవరితోనైనా దోస్తి
దానిని పొందటానికి చేయకూడదు జబర్దస్తి
సృష్టిలో "స్నేహం" అనేది మనకి ఒక ఆస్తి
చాలామందికి మంచి స్నేహితులు నాస్తి
స్నేహితునితో పట్టకూడదు మనం కుస్తి
మిత్రద్రోహులకు జరుగుతుంది శాస్తి
మంచి స్నేహితుడు చేయిస్తాడు మన
దురలవాట్లకు స్వస్తి.

# బుక్కులు

**వై.యన్.వి.యస్. కిరణ్, యన్.బి - 56.**

గాయపడిన హృదయం రాసే గేయం మహాకావ్యం

జనం నలగాలని కాలెత్తిన ఇనుప చెప్పుల కామందు

కాలే కొలిమిలో ఇనుపచువ్వలు జనమని తెలియదా

నాడు 'మీరే నా సర్వస్వం' - అంటే నమ్మి ఓట్లేసిన జనం

నేడు నిలదీసి అడుగుతుంటే నీళ్ళు నములు తారెందుకు.

# వక్త - వ్యక్తీకరణకళ

డా ॥ వీరంరెడ్డి గోపాలరెడ్డి, ఆంధ్రశాఖ

అభివ్యక్తము అంటే చక్కగా తెలియచేయ బడునది, తెల్లమైనది - అని నిఘంటువు అర్థం (శ.ర) మనోభావాలను చక్కగా అందంగా హుందాగా ఇతరులకు తెలిపే కళనే అభివ్యక్తీకరణ కళ లేదా వక్తృత్వపు కళ అంటాం. ఈ కళ ద్వారా మనిషితత్వాన్ని వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవచ్చు. అందుకే ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్యా స్థాయి వరకూ విద్యార్థులకు వక్తృత్వపు పోటీలను నిర్వహిస్తూ ఉంటాం..

ఈ పోటీల్లో వస్తువు (Content) దాదాపు సమకాలీన సమస్య అయి ఉంటుంది. ఒక సమస్య పట్ల అభిప్రాయ సేకరణ చేసే విధంగా, చర్చించే విధంగా వస్తువు ఉండడం సమంజసంగా ఉంటుంది. విషయం ఏదైనా అనర్గళంగా ఉపన్యసించ గల సర్వజ్ఞులే ఈ పోటీల్లో గెలుపును సాధించగలరు. ముఖ్యంగా ఉపన్యాసకుడి ధారణ, దార్ఢ్యం, ధార మొ॥ గుణాలు ఇక్కడ పరిక్షించబడతాయి. భావవ్యక్తీకరణకళ పుట్టుకతోనే వస్తుందని కొందరు పెద్దలు అంటుంటారు. అందులో కొంత నిజంలేకపోలేదు. సామాజికులలో అతితక్కువ మంది మాత్రమే ఈ కళలో ప్రావీణ్యులై ఉంటారు. సహజంగా రాని ఈ కళను సాధన ద్వారా కూడా పొందవచ్చునని చాలామంది నిరూపించి చూపారు.

ఈ పోటీలో వక్తకు ఉండవలసిన లక్షణాలు ఏవి? వ్యక్తీకరణలో వాదికి ఉపకరించే సాధనాలు ఏవి? న్యాయనిర్ణయ విధానం ఎలా ఉంటుంది. కళకు భంగపాటు ఎక్కడ,ఎప్పుడు, ఎలా జరుగుతుంది? ఈ కళ వ్యక్తికి ఎప్పుడు సొంతం అవుతుంది? కళ ప్రయోజనం ఏమిటి? మొ॥ అంశాలన్ని అందరికి ఆసక్తికరమైనవే. అనుభవం, అభిప్రాయాలతో కూడిన అక్షర మాలికను మీ ముందుంచుతాను.

వక్తృత్వం పోటీలో వక్తకు ఉండవలసిన ప్రధాన లక్షణం పోటీ మనస్తత్వం. అవకాశం కోసం వేచి ఉండడం, పోటీలో గెలుస్తాను అనే అచంచల ఆత్మ విశ్వాసాన్ని కలిగి ఉండడం అవసరం. సాదాసీదాగా పాల్గొనే పోటీలు కావు ఇవి. 'విద్వాంసులు లేని చోట అల్పబుద్ధులే గౌరవించ బడతారు - అనే మనస్తత్వం ఈ పోటీలకు పనికిరాదు. వ్యక్తి మానావమానాలకి నిదర్శనంగా ఈ పోటి నిలుస్తుంది. వక్త ఉపన్యాసం ఎప్పుడూ సామాజిక శ్రేయస్సును ఆకాంక్షించేదిగా ఉండాలి. సామాజిక బాధ్యతల దృష్టిపథం వక్త మాటల్లో కనిపించే విధంగా ఉండాలి. ఉపన్యసించేందుకే వక్త అనే విధంగా కాకుండా అవసరముంటే ఉపవాసానికి, ఉపాసనకి కూడా సిద్ధపడి ఉన్నట్లుగా కనిపించాలి. ఇలాంటి గొప్ప లక్షణ నిర్దేశాలతోనే ఈ పోటీలను ఎదుర్కోవాలి.

అభివ్యక్తీకరణ కళలో సాధకుడికి ఉపకరించే సాధనాలు చాలా ఉన్నాయి. వాది శోధించి సాధించవలసిన అంశాలు చాలా ఉన్నాయి. అతను పడవలసిన పరిశ్రమ అంతా ఇంతా కాదు. వీటిని వివరంగా తెలుసుకుందాం.

ఈ పోటీలో పాల్గొనే వక్తకి ముఖ్యంగా మూడు అంశాలపై పట్టు ఉండాలి. 1) భాష 2) విషయం (Content) 3) వ్యక్తీకరణ సామర్థ్యం.

మనోభావాలని ఇతరులకి చెప్పడానికి, అత్యంత శక్తి వంతమైన సాధనం భాష. పొత్తిళ్ళ నుండి జీవితం పూర్తి అయ్యేంత వరకూ ప్రతి ఒక్కరికి భాషతో అవసరం ఉంటుంది. ఉపన్యాసంలో వక్త ప్రయోగించే పదాలు, ప్రయోగధోరణినిబట్టి అతని సాంఘిక సాంస్కృతిక ఆర్థిక స్థాయిని తెలుసుకోవచ్చు. అలాగే కులం, మతం, వర్గం, వర్ణం, జాతి, మొ॥ అంశాలన్నీ వక్త ఉపన్యాసంలో వ్యక్తమవుతూ ఉంటాయి.

సాధారణ సంభాషణలోనే వక్త భాషను కళాత్మకంగా వాడుకోవడానికి ప్రయత్నించాలి. ఇందుకోసమై భాషా సంపదను తగిన విధంగా సంపాదించుకొని ఉండాలి. ఈ సంపాదన సాధకుడి పరిశ్రమ మీద ఆధారపడి ఉంటుంది. లక్షలాది పదాలు పెదవుల దగ్గరే తాండవమాడించే విధంగా వక్త తయారు కావాలి. వక్తకు పద సంపద సొంతం కావడానికి

'కంఠస్థం' (Recitaiton) తప్ప మరొక మార్గం లేదు.దీర్ఘ ద్విత్వ, సంయుక్తాక్షర పదాల పఠనం కఠినం అని తెలిసీ కూడా బ్రాహ్మణులు చిన్న పిల్లలచేత అమరకోశాన్ని (సంస్కృత నిఘంటువు) కంఠస్థం చేయిస్తారు. పాములు, తేళ్ళు తన నేస్తాలు అనే మనస్తత్వంతోనే సంస్కృత నిఘంటువును కూడా నేస్తంగా భావిస్తాడు.

ఇలా భాష మీద పట్టుపుట్టుక నుండే వక్త సాధించాలి. 'శతశ్లోకేన పండితః' - అని పెద్దలంటారు. వంద శ్లోకాలను అప్పజెప్పగలవాడు పండితునితో సమానమని అర్థం. 'అడిగితే అర్ధరాత్రి పూటైన ఆరువందల పద్యాలను అట్టే చెప్పగలవాడే తెలుగు అధ్యాపకుడికి అర్హుడు" అని మా మాష్టారు అంటూ ఉండేవారు. అవధాన విద్యలో అవధానికి ఉండే భాషాపటుత్వం, పటిష్టతను ఈ సందర్భములో వక్త జ్ఞప్తికి తెచ్చుకోవాలి. ఉపన్యాసంలో పుంఖానుపుంఖంగా పదాలను దొర్లించినపుడే వక్తతత్త్వ వ్యక్తిత్వాలు ప్రశంసించబడతాయి.

ఉపన్యాసంలో వక్తకు భాషాగత నైపుణ్యాలు (Language Skills) చక్కగా తెలిసి ఉండాలి. ఇతర భాషల నిర్మాణం, పదాల ఉచ్చరణ తెలిసి ఉండడం ఎంతేని ఎంతేని అవసరం. భాషలోని సున్నితమైన కాకువు, ఆక్షేపణ, అవహేళన, వ్యంగ్యం, ధ్వని మొ॥ భాషా సంబంధ నైపుణ్యాలను వక్త చక్కగా ప్రయోగించగలిగి ఉండాలి. అలాగే స్వరం (tone) ఊనిక (stress) స్థాయి (pitch) స్వరభేదం (Intonation) మొ॥ ముఖ యంత్ర నైపుణ్యాలని జాగ్రత్తగా వాడుకోవాలి. వక్తకు జీవ భాషపై అభిమానం, పట్టు ఉండాలి. భాషాప్రమేయం ద్వారా నిరంతరం జరిగే సామాజిక మార్పులను వక్త గ్రహిస్తూ ఉండాలి.

ఉపన్యాసకుని ముఖ యంత్రం భాషాధ్వనులను స్పష్టంగా ఉచ్చరించేదిగా ఉండాలి. అవసరం లేకపోయినా ఒత్తిపలకడం అవసరం ఉన్నచోట తేల్చి పలకడం వంటివి వక్త చెయ్యకూడదు. మాటకు పదును. ఉంటుంది. దానిని మంచి భావన కోసమే వాడుకోవాలి. అందుకే 'Best words in best order is called poetry' అన్నారు. ఉపాన్యస వేగంలో దొర్లే ప్రతి అక్షర, భావ దోషాలనుశ్రోతలు వెంటనే గ్రహిస్తారు. తదనుగుణంగా శ్రోతలు ఏదో ఒక రూపంలో ఆ దోషాలని వక్తకు తెలియచేస్తారు.

ఉదా ॥ పదం - పదం - ఒత్తిపలకడం
ప్రీతి - పీతి - వేగత్వరణం
రూపాలు - రూపాయలు - అసంకల్పితం
ఉత్సాహం - ఉచ్ఛాహం - ఉచ్చరణ
నీతల్లి - నీ ...... తల్లి - ఊనిక
ప్రతిఘటన - ప్రతి ఘటన - స్వరభేదం

ఉపన్యాసంలో వక్త అనుచిత అసందర్భ పదప్రయోగాలు చెయ్యకూడదు. ప్రతిపదం సముచిత ప్రయోగరీతిని పొంది ఉండాలి. వక్తకు పదార్థ సంబంధ సిద్ధి తెలిసి ఉండాలి. అర్థ పరిజ్ఞానం లేకపోతే ఉపన్యాసంలో విషయ సంబంధ దోషాలు ఎక్కువ అవుతాయి. వినేవారి స్థాయి, అవసరం, సందర్భం బట్టే పదాల వాడుక ఉండాలి. సంయుక్త, సంక్లిష్ట వాక్యాలతో చేసే ఉపన్యాసం అందరిని ఆకర్షించలేదు. అలాగే చిన్న వాక్యాల ఉపన్యాసాన్ని కూడా శ్రోత మెచ్చుకోలేడు. శ్రోత పరిజ్ఞాన పరిరక్షణకి తగినట్లుగా వాక్యనిర్మాణం ఉంటేమంచిది.

ఇక విషయ సంబంధ పరిశీలన చేద్దాం. వక్తకి భాష మీద ఉన్న అధికారమే భావం మీద కూడా ఉంటుంది. భాషని భావనని వేరు చేసి చూపలేము. ఉపన్యసించే విషయానికి వక్త అధికారి కావాలి. అధికారికంగా ఉపన్యసించగలవారే గొప్ప వక్తలవుతారు. ఉపన్యాస విషయం వక్తకి కరతలామలకం కావాలి. విషయ సంబంధ పూర్వాపరాలు, సామాజిక, సాంస్కృతిక, చారిత్రక నేపథ్యం,విశ్లేషణ శక్తి వాదపటిమ, సాపత్తికంగా సిద్ధాంతీకరించగల సామర్థ్యం వక్త పొందిఉండాలి.

ఉదా ॥ సంస్కృతి, నాగరికత, నివాళి, జోహర్లు, వేవేలు వర్ధంతి, జయంతి, నృత్తం, నృత్యం ఉత్కృష్టం, నికృష్టం మొ॥ పదాల అర్థం, సందర్భ భేదం తెలియకుండా ప్రయోగించకూడదు.

నిరంతర పఠనం, జిజ్ఞాస, అన్వేషణ, ఆసక్తి, పరిశీలన, చక్కని జ్ఞాపకశక్తి మొ॥ అంశాలు వక్తకు ఉండే విషయ పరిజ్ఞానాన్ని తెలియచేస్తాయి. విషయ గ్రహణకి, అవగాహనకి వక్తకు పుస్తకజ్ఞానం కంటే అనుభవ జ్ఞానం ఎంతో ఉపకరిస్తుంది. అలాగే వివిధ వ్యక్తులనుండి, సంస్థల

నుంచి స్వీకరించిన అభిప్రాయ సేకరణ కూడా కొంత సహాయకారి కాగలదు. గొప్ప వక్తలు ఎప్పుడూ లోకజ్ఞులై ఉంటారనడం జగమెరిగిన సత్యం. అవసరాన్ని బట్టి వక్త విషయ పరిగ్రహణకు పూనుకోకూడదు. చాలామంది విద్యార్థులలో ఈ లక్షణం స్పష్టంగా కనిపిస్తుంది. వక్తృత్వపు పోటీలకు 'ప్రిపరేషన్' అవసరమేకానీ వెంటనే విషయ సేకరణకు 'ప్రిఫరెన్స్' ఇవ్వకూడదు. 'విషయమిది' అని తెలియగానే జీర్ణించుకబోయిన విషయాలను క్రోడీకరణ చేయాలేగానీ తెలియని విషయాలను అప్పటికప్పుడు జీర్ణం చేసుకోవాలనే ప్రయత్నం తప్పు. జీర్ణించుకొన్న భావాలతో చేసే ప్రసంగం అధికారికంగా ఉంటుంది. అరువు తెచ్చుకొన్న భావాలతో చేసే ప్రసంగం ఆదిలోనే తుస్సుమంటుంది.

ప్రసంగం ప్రారంభపు ఎత్తుగడలోనే విషయంపై వక్తకు ఉండే పట్టు శ్రోతలకు తెలుస్తుంది. కొన్ని నిముషాల తర్వాత శ్రోతలు ఉపన్యాసాన్ని వినడమో, అన్యమనస్కంగా ఉండమో లేదా కామెంట్ చేయడమో చేస్తారు. చెవులు కోసుకొనే విధంగా ఉపన్యాసాలు ఇచ్చే వారందరూ అహర్నిశలు విషయ గ్రహణ సాధన చేయవలసి ఉంటుంది. 'కడుపులో ఉంటేనే కక్కువస్తుంది' అన్నట్లు వాదికి తలపట్టనంత విషయజ్ఞానం ఉంటేనే తాతమత్తాతలను కూడా మెప్పించగల శక్తి ఉంటుంది. మంచి వక్తకావాలంటే మంచి శ్రోత కూడా అయిఉండాలి. అందుకే 'పుస్తక పఠనం ఒక్కటే నాకున్న వ్యసనం' - అని నార్లవారు అంటారు.

వ్యక్తీకరణ విధానాన్ని పరిశీలిద్దాం. వ్యక్తీకరణ విధానాన్నే ఇంగ్లీషులో 'Art of expression' అంటారు. మనసులోని భావాలని మాటలరూపంలో ఇతరులకి చెప్పడం ఒక కళ. ప్రతి వక్తకి అంతో ఇంతో భాష భావనా పటిమ తెలిసే ఉంటుంది. వేకువ మొదలు సంధ్యా కాలం వరకూ మనం రకరకాల మనస్తత్వం గల వ్యక్తులతో మాట్లాడుతూ ఉంటాం. సాధారణ సంభాషణలో భాషా ప్రమేయాన్ని మనం అంతగా పట్టించుకోము. కానీ ఇదే భాషాప్రమేయాన్ని ప్రత్యేక సందర్భం, స్థలం, వ్యక్తుల మధ్య ప్రదర్శించాలంటే భయపడిపోతాం. కారణం ప్రసంగించే స్థలం, విషయం వ్యక్తులు మొ॥ వాటిని వక్త కృత్రిమంగా భావించడమే. ప్రారంభ ఉపాన్యసకుని విషయంలో ఇది అక్షర సత్యం. కాని అభ్యాసం అన్నింటిని జయించగలదు - నిజానికి వక్త ప్రసంగించే స్థలానికి, శ్రోతలుండే స్థలానికి పెద్ద దూరం, తేడా ఉండదు. ఎంతటి గొప్ప వక్తకైనా ప్రసంగించే స్థలం దగ్గరకు రాగానే లిప్తపాటు కాలమైన బెరుకుగా ఉంటుంది. ఇది సామాన్య విషయమే.

విషయ వ్యక్తీకరణలో వక్త చాలా విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాలి. వక్త నిలబడిన తీరు, హావభావ ప్రదర్శనలు, ముఖ కదలికలు, ఉద్వేగ, ఉద్రేక, ప్రదర్శనలు, ఊతపద ప్రయోగాలు, భావానుగత ప్రదర్శితం కాని అంగ ప్రదర్శనలు మొ॥ అంశాలలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. భయం, ఆందోళన, ఆగిపోవడం, అన్యమనస్కంగా ఉండడం మొ॥వి. ఈ కళను దెబ్బ తీసే అంశాలు. వక్తలోని వ్యక్తీకరణ శక్తి శ్రోతను వశీకరణం చేసుకొనే విధంగా ఉండాలి. ఉపన్యాసకుడు 'స్టేజి' దగ్గరకు వెళుతూ ఉంటే శ్రోతలు చేసే ప్రతిస్పందన ధ్వనులే ఆ వ్యక్తిలోని వ్యక్తీకరణ శక్తి ఎంతటి శక్తివంతమైందో తెలియజేస్తాయి.

చాలామంది వక్తలకు ఉపాన్యాస సమయంలో స్వరం మారుతుంది. సహజంగా మాట్లాడే స్వరానికి వేదిక దగ్గర మాట్లాడే స్వరానికి తేడా ఉంటుంది. రసప్రధానమైన విషయాలు చెప్పేటప్పుడు ఈ విషయాన్ని మనం గమనిస్తాము. శృంగార, వీర రసప్రధాన విషయాలను వ్యక్తీకరించే సందర్భంలో వక్త ఆవేశ కావేశాలకిలోనయ్యే అవకాశం ఎక్కువ. కొంతమంది గుక్కతిప్పుకోకుండా ఉపన్యసించేవారు ఉంటారు. కొంతమంది ప్రతి పదానికి మధ్య కొద్దిపాటి విరామాన్ని పాటిస్తూ మాట్లాడుతారు. వేగం పెరిగినా, విరామం పెరిగినా ఉపన్యాసం చక్కగా ఉండదు. మరికొంతమంది విషయంలో మమేకమై పోయినట్లుగా ఏంవాగుతూన్నరో వారికే తెలియకుండా ఉంటుంది. సహజంగా ఉండే స్వర లోపం వలన కొంతమంది వ్యక్తీకరణ విధానం అందరిని ఆకట్టుకోలేకపోతుంది. విషయ వ్యక్తీకరణలో అంగ ప్రదర్శనలు అమితమైన, అనతి అయినా అదిలోపంగనే కనిపిస్తుంది. వక్త జెంటిల్‌గా, పొలైట్‌గా విషయ ప్రదర్శన చెయ్యగలిగి ఉండాలి. సందర్భానుసారంగా విసిరే చలోక్తులు, హాస్యోక్తులు వ్యక్తీకరణలో విధిగా ఉండాలి. సందర్భోచితంగా వాడే సామెతలు, జాతీయాలు

అందరిని ఆకట్టుకొంటాయి.

విషయ వ్యక్తీకరణలో వక్తకి ‘ నేను చక్కగా మాట్లాడగలను’ అనే నమ్మకం ఉండాలి. ఆత్మన్యూనతా భావం (Inferiarity Complex) ఏకోశాన ఉండకూడదు. వేదికదగ్గరకు వెళితే ఏమౌతుందో ఏమో అనే ఆలోచన వక్తకు రాకూడదు. అపనమ్మకం, అనుమానతో వెళ్ళిన వారికి గుండెదడ పెరగడం, తడబాటు, తబ్బిబ్బు, చెమటలు పోయడం, మాటపెగలకపోవడం, దిక్కులు చూడడం, శ్రోతలను చూసినవ్వడం, పొంతనలేని విషయాలు అవ్యక్తంగా నోటి నుండి రావడం, ఎగబుస పట్టడం మొ॥ సమస్యలు వక్తకు ఎదురయ్యే అవకాశం ఉంది. ‘మనసులోని మాట చెప్పేటందుకే అక్కడికి వెళ్ళుతున్నాను’అని భావించడం వలన కొంత కాలానికి వీటిని అధిగమించవచ్చు. అలా కాకుండా ‘నేను ఓ పెద్ద సమస్యపై చర్చకు వెళుతున్నాను, చాలా గొప్పగా చెప్పిరావాలి’ - అనే ఆత్మస్తుతి భావన (Superiarity Complex) ఉండడం వక్తకు మంచిది కాదు.

ఈ పోటీల్లో న్యాయమూర్తుల న్యాయనిర్ణయ విధానం ప్రధానాంశం. పోటీల ద్వారా మంచి వక్తను ఎంపిక చేయడానికి పండిత పామర రంజకమైన విద్వాంసులనే నిర్వాహకులు ఆహ్వానిస్తారు. దాదాపు ఉపాన్యాస కళా విన్యాసాలు తెలిసిన వారే న్యాయనిర్ణేతల అర్హతను పొంది ఉంటారు. వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికే న్యాయనిర్ణేతగా ఆహ్వానం పంపబడుతుంది.

న్యాయనిర్ణేతలుగా వచ్చిన న్యాయమూర్తులు వక్తలోని మూడు ప్రధాన ఉపన్యాసలక్షణాలని పరిశీలిస్తారు. అవి భాష (Language) భావం / భావన (Idiology) వ్యక్తీకరణ (Art of expression) భాషకి, భావనకి దగ్గర సంబంధం ఉంటుంది.ప్రత్యేకంగా పరిగణించే అంశం వ్యక్తీకరణ విధానం. వక్త ముఖ యంత్రంలో జరిగే ప్రతిమార్పును న్యాయనిర్ణేతలు గమనిస్తారు. భాషా, భావ సంబంధ దోషాలని అట్టే పట్టేస్తారు. ఉద్రేక పూరిత ధోరణులు, అసందర్భ ప్రేలాపనలు, అర్థం కాని సందర్భాలు ఉపన్యాసదోషాలుగా న్యాయ నిర్ణేతలు భావిస్తారు. సుదీర్ఘమైన అంశాలను ఐదు నిముషాల్లో విశ్లేషించి ముగించడం కష్టసాధ్యమైన పనే అనే సంగతి వారికి కూడా తెలుసు. కాని తీసుకొన్ని సమయంలో ఎన్ని గజాలు, నిజాలు చెప్పినారు అనే అంశం కాకుండా చెప్పడంలో ఎంతటి అందం, హుందాతనం పాటించారన్నదే ముఖ్యాంశంగా లెక్కిస్తారు.

ఈ కళను పరిక్షించడానికి వెళ్ళే న్యాయనిర్ణేతలకి కొన్ని నిర్దిష్ట లక్ష్య లక్షణాలుండాలి. భాష మీద పట్టు, పామర రంజకమైన వ్యక్తీకరణ విన్యాసం, సభారంజక సహృదయత మొ॥ అంశాలు చక్కగా తెలిసి ఉండాలి. ఏ లోపం ఎక్కడ ఉన్నా న్యాయనిర్ణయం సరి అయినదిగా ఉండదు. అర్హతలున్న వ్యక్తులే న్యాయ నిర్ణేతలుగా వెళ్ళడం సమంజసం. నామకవాస్తే పరిశీలన చేసి వద్దాంలే, ఎవరినో ఒకరిని ఎంపిక చేద్దాంలే అన్న ధోరణి న్యాయనిర్ణేతలకు ఉండకూడదు. పోటీలు నిర్వహించే వారు కూడా ఈ విషయాన్ని విధిగా పరిశీలించవలసి ఉంది. అర్హులు దొరకక పోతే దొరికిన వారే అర్హులని భావించడం అంత మంచి పద్ధతి కాదు.

ఈ పోటీలు వ్యక్తిత్వాన్ని, వ్యక్తితత్వాన్ని తీర్చి దిద్దడానికి నిర్దేశించబడినాయి. అవసరసమయాల్లో పదిమందిని ఒకతాటిపై నడిపించగల శక్తి ఈ కళకి ఉంది. సామాజిక శ్రేయస్సు ఆకాంక్షించే ప్రగతి శీలురైన ప్రతి ఒక్కరికి ఈ కళవలన ప్రయోజనం ఉంటుంది. నిద్రాణమైన జాతిని జాగృతపరచాలంటే ఇంతకంటే శక్తివంతమైన కళ ఇంకొక్కటి లేదు. స్వామివివేకానందుని ఉపన్యాసాలు యావత్ప్రపంచాన్నే కదలించాయి. చంద్రపాల్, సావర్కర్, నేతాజీల ఉపనన్యాసాలు కోటికాంతి వర్షాలను మించి పయనించి అనాటి ప్రజలను ప్రభావితం చేశాయి. మహాత్మాగాంధి గారి ఉపన్యాసాలు ఒక్కొక్కటి ఒక్కొక్క కళాఖండం.

“మాటేశృంగారం - మాటే బంగారం
మాటే ప్రాణం - మాటే మరణం
మాటే అవమానం - మాటే సన్మానం
మాటే మనిషి మనుగడకి ఆధారం”

# పెద్దిభొట్ల సుబ్బరామయ్య కథలు

సమీక్ష డా॥ జి. సాంబశివరావు ఆంధ్రశాఖ.

## పెద్దిభొట్ల సుబ్బరామయ్య పరిచయం

1938 డిసెంబరు 15వ తేదీన జననం - గుంటూరు. విద్య ఎం.ఏ. ఆంధ్రలొయోలా కళాశాలలో ఆంధ్రశాఖలో 1957 నుంచి ఉద్యోగం చేస్తూ 1996 డిసెంబరులో ఆంధ్రశాఖాధ్యక్షునిగా పదవీ విరమణ.

అచ్చయిన కథా సంపుటాలు నయనతార, నీళ్ళు, ముసురు పొగమంచు, కళ్ళజోడు, పెద్దిభొట్ల సుబ్బరామయ్య కథలు నవలలు - ధ్రువతార, చేదుమాత్ర, అంగారతల్పం, ముక్తి, పంజరం, కాలుతున్న పూలతోట, సూర్యోదయం అర్జునుడు, త్రిశంకువర్గం.

1993లో తెలుగు విశ్వవిద్యాలయంలో వారి ఉత్తమ కథారచయితఅవార్డు.

1995లో - రావి శాస్త్రి అవార్డు.



నవయుగ వైతాళికుడైన కందుకూరి వీరేశలింగం పంతులుగారు తెలుగుసాహిత్యంలో అనేక ప్రక్రియలకాద్యు లయ్యారు. కాని కథానిక సృష్టిగావించలేదు. తెలుగులో తొలికథగా గురజాడగారి దిద్దుబాటు ప్రసిద్ధి చెందింది. రెండవ ప్రపంచ సంగ్రామంవల్ల దేశదేశాల ప్రజల జీవితాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. మధ్యతరగతి ప్రజల అరని వ్యధలు, తీరని ఆశలు ఇతివృత్తాలుగా గ్రహించబడి తెలుగునాట కథానికా ప్రక్రియ రూపంలో వివరించబడ్డాయి. 1946-45 మధ్యకాలంలో తెలుగుకథానికా సాహిత్యం విశేషంగా ప్రజాదరణ పొందింది. పాలగుమ్మి పద్మరాజువంటి కథారచయితల వల్ల తెలుగు కథకు అంతర్జాతీయ ఖ్యాతి కలిగింది.

1955 తర్వాత వచ్చిన తెలుగు కథా రచయితల్లో ఎక్కువమంది మధ్యతరగతి ప్రజలజీవన విధానాన్ని ఇతివృత్తాలుగా గ్రహించి రచనలు చేశారు. ఆవిధంగా సామాజిక జీవన ప్రతిబింబంగా కథానికా సాహిత్యాన్ని సృష్టించిన శ్రీ పెద్ది భొట్ల సుబ్బరామయ్యగారికి తెలుగు కథా రచయితల్లో ఒక విశిష్ట స్థానమున్నది. వారు రచించిన వందల కొద్దీ కథల్లో ముచ్చటగా ముప్పైకథల్ని సంకలనం చేసి విశాలాంధ్ర ప్రచురణాలయం వారు ప్రచురించారు. సుబ్బరామయ్యగారి కథలింతకు ముందే నయనతార, నీళ్ళు, ముసురు, పొగమంచు, కళ్ళజోడు మొదలైన శీర్షికలతో సంపుటాలు వెలువడ్డాయి. ప్రస్తుతం 'పెద్దిభొట్ల సుబ్బరామయ్య కథలు' పేరుతో కథా సంపుటి వెలువడింది.

పెద్దిభొట్ల వారిది ఒక ప్రత్యేకమైన మార్గం. వారి కథల్ని చదువుతున్నప్పుడు పాఠకుల్ని ఊహాలోకాల్లో విహరింపజేసే వర్ణనలుగాని, అవాస్తవికమైన అంశాలుగాని మచ్చుకైనా కన్పించవు. సమాజంలో వివిధ మనః ప్రవృత్తులు గల మానవుల్ని దర్శించినట్లు, వారు వర్ణించే విషయాలన్నీ ప్రతినిత్యం ఎక్కడో ఒకచోట జరిగే అంశాలే అన్నట్లు అనుభూతిని పొందుతారు పాఠకులు. వీరి కథల్లో శబ్దాడంబరం, అనవసరమైన అంశాలు ఎక్కడా తటస్థపడవు.

పెద్దిభొట్ల వారు ఇతివృత్తాన్ని ఎంచుకోవడంలోనే తమదైన ప్రత్యేక పద్ధతిని ప్రదర్శిస్తారు. మధ్యతరగతి కుటుంబాల జీవన విధానాల్ని గూర్చి, పేదల బాధల్ని గూర్చి కొడవటిగంటి కుటుంబరావు, రావిశాస్త్రి మొదలైన వారు కథలు వ్రాసినా వారి పద్ధతి వేరు, సుబ్బరామయ్యగారి కథా కథనం వేరు. వీరి కథల్లో బీదబ్రాహ్మణులు, మధ్యతరగతి

ఉద్యోగులు, చిల్లరకొట్టు సింహాచలాలు, నిరుద్యోగులు, మోసగాళ్లు, ప్రెస్‌వర్కర్స్, బొమ్మలు తయారుచేసేవాళ్లు, టీ దుకాణాలు నిర్వహించే వాళ్ళు, ఒకటేమిటి? సమాజంలో కనిపించే పేదల బాధామయ గాథలన్నీ దర్శనమిస్తాయి. సుబ్బరామయ్యగారి కథల్లో కరుణరసం బాగా పోషించబడింది. 'ఏకోరసః కరుణయేవ' అని భవభూతి దత్తరామ చరిత్రలో వలికించినట్లు కరుణ రసాత్మకమైన కథలనే సుబ్బరామయ్యగారు ఎక్కువగా రచించి పాఠకుల హృదయాల్ని ద్రవింపజేసి సజల నయనుల్నిగావిస్తారనడం సహజోక్తి.

ఈ ముప్పై కథల్లోను భిన్నరీతుల్లో సాగిన ఇతివృత్తాలున్నాయి. వీరి కథల్లో వర్షం ప్రస్తావనగాని, ఎండవర్ణనగాని, కలల వివరణగాని పెక్కుచోట్ల దర్శనమిస్తాయి. ఆవర్ణనలు చాలా సంక్షిప్తంగా ఉండి కథాగమనానికి అనువైన పద్ధతిలోనే సాగుతాయి. పేరయ్య బావి అనే మొదటి కథలోనేరచయిత పేదవాడైన పేరయ్య కష్టపడి సంపాదించిన డబ్బుతో ప్రజోపకారార్థం బావి త్రవ్వించి బాటసారుల సేదదీర్చే అవకాశం కల్పించాడని చెప్పి ఎవరికి చేతనైన సాయం వాళ్ల సమాజానికి చెయ్యాలనే ఉపదేశాన్ని భంగ్యంతరంగా తెలిపారు. ఈ కథాసంపుటిలో నీళ్ళు అనే కథ హృదయాల్ని కదిలిస్తుంది. నీటి కరువు ఏర్పడిన పరిస్థితిని చక్కగా వర్ణించారు రచయిత. జోగినాథం ఒక గుమాస్తా. అతనికి నీళ్లంటే ప్రాణం. అతడు ఎక్కువసేపు స్నానం చేస్తుంటే అతన్ని గూర్చి పలువురు పలువిధాలుగా అంటుంటే జోగినాథం "పిచ్చివాడిలా గంటల తరబడి స్నానం చేస్తాను. లేకపోతే ఏదన్నా మంచి ముహూర్తం చూసి కృష్ణలో పడి ఛస్తాను. అయితే మాత్రం మీ కెందుకు?" అంటాడు. ఆ తర్వాత స్నానానికి వెళ్లి చనిపోతాడు. జోగినాథం మరణాన్ని రచయిత అతని మాటల్లోనే సూచించారు. జోగినాథం చనిపోయినప్పుడు పల్లెటూళ్లో పూరియింట్లో నిద్రలో ఉన్న తల్లి ప్రేగు కదిలింది' అన్నప్పుడు రచయితపై పడిన శ్రీ శ్రీ ప్రభావం స్పష్టం కాకమానదు.

రాళ్లు రత్నాలు కథలో మంచి నగలు, గిల్టు నగలు ఉన్నట్లే మంచి మనుషులు నకిలీ మనుషులుంటారని తెలిపారు. మనసుకథలో రిటైరైన వ్యక్తికి ఇంట్లో కాలం గడవని పరిస్థితిని వివరించారు. మబ్బు విడిచిన ఎండ కథలో స్నేహం ప్రాధాన్యాన్ని అందునా వయసు మీరినప్పుడే వేరే కాలక్షేపం ఏమీలేనప్పుడు - రోజూతనతో సరదాగా గడిపే మిత్రుడు దూరమైనప్పుడు నిజమైన మిత్రుని ఆవేదన ఎలా ఉంటుందో ధనంజయరావు పాత్రద్వారా సూచించారు. చీకటి, సతీసావిత్రి కథల్లో వేశ్యల జీవితాల ఎంత దయనీయంగా ఉంటాయో వివరించారు. నిప్పుకోడి, ఎక్స్‌ట్రా కథల్లో రామకోటిలాంటి వస్తాదును,భైరవమూర్తి, వామనరావులాంటి నాటకాల రాయుళ్లను పరిచయం చేశారు. 'పూర్ణాహుతి' హృదయాల్ని కదిలించే కథ పిండ ప్రదాన కార్యాలను నిర్వహించే బ్రాహ్మణుల వ్యవహారాలు స్పష్టంగా వివరించబడ్డాయి.

అద్దె కొంపల్లో గాలిరాక బాధలు పడి చివరకు మరణాన్ని కొని తెచ్చుకొనేవారి దయనీయగాథ 'గాలి' కథలో వర్ణించబడింది. కళ్లజోడు కథలో 'మాచమ్మ' అనే పేద ముసలమ్మ కళ్లజోడు పెట్టుకోవాలనే కుతూహలాన్ని కలిగి ఉండడం ఆకోరిక తీరినట్లే తీరి వెంటనే కళ్లజోడు పగిలిపోవడం కరుణరసాత్మకంగా వర్ణించబడింది. ఇంకా దుర్దినం, దగ్ధగీతం, శుక్రవారం మొదలైన కథలన్నీ ఏదో ఒక విశిష్టతకలిగి రచయిత పరిశీలనానైశిత్యాన్ని, విషయ వివరణని పట్టిస్తాయి.

సుబ్బరామయ్యగారి ప్రతికథలోను ఇతివృత్తాన్ని ఎంచుకోవడం, దాన్ని తమదైన మార్గంలో వివరించడం, కథలు పాత్రల యొక్క బాహ్య, ఆంతరంగికమైన రూపాలను స్పష్టం చెయ్యడం. ప్రత్యేకమైన పంథాలో జరుగుతుంది. వైవిధ్యం ఉన్న కథలు వ్రాసినా సుబ్బరామయ్యగారు వైదిక బ్రాహ్మణ కుటుంబాలలోని పాత్రల్ని స్వీకరించి చేసిన రచనల్లో తమదైన ప్రత్యేకతను ప్రదర్శించారు. తమదంటూ ఒక మార్గాన్ని ఏర్పరచారు. వీరి కథ లెక్కువభాగం సంభాషణా రూపంలో కాకుండా వివరణాత్మకంగానే సాగుతాయి. వృత్తి రీత్యా ఆంధ్రోపన్యాసకులు కావడం వల్ల వీరి భాష సరళమై, సుబోధకమై ఉంటుంది. వీరి కథల్ని ప్రచురించి విశాలాంధ్ర వారు మంచి పనిచేశారు. 'సమాజ జీవితదర్పణమైన ఈ కథల సంపుటి ప్రతి ఒక్కరూ చదవదగింది. ఎన్నో కథల్ని రచించిన సుబ్బరామయ్యగారి కథల్లో కేవలం ముప్పైకథల్ని మాత్రమే ప్రచురించిన విశాలాంధ్రవారు తరువాతి ముద్రణలో ఈ సంఖ్యను పెంచి సుబ్బరామయ్యగారి కథల్ని పాఠకలోకానికందిస్తారని ఆశిద్దాం.

# తుఫాను సహాయ కార్యక్రమాల్లో N.S.S.

ఆంధ్రదేశ అన్నపూర్ణగ విరాజిల్లుతున్న కోనసీమ గత సంవత్సరం నవంబరు 6వ తేదీన భీకర తుఫాను తాకిడితో అతలాకుతలమైన సంగతి అందరికీ తెలిసిందే. ప్రజాజీవనం అస్తవ్యస్తమయింది. రహదారి, విద్యుత్తు, త్రాగునీరు వంటి కనీస అవసరాలే కాక నిలువనీడను



సైతం కోల్పోయిన మానవులెందరో. దీనికి స్పందించిన మానవ సమాజం అక్కడ నిర్వహించిన సహాయ కార్యక్రమాలు అనేకాలు. దీనికి చలించిన ఆంధ్రలొయోలా కళాశాల ప్రిన్సిపాల్ Rev.Fr. C.J. జాన్ తగురీతిని స్పందించి సమాజసేవలో పాలుపంచుకొనే జాతీయసేవాపథకం (N.S.S.) ద్వారా కల్లోలిక ప్రాంతాలో సేవాకార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రోగ్రాం ఆఫీసర్లను సన్నద్ధం చేశారు. నాగార్జున విశ్వవిద్యాలయం (N.S.S.) కో ఆర్డినేటర్ ప్రొఫెసర్. N. సుధాకర్‌రావుగారి చొరవతో 50 మంది లొయోలా (N.S.S.) వాలంటీర్లు ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥ చల్లా శ్రీరామచంద్రమూర్తి, డా॥జి. సుబ్రహ్మణ్యశాస్త్రిల నేతృత్వంలో తూర్పుగోదావరి జిల్లా అమలాపురం సమీపంలోని కాట్రేనికోన మండలానికి చెందిన ''నడవ పల్లి '' గ్రామంలో సేవాకార్యక్రమాన్ని (16-11-96 to 25-11-96) పదిరోజుల పాటు నిర్వహించారు.

ప్రకృతి వైపరీత్యానికి తల్లడిల్లుతున్న ప్రజలను ఓదార్చేందుకు ప్రయత్నించారు. వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించారు. ఈ సేవా కార్యక్రమంలో మన విద్యార్థులు గ్రూపులుగ విడివడి వాడవాడల, ఇంటింటికి వెడలి కూలిన కప్పులు తొలగించి, తాత్కాలిక ఇళ్ల నిర్మాణానికి తోడ్పడ్డారు. సుమారు 200 ఇళ్ళను విద్యార్థులు పునర్నిర్మించారనడంలోనే వారి సేవ దృష్టి తెలుస్తున్నది. త్రాగునీటి కాలువల్ని పరిశుభ్రం చేయడంతో పాటు సుమారు 8 కిలోమీటర్ల నిడివి కలిగిన పంటపొలాల్ని శుభ్రంచేశారు. నీటి ప్రవాహానికి అనువుగ మార్చి తదుపరి పంటలు నిర్వహించుకోవడంలో రైతులకు విద్యార్థులు అందించిన చేయూత అమూల్యం. రహదార్లపై అడ్డదిడ్డంగపడి ఉన్న కొబ్బరి, జామ, తాటి, మామిడి వంటి మహావృక్షాల్ని పెకలించి ప్రక్కకు తోసి వాహనములు వెళ్లడానికి అనువుగ చేశారు.

అడ్డదిడ్డంగ పడిఉన్న చెత్త చెదారాల్ని చీపుర్లతో ఊడ్చి, అనవసర సామాగ్రిని అగ్నికి ఆహుతి చేశారు. మురికి కాల్వలను శుభ్రంచేసి బ్లీచింగ్ వంటి పౌడర్లను చల్లి పరిసరాల పరిశుభ్రతను దాని ఆవశ్యకతను చాటి చెప్పారు.

నడపల్లి, పంది-పల్లం, కుంచనపల్లి, బలుసుతిప్ప మొదలైన కుగ్రామాలలో మన విద్యార్థులు అందించిన సేవ అపారం. శిబిరానికి వచ్చిన విద్యార్థులందరూ శక్తివంచన లేకుండ సహాయ కార్యక్రమాలలో పాల్గొని గ్రామప్రజలమెప్పును పొందారు.

నాగార్జున యూనివర్సిటీ N.S.S. కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ N. సుధాకరరావు, మనకళాశాల ప్రిన్సిపాల్ Rev. Fr. C.J. జాన్ రాష్ట్రప్రభుత్వ N.S.S. విభాగ సలహాదారు శ్రీ పాల్‌గార్లు మా శిబిరాన్ని సందర్శించి ప్రజలకు విద్యార్థులు చేస్తున్న సహాయకార్యక్రమాల్ని ప్రశంసించారు.

ఈ శిబిరాన్ని విజయవంతంగ నిర్వహించడంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥ చల్లా శ్రీరామచంద్రమూర్తి, డా॥ జి. సుబ్రహ్మణ్యశాస్త్రి కృతకృత్యులయ్యారు.

**డా॥ చల్లా శ్రీరామచంద్రమూర్తి**

ప్రోగ్రాం ఆఫీసర్
N.S.S.

## जिन्दगी के दो पल

जिन्दगी के ये दो पल
यो ही गँवाना है नहीं
इस छोटी–सी जिन्दगी में
कुछ कर दिखाना है

मिट्टी से सोना उगाना है
इस चमन को स्वर्ग बनाना है
अन्याय का सामना करना है
प्यार का संदेश फैलाना है
गरीब को हाँथ बँटाना है
बेघर का सहारा बनना है

दीप से दीप जलाना है
सूरज–सा उजाला देना है
पर हाय अकेला मैं
तुम्हें मेरे साथ चलना है

इस चमन को है स्वर्ग बनाना
जिन्दगी को यों ही नही गँवाना

**– अर्जुन कुमार**
ए.ओ. 71

## मंज़िल अनजाना

सावन की पेहली बूँदों को देखो
बादल से होके जुदा वो चले हैं
फूलों को मेहका रही है यह सावन
खिलने लगा है भौरोंके आँगन

ये पल यहाँ हूँ, कल जाने कहाँ रहूँ
उड़ जारही हूँ मंजिल के आकाश पर
जानूँ नही मैं किसके जीवन को
मेहकाने चली हूँ।

सूरज़ की किरणें नदियों में गिरके
झुकती है आकाश छूने जमीन को
हवा गुनगुनाती चली है ऐसे
बिखरने को फूलों की खुशबु को जैसे

ये पल यहाँ हूँ कल जाने कहाँ रहूँ
बहती चली हूँ मंजिल की किस मोड़ पर
जानूँ नहीं मैं किसके जीवन में
खुशियाँ बाँटने चली हूँ।

नैनों से बरसे आँसू ये मेरे
छुपाती रही है कुछ दर्द गहरे
फिर भी ये मुसंकान होठों पे खिलके
छाई है खुशियों के मौसम ये हलके

ये पल यहाँ हूँ कल जाने कहाँ रहूँ
हँसती चली हूँ मंजिल की किस राह पर
जानूँ नही मैं किसके जीवन के
आँसू मिटाने चली हूँ .......... ॥

**मृदुला सुमन पाल**
एम.सी.ए (द्वितीय)

## तनहाँई

धोखा ही धोखा
भरसाहें ही धोखा
नहीं है साथी
जो बन सके परमार्थी।

मिलना तो है यार पर
दरियाफ्त करने से पहले ही
दे देता है फरार
उफ् क्या करूँ इस झरोखे को।

दोष नही देता जन्म देनेवालों को,
बेहोश में जोश कर बैठे
रोम–रोम पे आर्त हैं जन्म लेनेवालो को
पग–पग पर काँटे हैं जीनेवालो को।

शिथिलता पे पला वह
दहशत का माजरा वह

सकुचाहट का फासला वह
बेडा गर्क कर गयी बेजुबाँ को।

हाँफ चुका हूँ यार
मर न जाऊँ कही
कलयुग के पश्चात्
यह भी मालूम नही।

कहाँ मिले उन अजीबों को
जो सुख का भोगी हो
कम्बख्त! शिखा देती है बहुत कुछ
तनहाँई चीज होती ही ऐसी है।

**किरट्टु, के. सी**
टि.ए. 45

# मुझे ठोस काम करना है।

मै इस शहर मे अनजान हूँ
यहाँ मेरा न कोई पहचान है
फिर भी सबका हूँ एहसानमन्द
सब मुझे अपना लगते है।

बडी तमन्ना लेकर आया था
ज्ञान-प्राप्त कर लौटना है
काम अव्वल करना है
अच्छाई का आभूषण पहनना है

देश की प्रगति में हाथ बँटाना है
सत्य-प्रेम ममता-मानवता बढ़ाना है
बडे-बुजुर्गो का आदर करना है
सबको गले लगाना है।

बरबादी को रोकना है
शोषण को मिटाना है
भटके भाइयो को फिर से
सही राह पर लाना है

राष्ट्र के है जो भक्षक
बनाना है उन्हें रक्षक
लालची दानव को भी
फिर मानव बनाना है।

**- सुनीत कुमार**

# यह क्या हो रहा है?

शाम ढ़लती नही कि रात हो जाती है;
सुबह होती नहीं कि शाम ढ़ल जाती है।
यह क्या हो रहा है?

अपने थे जो वे पराये हो रहे है,
किले थे जो वे खंड़हर हो रहे हैं,
गिरगिट की तरह लोग
अपना रंग बदल रहे है।

परीक्षाएँ होने से पहले प्रश्न-पत्र आउट हो रहे हैं,
बीमार होने से पहले इलाज हो रहे हैं,
इसके आगे क्या कहना,
जन्म होने से पहले बीमे हो रहे हैं।

कहीं राष्ट्रपति शासन तो कहीं कर्फ्यू लागू हो रहा है,
अपना यह चमन अब वीरान हो रहा है।
आजादी के दीवानों का सपना बिखर रहा है,
भविष्य का आईना चटक रहा है।

सियासी नजर से धर्म गुनाह लग रहा है,
दीपक से यूँ सूर्य लजा रहा है।
मेल जोल करना बेकार लग रहा है,
ठगे का काम चमत्कार लग रहा है।

कत्ल किया किसी ने फाँसी लगी किसी को,
यह करिश्मा दिखाया जा रहा है।
बहुँओं को जलाकर,
बहाना बनाया जा रहा है।

अब जाकर किसे सुनाएँ अपना गम,
यहाँ तो अपने आप डूबे हुए हैं लोग,
मिलने की बात छोड़ों यहाँ तो बिछुड़ रहे हैं लोग
एक के बाद एक सहारा छीन रहे हैं लोग।
यह क्या हो रहा है?

**डी. आनन्दा कुमारी**
एम.एस. डब्लयू (प्रथम)

## हे बापू एक बार फिर आओ।

हे बापू एक बार फिर आओ
इस अधकारमय युग को प्रकाश दिखलाने
एक बार फिर आओ।

इस असत्यमय जग मे सत्य फैलाने
इस हिसामय जग मे अहिसा का महत्व सिखाने
इस अधर्ममय समाज मे धर्म को सँभालने
इस अनीतिमय जग मे नीति के फूल खिलाने
जाति-पाँति के भेद-भाव मिटाकर
सबको एकता के रास्ते चलाने

हे बापू! एक बार फिर आओ॥

**टी.वि. सतीश बाबू**
ए.ओ. 58

## एकता की आग

क्या हुआ, भिन्न है हमारी जाति
आखिर हम है, सुख-दुःख के साथी।
जीना मरना साथ-साथ
आखिर हम है भारत वासी॥

देश की शान के लिए सब कुछ
कर गुजरने को तैयार है हम।
चाहे मौत ही क्यो न आवे
सहने को तैयार है हम॥

धरती-आसमान एक कर देगे
लड़ पड़ते दीवारो से।
अगर सफलता नही मिली
तो टकराएंगे तूफानों से ॥

लक्ष्य पाकर ही रहेंगे
यही हमारा वादा है।
'वन्दे मातरम्-वन्दे मातरम्'
यही हमारा नारा है॥

**- के. जोशफ़ कोंडलराव**
ए.बी: 45

## भगवान कहाँ है?

चल पडी, मै चल पडी
भगवान को ढूँढने चल पडी।

सुना है, वह है वनस्पति मे
फूलो के मकरद मे
हर फूल को चुनती चली
हर पत्ते को टटोलती चली

सुना है, वह है हवा मे
प्रकृति की साँसो मे
पर मिला नही वह निष्ठुर
धोखा ही दे गया

चली मै गुरु के पास
उम्मीद व उपदेश लेने
पर गुरु भी खुद ढूँढ रहे है
सालो से कोशिश जारी है

आखिर भगवान है कहाँ?
मै थकी-हारी ढूँढती रही
घोर निराशा-ग्रस्त हूँ मैं
टपक पडे दो बूँद आँसू
मेरी गीली आँखो से
तभी चमक उठी ज्योति-किरण
भगवान का हुआ साक्षात्कार
अब मै समझ गयी
वह है पराजय मे, जय बनकर

वह है घोर निराशा में
आशा बनकर
वह है मरुस्थल में
पानी बनकर
वह है हम तुम में
प्यार बनकर

**- लीला लावण्या**
एन.बी. 36

## क्या जाति–क्या धर्म ?

उधर लोग मरते जाति के नाम पर
इधर भूखे–प्यासे मरते हजारों लोग
उधर लोग लडते धर्म के नाम पर
इधर धर्म देगा क्या फिर जीवन?

कूडादान देखो, बच्चे लडते कुत्तेसे जूठा अन्न पाने
गली में बच्चे तरसते, प्यास बुझाने
धर्म, क्या उन्हें देगा, जीवन की आशा?
वे क्या जाने धर्म–जाति,
सिर्फ घूमते फिरते है दिशा–दिशा

